www.jagritiweekly.com

సంపుటి : 75 సంచిక : 38 పుటలు : 52

జాగృతి

కలి 5125 - శ్రీ శోభకృత్ ఆషాఢ బహుళ అష్టమి

10-16 జూలై 2023

వెల : ₹20/-



'హిందువులు సహనశీలురు కాబట్టి బతికిపోయారు!'

ఆదిపురుష్ నిర్మాణ బృందాన్ని తూర్పార పట్టిన అలహాబాద్ హైకోర్టు

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

సంథాల్ హూల్‌ను స్మరించుకున్న జార్ఖండ్

భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో గిరిజనోద్యమాలకి విశేష స్థానం ఉంది. భారత జాతీయ కాంగ్రెస్ స్థాపించడానికి ఎంతో ముందే అవి మొదలయినాయి. కొన్ని ఆ ప్రాంతానికే పరిమితమైనాయి. ఇంకొన్ని విస్తరించాయి. అలాంటి వాటిలో ఒకటి సంథాల్ హూల్ లేదా సంథాల్ తెగ గిరిజనుల నిర్వహించిన విప్లవం. ప్రతి జూన్ 30వ తేదీన జార్ఖండ్‌లో విప్లవాన్ని స్మరించుకుని, ఆ సందర్భంలో చనిపోయినవారికి నివాళి ఘటిస్తారు. బిర్సా ముండా నాయకత్వంలో జరిగిన ముండా తెగ ఉద్యమానికీ (ఉల్గులాన్), అల్లూరి శ్రీరామరాజు నాయకత్వంలో విశాఖమన్యంలో జరిగిన ఉద్యమానికీ చాలా ముందే సంథాలులు బ్రిటిష్ అణచివేత మీద తిరగబడ్డారు. సిధు, కన్హు అనే ఇద్దరు సోదరులు ఈ ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. ఆ అటవీ ప్రాంతంలోని 32 గిరిజన తెగలు వీరి వెనుక నడిచాయి. దమిన్ ఇ కోహ్ అంటే కొండ మొదలు ప్రాంతంలో ఈ ఉద్యమం ఆరంభమైంది. ఇప్పుడు రాజ్‌మహల్ కొండలుగా పేర్కొంటున్న ప్రాంతమే వీరి యుద్ధ రంగం. హూల్ దివస్ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ సంథాల్ గిరిజనులకు శుభాకాంక్షలు తెలియచేశారు.

అదిగో అమర్‌నాథ్ ఆలయం..

జీవితంలో ఒక్కసారైనా అమర్‌నాథ్ గుహాలయాన్ని చూడాలని, హిమలింగాన్ని దర్శించాలని హిందువులు కోరుకుంటారు. ప్రధానంగా ఉత్తర భారతదేశ ప్రజలు ఈ యాత్రకు ఎంతో ప్రాధాన్యం ఇస్తారు. మహోన్నత శైవ క్షేత్రాలలో ఒకటిగా అమర్‌నాథ్‌ను భావిస్తారు. దాదాపు 62 రోజుల ఈ అద్భుత ఆధ్యాత్మిక యాత్ర జూలై 1న ఆరంభమైంది. ఆగస్ట్ 31న ముగుస్తుంది. అంటే శ్రావణంలో మంచు పర్వతాల నడుమ ఉన్న పరమేశ్వరుని దర్శనం. ఇది సహజంగా ఏర్పడుతుంది. కొన్ని సమయాలలో ఈ భారీ మంచులింగానికి రెండు వైపులా చిన్న చిన్న ఆకృతులు ఏర్పడతాయి. వాటిని గణేశుడు, పార్వతి అమ్మవారిగా నమ్ముతారు. అమర్‌నాథ్ గుహ చేరుకోవడానికి రెండు మార్గాలు ఉన్నాయి. అనంత్‌నాగ్ జిల్లా పెహెల్‌గాం మార్గం పురాతనమైనది. గండెర్‌బాల్ జిల్లా బాల్తాల్ నుంచి వెళ్లే మార్గం కొన్నేళ్ల నుంచి అందుబాటులోకి వచ్చింది. ఇది సైనికావసరాల కోసం నిర్మించిన మార్గం. శ్రీ అమర్‌నాథ్‌జీ ష్రైన బోర్డ్ ఈ యాత్రను నిర్వహిస్తుంది. అమర్‌నాథ్ గుహ భూతలానికి 3,888 మీటర్ల ఎత్తులో ఉంది.

పెహెల్‌గాం నుంచి 46 కిలోమీటర్ల ప్రయాణం ఒక అద్భుతం. అలాగే సాహసోపేతం కూడా. గుర్రాల మీద, కంచర గాడిదల మీద, డోలీల మీద గుహాలయానికి వెళతారు. అయితే నడిచి వెళ్లే భక్తులే ఎక్కువ. విశ్వ రహస్యాలను పార్వతి అమ్మవారికి తెలియ చేయడానికి కైలాసవాసుడు ఎన్నుకున్న గుహగా దీనిని హిందువులు విశ్వసిస్తారు. విస్తుగొలిపే హిమసానువుల ఆకృతుల మధ్య నుంచి, లేత నీలిరంగు ప్రవాహాల వెంట, కరిగిన మంచు జలపాతాల పక్క నుంచి ఈ యాత్ర సాగుతుంది. ఈ అరవై రోజులు హిమసానువులు భంభం బోలే నినాదంతో మారుమోగుతాయి. జాతీయ పతాకాలతో, కాషాయ ధ్వజాలతో దారంతా కనిపిస్తుంది.

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. And published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
Editor : Dr. Goparaju Narayana Rao.

సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.

జి. తుకారాం సర్క్యులేషన్ మేనేజర్ 040-27561453/9959997013

జాగృతి చందా – సూచనలు

5 సం॥ల చందా రూ.4000, సంవత్సర చందా రూ.850, విడి ప్రతి రూ.20

- అడ్రసులో పేరు, ఇంటి నెం., గ్రామం, మండలం, జిల్లా, పిన్‌కోడ్, మొబైల్ నెం. సమగ్రంగా ఉండాలి. లేకుంటే కంప్యూటర్ ఆమోదించదు.
- తాత్కాలిక రసీదు చేరిన 15 రోజుల తర్వాత చందా నెం., ప్రారంభ తేది వివరాలు మీకు ఎస్.ఎం.ఎస్. చేస్తాం. ఆ వెంటనే సంచిక కూడా అందుతుంది. మీరు చందా నెం. నోట్ చేసుకోవాలి.
- పత్రిక అందకపోతే వెంటనే సంప్రదించగలరు. చిరునామా మారితే కార్యాలయానికి విధిగా తెలపండి.

చందా కట్టించే వారికి సూచనలు :

- చందాలు వసూలు చేసి పంపేవారు తమ పూర్తిపేరు, సెల్ నెం. రాయాలి.
- రశీదుపై చందాదారుని పూర్తి చిరునామా, పిన్‌కోడ్, సెల్ నెం., ఈమెయిల్ ఉండాలి. వివరాలు jagritiweeklysub@gmail.comకు మెయిల్ చేయాలి.
- ఆన్‌లైన్/చెక్ ద్వారా కూడా చెల్లించవచ్చు. డబ్బు పంపాక 040-27561453/ 9959997013 నంబర్లకు తెలియజేయాలి.
- మరిన్ని వివరాలకు చందాపుస్తకంలో మొదటి రసీదు వెనుక చూడగలరు.

చందా పంపవలసిన చిరునామా :

- 3-4-228/4/1, కాచిగూడ, హైదరాబాద్-500 027.

జాగృతి బ్యాంకు ఖాతా వివరాలు :

- **A/c Name & No. Jagriti Prakashan Trust, 920010061405325, Axis Bank, Kothapet Branch. IFSC : UTIB0002157, PAN : AAATJ3829L**
- **చెక్కు, డిడిపై Jagriti Prakashan Trust అని ఆంగ్లంలో రాయాలి.**

సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)

కె. దుర్గారెడ్డి — అసోసియేట్ ఎడిటర్
సబ్ ఎడిటర్ — **9959991304**

డిజైనర్ : సిహెచ్. కుమార్

వర్తమానం తడబడుతూ ఉంటే, చేయి అందించి ముందుకు అడుగులు వేయిస్తుంది చరిత్ర. అందుకే, 'ఇంత చరిత్రను చూస్తుంటే ఒక మహా మాతృమూర్తి నా చేయి పట్టుకుని నడిపిస్తున్నట్టు ఉంటుంది' అన్నారు శేషేంద్ర. అలాంటి దురవస్థ నుంచి వర్తమానాన్ని తప్పించడానికి జరిగిన ప్రయత్నాలలో ఒకటి కేంద్రం నిర్వహించిన ఆజాదీ కా అమృత్ మహోత్సవ్. వలస దేశంగా విముక్తమైనా, వర్తమాన భారతావనికి విజాతీయ భావనల సంకెళ్లు బిగుస్తూనే ఉన్నాయి. ఇందుకు కనిపిస్తున్న కారణాలలో తాత్త్విక పరమైనది–చరిత్ర రచనలో జరిగిన అన్యాయం. చరిత్ర నిర్మాణంలో చొరబడిన వక్రీకరణ. అట్టడుగు వర్గాలకూ చరిత్ర ఉంది. స్వతంత్ర భారతంలో వారి స్థానం వారిదే. వారికీ సమస్యలు ఉన్నాయి. ఫలితాలు వారికీ అందాలి. ఇది మన చరిత్ర సారం నుంచి మనం గ్రహించగలగాలి. భారత జాతీయ కాంగ్రెస్ స్థాపన కంటే, నిజానికి ప్లాసీ యుద్ధ కాలానికి అటు ఇటుగానే ప్రారంభమైన గిరిజన పోరాటాలు మన కర్తవ్యం ఏమిటో తెలియచేసే సామర్థ్యం ఉన్నవే. అంతటి తాత్త్వికతను ప్రసాదించేవే. జూలై 4,2023తో ముగిసిన అల్లూరి శ్రీరామరాజు 125వ జయంతి వేడుకల వెనుక ఉద్దేశం కూడా వాటిని ఆకళింపు చేసుకోవడమే.

గాం గంతన్న దొర, గాం మల్లుదొర, కంకిపాటి బాలయ్య పడాలు, సంకోజు ముక్కడు, గోకిరి ఎర్రేసు వంటి అనేకమంది మన్యవాసుల అండాదండతో చరిత్ర విస్తుపోయే స్థాయిలో తెలుగునాట గిరిజనోద్యమం నిర్వహించిన మహనీయుడు అల్లూరి శ్రీరామరాజు. అంతకు ముందు వందేళ్ల క్రితం ద్వారబంధాల చంద్రయ్య, కారం తమ్మనదొర వంటి నిర్వహించిన పోరాటాల అనుభవాలు వీరికి దారి చూపాయన్నదీ నిజం. ప్రత్యర్థి ఎవరైనా విధ్వంసమే ఉద్యమ లక్షణమన్న భ్రాంతికి రామరాజు పోలేదనిపిస్తుంది. దేశమంతా స్వాతంత్ర్యం కోసం పోరాడుతుంటే, అందులో అడవిబిడ్డలను కూడా భాగం చేయవలసిన అవసరం ఉందని గుర్తించినవారు శ్రీరామరాజు. కొండకోనలలో ఉన్నప్పటికీ వారూ భారతీయులేనని మిగిలిన సమాజం చేత

శాలివాహన 1945 శ్రీ శోభకృత్ ఆషాఢ బహుళ అష్టమి

లోపలి పేజీలలో...

6లో

ముఖపత్ర కథనం
'హిందువులు సహనశీలురు కాబట్టి బతికిపోయారు!'

చర్చ
ముస్లిం జనాభా పెరుగుదల నిజం

14లో

8

ధారావాహిక నవల
మహా సంకల్పం
– చంద్రశేఖర ఆజాద్

20లో

జాగృతి

సంపాదకీయం

గుర్తింప చేయడం, అంగీకరింప చేయడం కూడా ఆయన లక్ష్యంగా కనిపిస్తుంది. రామాయణ, భారతాలలో, అంటే ఒక కాలంలో కనిపించని ఈ 'దూరం' ఆధునికకాలంలో ఎందుకు దాపురించిందో అంతుపట్టదు. అల్లూరి గెరిల్లా ఉద్యమ పంథాను ఆనుసరించారు. అందులో హింస నిషిద్ధం కాదు. కానీ రక్తపాతమే పోరాట ధ్యేయం కాదని తెలిసిన వారు అల్లూరి. ఆయన హింసనే నమ్ముకుని ఉంటే దామనపల్లి ఘటన (సెప్టెంబర్ 24, 1922) రక్తపంకిల చరిత్రగా మిగిలేది. రెండు బెటాలియన్లు (దాదాపు 60 మంది) ప్రాణాలు వదిలేవి. కానీ కవర్ట్,

వందేళ్ల కీర్తి.. అల్లూరి స్ఫూర్తి

హైటర్, వారికి అడ్డుగా నిలిచిన మరో ముగ్గురు మాత్రమే ప్రాణాలు కోల్పోయారు. అన్నవరం, మల్కనగిరిలలో పోలీస్ స్టేషన్ల మీద దాడికి వెళ్లినప్పుడు ఆయన వెల్లడించిన అభిప్రాయాలలో ఇవి కనిపిస్తాయి. మన్యం ఉద్యమానికి బాటలు వేసిన లంబసింగి రోడ్డు ఉదంతం సమయంలో ఒక ప్రశ్న వచ్చింది. మన్యవాసుల స్వేదంతో కాదు, కన్నీళ్లతో, రక్తంతో గూడెం డిప్యూటీ తహసీల్దార్ బాస్టియన్ నిర్మించాడా రోడ్డు. ఇలాంటి హింసను మీరు రాజమండ్రి లేదా బెజవాడ వాసుల మీద ప్రయోగించగలరా అన్నదే ఆ ప్రశ్న. ఇది ఇప్పుడు కూడా చాలా సందర్భాలలో ఎదురవుతున్న ప్రశ్నే కదా! ఇలాంటి అరాచకం మీద, అణచివేత మీద అల్లూరి పోరాడారు. ఆ పోరును స్వాతంత్ర్యోద్యమంతో అనుసంధానం చేయాలనీ గట్టిగా ఆశించారు. ఈ ఉద్యమం, మద్రాస్ ప్రెసిడెన్సీని ఇది భయపెట్టిన తీరు ఏ విధంగా చూసినా ఘనమైనవే. మద్రాస్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో జరిగిన చర్చలు పరిశీలిస్తే ఇది అర్థమవుతుంది. 62 పర్యాయాలు రాజు దళాలకీ, బ్రిటిష్ బలగాలకీ మధ్య కాల్పులు జరిగాయి. మద్రాస్, బొంబాయి కలకత్తా ప్రెసిడెన్సీలు కలసి దీనిని అణచివేశాయి. విశాఖపట్నంలో ప్రత్యేక కోర్టులో విచారణ జరిగింది. దాదాపు 260 మందిని శిక్షించారు. కొందరు అండమాన్ జైలుకు వెళ్లారు. ఈ చరిత్ర గురించి ఇంకా ఎంతో పరిశోధన జరగాలి.

చరిత్రలో అల్లూరికి వాస్తవంగా ఉన్న స్థానానికి తగిన గుర్తింపు ఇప్పుడు వచ్చిందని అనుకోవచ్చు. అందుకు తగ్గటే ఆయన 125వ జయంతి వేడుకలను ప్రభుత్వాలు నిర్వహించాయి. అల్లూరి నడయాడిన భూమిలో నిరుడు అక్కడికి వెళ్లి ప్రధాని నరేంద్ర మోదీ ఉత్సవాలను ప్రారంభించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ జూలై 4న హైదరాబాద్ (గచ్చిబౌలి స్టేడియం)లో ముగించారు. ఇది నిజంగా అపురూపం.

ఈ గౌరవం తక్కువమంది స్వాతంత్ర్యం సమరయోధులకే దక్కింది. ఎస్‌టీ వర్గానికి చెందినవారిగా, పైగా గిరిజనోద్యమ చరిత్రలో ప్రముఖంగా కనిపించే ఒక పోరాట తెగకు చెందిన మహిళగా ద్రౌపది ముర్ము ఈ ఉత్సవాలను ముగించడం సందర్భోచితంగా ఉంది. వాటికి సార్థకతను తెచ్చింది. అయితే ఒక స్వాతంత్ర్య సమరయోధుడు, ఒక యోగి, ఒక కళావేత్తల జీవితానుభవాలు, తాత్వికతల అవసరం, అవి ఇచ్చే స్ఫూర్తి వారి శత జయంతులతో, లేదా వజ్రోత్సవాలతో, రజతోత్సవాలో, వర్ధంతులతోనే ముగిసిపోతుందనుకుంటే పొరపాటు. వారిని స్మరించుకోవడం, అంటే చరిత్రను స్మరించుకోవడం జాతి నిరంతరాయంగా చేయాలి. స్వేచ్ఛ కోసం మొదట ప్రారంభమైన గిరిజనోద్యమాలు, తరువాత ఆరంభమైన పత్రికల పోరాటం, విదేశీ గడ్డ మీద నుంచి ఈ దేశ విముక్తి కోసం జరిగిన పోరాటాలు, చట్టసభలే కేంద్రంగా జరిగిన ఆందోళనలు, గాంధీ మార్గం ఆవల నడిచిన ఉద్యమాలు, మహిళలు చేసిన పోరాటాలు, విద్యార్థులు చేసిన పోరాటాలు సందర్భానుసారం స్మరించుకుంటూ ఉండడం సంప్రదాయం కావాలి. ఆ తపన ఉండాలి. ★

40లో

కథ

అమ్లజనిత న్యాయం

- మోచర్ల అనంత పద్మనాభరావు



బెంగాల్‌లో 'జంగిల్ రాజ్' (జాతీయం) - 12
బోగస్ ఓట్లతో గట్టెక్కే యత్నం (వేదిక) - 16
ప్రశ్నించే గొంతులలో వికృత ధ్వనులు (అంతర్జాతీయం) - 24
సమాజసేవలో నారీ'మణి'దీపాలు (మహిళ) - 26
ఇంటి నుంచి పని - కె.కె. భాగ్యశ్రీ - 28
గ్రామాల సంగ్రామాలు..పొలిమేరల పోరాటాలు (అమృతోత్సవాలు) - 30
ఇద్దరు కెప్టెన్లు..మూడు ప్రపంచకప్‌లు! (క్రీడ) - 43
అంచనాలు అందుకోలేకపోయిన 'స్పై' (సినిమా) - 50

'హిందువులు సహనశీలురు కాబట్టి

- ఖురాన్ మీద ఒక చిన్న డాక్యుమెంటరీ తీస్తే ఏమవుతుంతో ఊహించగలరా?
- అలాంటి అసభ్యకర దుస్తుల దేవుళ్లు మీ పూజగదులలో ఉంటే బాగుంటుందా?
- పురాణ గాథలు తీసేవారికి కఠిన మార్గదర్శకాలు అమలు కావాలి!
- ఆదిపురుష్ నిర్మాణ బృందాన్ని తూర్పార పట్టిన అలహాబాద్ హైకోర్టు

హీరో ఇమేజ్‌కి తగ్గట్టు పురాణపాత్రను, చారిత్రక పాత్రను ఇష్టానుసారం కూర్చడం, వక్రీకరించడం, మొత్తంగా వాటి స్ఫూర్తిని నాశనం చేయడం ఇటీవలి పరిణామం. ఆ సినిమా ఎలా ఉన్నా, పురాణాన్నీ, చరిత్రనీ, వాస్తవాలనూ ఎంత ధ్వంసం చేసినా సోరెత్తకుండా చేయడానికి అభిమాన సంఘాలు నడుం కడుతున్నాయి. భారత జాతికి ఆదర్శపురుషుడైన రాముడి విషయంలోను ఇదే జరుగుతోంది. లవకుశ అనే మహోన్నత పౌరాణిక చిత్రం ఈ తరానికి తెలియకపోవచ్చు. తెలుసుకుంటే మంచిది. ఒకసారి చూస్తే మంచిదే కూడా. ఆ సినిమా చూసినవారి మదిలో రాముడు, సీతమ్మ పాత్రలు నిలిచిపోతాయి. స్వర్గీయ ఎన్‌టి రామారావు, అంజలీదేవి ఆ పాత్రలలో కనిపించారు. అది కూడా రామకథే. అలాగే భీష్మ, సీతారామ కల్యాణం, సంపూర్ణ రామాయణం వంటి తెలుగు సినిమాలు పౌరాణిక చిత్రాలకు నమూనాలుగా నిలిచాయి. అప్పటి విధానం, నటనా రీతులు ఇప్పుడు లేవు కదా. ఇప్పటి సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగపడాలి కదా అని వాదించడం బొత్తిగా అజ్ఞానమే. నటుల కోసం, సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించడం కూడా మూల కావ్యాలను అవమానిస్తామంటే దేశ ప్రజలు సహించరు. పౌరాణిక పాత్రలలో ఊహించుకోవడానికి కూడా అవకాశం లేని వారిని ఎంపిక చేసి, ఇమేజ్ చట్రంలో కూరుకుపోయిన ఫలితంగా రగడ జరుగుతున్నది. అది శాంతిభద్రల సమస్యగా పరిణమిస్తున్నది? ఎందరివో మనోభావాలు గాయపడుతున్నాయి. ఇది కళ ధ్యేయం కారాదు. అది ఏ రూపంలో ఉన్నా కళ పరమార్థం ఇది కాదు. స్వర్గీయ చిత్తూరు వి.నాగయ్య నిర్మించి నటించిన యోగి వేమన చిత్రం చూసిన తరువాత ఒక పశువుల కాపరి యోగి అయ్యాడు. ఆయనే ముమ్మిడివరం బాల యోగి. కళ చేసే ప్రభావం ఇలా కదా ఉండాల్సింది!

ఆదిపురుష్ వివాదం వీటికి పరాకాష్ట. అసలు వాల్మీకి రామాయణం స్ఫూర్తినే ధ్వంసం చేసి, వక్రీకరించారని పిటిషనర్లు వాదించారు. ఇందులోని సంభాషణలు కూడా ఇతివృత్తాన్ని అవమానపరిచే విధంగా ఉన్నాయని కూడా ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ చిత్రాన్ని నిషేధించాలని కోరుతూ అఖిల భారత సినీ కార్మికుల సంఘం కేంద్ర హోంశాఖ మంత్రికి అమిత్‌షాకు లేఖ రాసింది. నిర్మాతల మీద కేసు పెట్టాలని ముంబై పోలీసులకు కూడా విజ్ఞప్తి చేసింది. భారతీయుల ఆరాధ్యదైవం రాముడు, సీతమ్మ, హనుమ పాత్రల చిత్రణ పూర్తి అభ్యంతరకరంగా ఉందని వారు ఆరోపించారు. ఈ చిత్ర ప్రదర్శనను నిషేధించాలని కోరుతూ హిందూ సేన ఢిల్లీ హైకోర్టులో వేసిన పిటిషన్‌ను వెంటనే విచారించడానికి ఆ న్యాయస్థానం నిరాకరించింది. కానీ అలహాబాద్ హైకోర్టు (లక్నో బెంచ్) జస్టిస్ రాజేశ్‌సింగ్ చౌహాన్, జస్టిస్ శ్రీప్రకాశ్‌సింగ్‌లతో కూడిన వెకేషన్ ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు ప్రత్యేకమైనవి. ఈ చిత్రంలోని సంభాషణలకు వ్యతిరేకంగా లక్నోలో నిరసన ప్రదర్శన జరిగి, ఉద్రిక్తతలకు దారి తీసింది. మహారాష్ట్రలోని పాల్ఘార్‌లో కూడా దీనికి నిరసనలు జరిగాయి.

ప్రభాస్, కృతి సనన్, సైఫ్ అలీ ఖాన్‌లతో కోట్లు ఖర్చు పెట్టి తీసిన ఈ సినిమాకు మొదటి నుంచి అరిష్టాలు ఎదురయ్యాయి. ట్రైలర్ విడుదలకే గగ్గోలు మొదలయింది. ఓమ్ రౌత్ దర్శకత్వం వహిస్తే మనోజ్ మంతాషిర్ సంభాషణలు రాశారు. ఇద్దరూ ఇలాంటి

అలహాబాద్ హైకోర్టు

'ఆదిపురుష్' పేరుతో వచ్చిన ఒక సినిమాని నిషేధించాలని కోరుతూ దాఖలైన రెండు ప్రజా ప్రయోజన వ్యాజ్యాలను జూన్ 28న అలహాబాద్ హైకోర్టు విచారించింది. ఈ విచారణ, ఇందులో లక్నో బెంచ్ చేసిన వ్యాఖ్యలు చరిత్రాత్మకమే. జూన్ 16న విడుదలైన ఈ చిత్రం రామభక్తుల మనోభావాలను గాయపరిచే విధంగా ఉన్నది కాబట్టి నిషేధించాలని కోరుతూ సుప్రీంకోర్టులో కూడా ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. ఇంకా కొన్నిచోట్ల కూడా నిర్మాత, దర్శకుల మీద, కథానాయకుడు ప్రభాస్, నాయిక కృతీ సనన్, రావణ పాత్రధారి సైఫ్ అలీఖాన్ మీద కూడా కేసులు నమోదయ్యాయి. ఒక భారతీయ పురాణ చిత్రం మీద ఇంత దుమారం రేగడం ఇదే ప్రథమం. సినిమాలు, అందులోని వివాదాలు మనకి కొత్తకాదు. అందులోను హిందూ పురాణ పాత్రలను వెకిలిగా, వ్యంగ్యంగా చిత్రించడం తమ హక్కు అనుకునే దర్శకులు, నిర్మాతలు పుష్కలంగా ఉన్నారు కూడా. చిరకాలంగా ఈ ధోరణి మీద హిందూ సంఘాలు తమ నిరసన గళం వినిపిస్తూనే ఉన్నాయి. అయినా ఖాతరు చేసిన వారు లేరు.

బతికిపోయారు!'

సినిమా తీయడానికి పనికిరారని చాలా మంది విమర్శకులు ఏకగ్రీవంగా తేల్చారు.

ఆదిపురుష్ వివాదం నేపథ్యంలో సృజనాత్మక స్వేచ్ఛ, భావప్రకటనా స్వేచ్ఛ పేరుతో వెండితెర వేల్పులు దేశం మీద వదిలిపెడుతున్న వ్యర్థాలను అలహాబాద్ హైకోర్టు తూర్పార పట్టింది. ఆదిపురుష్ పేరుతో ఒక అవమానకరమైన చిత్రాన్ని నిర్మించారని బాగా తలంటింది. హిందువులు సహనశీలురు కాబట్టి మీరు బతికిపోయారన్న తీరులో దులు మాడింది. ఖురాన్ మీద చిన్న డాక్యుమెంటరీ నిర్మిస్తే (ఆదిపురుష్ తరహాలో) దేశం భగ్గున మండేది కాదా? అని సాక్షాత్తు హైకోర్టు ధర్మాసనం నిలదీసింది. 'మీరు ఖురాన్, బైబిల్ ఇతర పవిత్ర గ్రంథాల జోలికి వెళ్లకూడదు. ఇది ఒక మతాన్ని దృష్టిలో ఉంచుకుని చెబుతున్న మాట కాదు. మీరు ఏ మతాన్ని వక్రీకరణలతో చిత్రించరాదు. కోర్టుకి మతమంటూ ఏదీలేదు. మాకు సంబంధించిన ఏకైక అంశం శాంతిభద్రతలను రక్షించడమే' అని ముందే చెప్పింది. రాజ్యాంగంలోని 19వ అధికరణం పౌరులకు భావ ప్రకటనా స్వేచ్ఛను ఇచ్చింది. కానీ అందుకు కొన్ని పరిమితులను కూడా నిర్దేశించింది. ప్రజాజీవనం సాఫీగా సాగేటట్టు చూడడం, నైతికత కూడా అదే అధికరణంలో ఉన్నాయి. ఇలాంటి స్వేచ్ఛను ఇస్తున్న 19వ అధికరణాన్ని ఐపీసీలోని 295ఎ అదుపు చేస్తుంది. ఈ విషయాన్ని కోర్టులు పలు సందర్భాలలో వివరించాయి. ఆదిపురుష్ సినిమా నిర్మించిన వాళ్లకి హిందూధర్మం మీద గౌరవం లేదన్నది కొందరు పిటిషనర్ల ఆరోపణ. వాదోపవాదాలు మాత్రం లక్నో బెంచ్‌లో జరిగాయి. అసలు ఇంతవరకు ఇలాంటి సినిమా గురించి అటు సెన్సార్ బోర్డ్ గాని, ఇటు ప్రభుత్వం గాని ఎందుకు ప్రతికూలంగా ఆలోచించ లేదు అని తీవ్రంగానే ప్రశ్నించింది. అసలు సినిమాయే ఒక అవమానకరమైనదని అని కూడా హైకోర్టు మొట్టికాయలు వేసింది. ఖురాన్, రామాయణం, బైబిల్ ఆధారమంటూ అసలు ఇలాంటి సినిమాలు నిర్మించకూడదని కోర్టు ఆదేశించింది. ఈ సినిమా మీద కోర్టు వైఖరి ఏమిటో ఐదు అంశాలతో తెలియచేసింది.

1. ఇతర మతాలకు సంబంధించిన గ్రంథాల ఆధారంగా ఇలాంటి సినిమా కనుక నిర్మించి ఉంటే దేశంలో శాంతి భద్రతలు ఇలా ఉండేవా? ఉదాహరణకి ఖురాన్ ఆధారంగా చిన్న డాక్యుమెంటరీ చిత్రాన్ని నిర్మించినా కూడా దేశంలో ఎలాంటి శాంతి భద్రతల సమస్య తలెత్తేదో మీరు ఆలోచించ గలరా? హిందువులకు ఉన్న సహనాన్ని బట్టి ఇలాంటి సినిమా అనే ఘోరతప్పిదం నిర్మాతలు చేసినప్పటికి పరిస్థితులు అదుపు తప్పలేదు (కోర్టు ఈ వ్యాఖ్యను చేసి 1927 నాటి ఒక ఉదంతాన్ని గుర్తు చేసింది. అది కూడా మత విశ్వాసాలు, అందులో ముస్లింలు వ్యవహరించిన తీరుకు సంబంధించిన కేసే. ఇదే రంగీలా రసూల్ కేసు. ఒక ప్రచురణ సంస్థ ప్రచురించిన కరపత్రంలో మహ్మద్ ప్రవక్త వ్యక్తిగత జీవితం గురించి అవమానకర వ్యాఖ్యలు ఉన్నాయి. భారత శిక్షా స్మృతి, 153ఎ సెక్షన్ ప్రకారం ఆ ప్రచురణకర్త మీద కేసు నమోదు చేశారు. రెండు వర్గాల మధ్య ఘర్షణలు సృష్టించడానికి కుట్ర పన్నాడన్న ఆరోపణ చేశారు. కానీ కోర్టు అతడిని నిర్దోషిగా విడిచిపెట్టింది. దీనితో కోర్టు నిర్ణయాన్ని చాలామంది విమర్శించారు. చివరికి జరిగింది ఏమిటీ అంటే ఆ ప్రచురణకర్తను ఆ సంవత్సరమే ఎవరో హత్య చేశారు. ఈ కేసు ఐపీసీలో 295ఎ సెక్షన్‌ను చేర్చవలసిన అవసరాన్ని కల్పించింది. ఉద్దేశ పూర్వకంగా మత విశ్వాసాలను గాయపరిచేవారిని ఈ చట్టం కిందనే శిక్షిస్తారు. ఆదిపురుష్‌తో ఈ సెక్షన్ మరొకసారి చర్చకు వచ్చింది. దీనిని దుర్వినియోగం చేస్తున్నారంటూ క్రికెటర్ ఎంఎస్ ధోని 2017లో కోర్టుకు వెళ్లారు. 2013లో ఆయనను శ్రీమహా విష్ణువుగా చిత్రించి ఒక పత్రిక ముఖపత్రంగా ప్రచురించింది. ఇది వివాదం రేపింది).

2. ఒక వర్గం మనోభావాలను తీవ్రంగా గాయ పరిచిన, దేశంలో కావలసినంత అలజడిని సృష్టించిన ఈ సినిమా ప్రదర్శనని ఎందుకు నిలిపివేయ కూడదు? ఒక సినిమాలో శంకరుడు తన త్రిశూలం పట్టుకుని పరుగులు పెడుతున్నట్టు గతంలో చిత్రించారు. ఇప్పుడు అంతటి అవమానకరమైన రీతిలోనే రామాయణంలోని పాత్రలను చిత్రించారు. ఇలాంటి ధోరణిని అపవలసిన అవసరం లేదా?

3. ఈ సినిమా ఇంత హాస్యాస్పదంగా చిత్రించినప్పటికి కోర్టు మౌన ప్రేక్షక పాత్ర వహించాలా?

4. మత విశ్వాసాలు, గ్రంథాలు ఆధారంగా ఇలాంటి సినిమాలు నిర్మించిదలుచుకున్నవారి కోసం కొన్ని మార్గదర్శకాలు రూపొందించవలసిన అవసరం ఉందని కూడా కోర్టు అభిప్రాయపడింది. అలాంటి సినిమాలు ఏ వర్గం మనోభావాలను గాయపరచ డానికి వీలులేదని కూడా ఆదేశించింది.

5. ఖురాన్, బైబిల్ పేరుతో ఇలాంటి సినిమాలు

వస్తే, ఎవరైనా పిటిషన్ వేస్తే కూడా ఇలాగే స్పందిస్తామని కోర్టు చెప్పింది.

6. రాములవారి త్యాగం, సోదరుల పట్ల ఆయనకున్న అనురాగం గురించి ఎందుకు సినిమా తీయలేదని ఆదిపురుష్ సమర్థకులను జస్టిస్ సింగ్ ప్రశ్నించారు.

7. రాముడు, ఇతర రామాయణ పాత్రల ఆహార్యం గురించి వర్ణించి చెప్పే ఏ గ్రంథము లేదని ఆదిపురుష్ నిర్మాతలు, టి-సిరీస్ తరఫున సీనియర్ న్యాయవాది సుదీప్ సేథ్ వాదించడంతో కోర్టు ఆయనకు పాఠాలు చెప్పింది. మీరు రాజ్యాంగాన్ని పూర్తిగా చదివినట్టు లేరు. మీరు మూల రాజ్యాంగ ప్రతిని చూస్తే అర్థమయ్యేది. అందులో రాముడిని, ఇతర హిందూ దేవతలను హుందాగా ఉండే వస్త్రధారణతో చిత్రించిన విషయం తెలుస్తుంది అని కోర్టు ఆయనకు వివరించింది. దీనితో సీనియర్ న్యాయవాదికి మాట పడిపోయింది.

8. మీ పూజగదిలో ఇలాంటి అడ్డగోలు, అసభ్యకర రీతిలో బట్టలు కట్టిన దేవీదేవతల బొమ్మలు ఉంటే బాగుంటుందని అనుకుంటున్నారా అని కూడా సీనియర్ న్యాయవాదిని కోర్టు నిలదీసింది.

9. అసలు సెంట్రల్ సెన్సార్ బోర్డు ఈ సినిమా పట్ల ఎందుకు అభ్యంతరం చెప్పలేదని కూడా కోర్టు ప్రశ్నించింది. సెంట్రల్ సెన్సార్ బోర్డు ఇచ్చిన సర్టిఫికెట్‌ను కేంద్ర ప్రభుత్వం ఎందుకు సమీక్షించ లేదని కూడా కోర్టు ఉప సొలిసిటర్ జనరల్ ఎస్‌బీ పాండేను ప్రశ్నించింది.

10. చాలామంది సీనియర్ సభ్యులు వీక్షించిన తరువాతే ఈ సినిమాకు సర్టిఫికెట్ ఇచ్చారని పాండే చెప్పగానే, అలాంటి తతంగాలు నడిపే వారికి మరింత స్పృహ ఏర్పడాలని కోర్టు తీవ్రంగానే వ్యాఖ్యానించింది.

11. కోర్టు తన వైఖరిని వెల్లడించింది. ఆదిపురుష్ నిర్మాతలను కూడా కోర్టు ముందు హాజరు కావాలని ఆదేశాలు ఇస్తామని పేర్కొన్నది.

ఆదిపురుష్‌ను నిషేధించాలని కోరుతూ కుల్దీప్ తివారీ, నవీన్ ధావన్ దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యం మీద కోర్టు విచారణ జరిపింది. అంతకు ముందు రోజు కూడా ఈ వ్యాజ్యం మీద వాదోపవాదాలు జరిగాయి. ఇంత హాస్యాస్పదమైన సినిమా తీశారు కదా, నీ సోదర భారతీయులు తలకాయ లేని వారని మీకు నమ్మకమా? అని సినిమా నిర్మాతలను కోర్టు కడిగి వదిలిపెట్టింది.

ఈ సినిమా హిందువుల మనోభావాలను గాయపరిచే విధంగా ఉందనీ, రామాయణ పాత్రల మౌలిక విలువలను ధ్వంసం చేసే విధంగా చిత్రించారని మమతా రాణి అనే మరొక న్యాయవాది కూడా ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. మన పురాణాలు, కావ్యాల మౌలిక స్వరూపాన్ని మార్చకుండా ఏ వేదిక వాటిని వక్రీకరించకుండా ఆదేశాలు ఇవ్వవలసిందిగా మమతా రాణి తన పిటిషన్‌లో విజ్ఞప్తి చేశారు. దీనిని వెంటనే కోర్టులు పరిగణనలోకి తీసుకోవాలి కూడా. ఈ మౌలిక గ్రంథాలు ఒక నాగరిక సమాజానికి చెందిన ఆధ్యాత్మిక భౌతిక స్వరూపానికి అద్దం పడతాయని, వాటిని బట్టే ఆ సమాజంలోని మనిషి జీవనం సాగిస్తాడని ఆమె వాదించారు. ఈ సినిమాలో ప్రధానమైన రాముడు, మారుతి పాత్రలను వాటి మౌలిక విలువలను ధ్వంసం చేసే విధంగా

అన్ని చోట్లా అదే పైత్యం

ఆదిపురుష్ హిందూ సమాజాన్ని గట్టిగానే కదిలించింది. అసలు బాలీవుడ్‌లో నిర్మిస్తున్న హిందూ వ్యతిరేక చిత్రాల కోసం ఒక సనాతన సెన్సార్ బోర్డును ఏర్పాటు చేయాలని అఖిల భారతీయ సంత్ సమితి అక్టోబర్, 2022లో విజ్ఞప్తి చేసింది. ఆదిపురుష్ ట్రయిలర్ విడుదలైన సమయంలోనే ఢిల్లీలో జరిగిన సంత్ సమితి ఈ మేరకు గట్టిగా కోరింది. సాధువుల కోరికలో అతిశయోక్తి లేదు. దీనిని చాదస్తంగా చెప్పడమూ దుస్సాహసమే. హిందూత్వను అవహేళన చేస్తూ, హిందూ దేవుళ్లను హాస్యపాత్రలను చేస్తూ చాలా సినిమాలే వచ్చాయి.

విశాల దృక్పథం కలవారంటూ హిందువులను నమ్మించడం వల్ల హిందూ దేవుళ్లను వెకిలిగా చిత్రించినా వారు మాట్లాడడం లేదు. అసలు దేవుడిని అలా చిత్రించడం సరైనదేనని ఎవరైనా వాదిస్తే, ముస్లింల దైవాలను, క్రైస్తవుల దేవుళ్లను ఎందుకు వెకిలిగా చిత్రించడం లేదు? లేదా సిక్కు గురువులను ఎందుకు అవహేళన చేయడం లేదు. ఎందుకంటే వాటిని ప్రదర్శించిన థియేటర్లు బూడిదవుతాయి. జనం చస్తారు.. అంటారు ప్రముఖ రచయిత అమృత్ హల్లాన్.

ఆమీర్‌ఖాన్ అనే నటుడు పీకే అనే పేరుతో తీసిన సినిమా అప్పుడు చాలా వివాదాలను మూటగట్టుకుంది. దాదాపుగా అతడి భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసింది. ఆ సినిమాలో పీకే అనే ప్రధాన పాత్ర అన్ని మతాల దేవుళ్లనీ విమర్శిస్తుంది. కానీ మిగిలిన మతాల వరకు దేవుడు పేరుతో జరుగుతున్న వ్యాపారం గురించి ప్రశ్నిస్తాడు. అదే హిందూధర్మం దగ్గరకు వచ్చే సరికి, అసలు దేవుడు అనే వ్యవస్థ ఉనికినే ప్రశ్నిస్తాడు. అదే తేడా. గడచిన కొద్దికాలంలో శివుడిని వెకిలిగా చూపిస్తూ భారతదేశంలో ఆరు సినిమాలు వచ్చాయంటేనే వాళ్ల మదం ఎలా ఉన్నదో తెలుస్తుంది. అందులో పీకే ఒకటి. ఇందులో శివుడు బుర్ఖాలు ధరించిన ఇద్దరు మహిళలను రిక్షాలో తాను తొక్కుకు తీసుకువెళ్లే సన్నివేశం ఉంది. అలాగే టాయిలెట్‌లోకి కూడా శివుడు వెళతాడు. దీనితో సినిమా నిర్మాత, దర్శకుడి మీద ఎఫ్ఐఆర్ నమోదయింది. బ్రహ్మచారి, మగరాయుడు, ఆపద్బాంధవుడు సినిమాలలో కూడా శివుడిని అవమానించే రీతిలో సన్నివేశాలు ఉన్నాయి.

హిందూధర్మాన్నీ, దానితో జనానికి ఉన్న అనుబంధాన్నీ ఏ విధంగా తెర వెనుక అంశంగా ఉంచుతారో (హిందీ సినిమాలలో) అమృత్ ఒక వ్యాసంలో రాశారు. '102 నాట్ ఔట్' అన్న పేరుతో, అమితాబ్, రిషి కపూర్ నటించిన చిత్రం వచ్చింది. అందులో తండ్రిగా అమితాబ్ నటించారు. కొడుకు పాత్రలో రిషి కనిపిస్తారు. సినిమాలో చివరికి రిషికి

వక్రీకరించారని కూడా ఆమె ఆరోపించారు. మొత్తం ఆ కావ్యాన్నే వక్రీకరించారని, అన్ని పాత్రల విలువలకు ఎసరు పెట్టారని ఆమె విమర్శించారు. ఇందులో రావణపాత్రను ముఖేశ్‌ఖన్నా అభివర్ణించిన తీరు మొత్తం దర్శకుడి అజ్ఞానానికి అద్దం పడుతుంది. రావణుడు మహమ్మద్ ఖిల్జీలా ఉన్నాడని ముఖేశ్ అన్నారు.

ఇది కోర్టులలో జరుగుతున్న న్యాయపోరాటం. ఇది గాయపడిన మనోభావాల తరఫున జరుగుతున్న బలమైన పోరాటమే. కానీ దేశం నలుమూలలా కూడా రామాయణ గాథను ఈ విధంగా చిత్రించినందుకు నిరసన తెలియచేస్తూ రోడ్డెక్కిన వారూ ఉన్నారు. అసలు హిందూ దేవతలను కించపరిచే విధంగా ఉన్న ఈ సినిమాకు సెన్సార్ సర్టిఫికెట్ ఎలా వచ్చిందన్నదే ఇప్పుడు అంతటా వినిపిస్తున్న ప్రశ్న.

తాగి వాగిన వాళ్లు మాట్లాడినట్టు సంభాషణలు ఉన్నాయన్న తీవ్ర విమర్శ కూడా వచ్చింది. లక్నోతో పాటు ముంబైలో కూడా ఈ సినిమాను నిషేధించాలని నిరసన ప్రదర్శనలు జరిగాయి. సంభాషణల రచయిత మనోజ్ మంతాషిర్, దర్శకుడు ఓమ్ రౌత్‌లకు చంపేస్తామంటూ క్షత్రియ కర్ణిసేన పేరుతో బెదిరింపు కాల్స్ వచ్చాయి. మనోజ్ తనకు రక్షణ కల్పించాలంటూ ముంబై పోలీసులను అభ్యర్థించవలసి వచ్చింది. ఇదా కళ ధ్యేయం? ఈ స్థితికి ఎందుకు తీసుకు వచ్చారు? సంచలనం మీద ఎందుకు దుగ్ధ? కొందరు ప్రతిపక్షాల వారు కూడా ఈ సినిమా పట్ల తమ నిరసన ప్రకటించారు.

సినిమా హీరోల అభిమాన సంఘాల వీరావతారాలు ఎలా ఉంటాయో చాలా కాలం తరువాత మళ్లీ బయపడింది, ఈ చిత్రంతోనే. ఈ సినిమా బాగా లేదు అన్నందుకు ఒక యువకుడి మీద మిగిలినవారంతా దాడి చేశారు. ఇది హైదరాబాద్‌లో జరిగింది. అభిమాన సంఘాలు అనురగణాలుగా మారిపోయి చాలాకాలమే అయింది. అందుకు ఇది తాజా ఉదాహరణ. గతంలో కన్నడ నటుడు రాజ్‌కుమార్ అభిమానులు బెంగళూరు మీద తమ ప్రతాపం చూపుతూ ఉండేవారు. తెలుగు రాష్ట్రాలలో కూడా కొందరు హీరోల సినిమా విడుదలైనప్పుడు కొందరు వీరాభిమానులకు వచ్చే ఫూనకం చూస్తే భయమేస్తుంది. మరొక చిత్రమైన ఉదంతం కూడా హైదరాబాద్‌లోనే జరిగింది. ఇది హనుమ కోసం సీటు కేటాయింపు వ్యవహారం. వినడానికి విచిత్రంగా ఉన్నా ఇది నిజం. విడుదలకు ముందే నిర్మాతలు తీసుకున్న ఒక నిర్ణయం ఫలితమిది. ఈ సినిమా ప్రదర్శించే ప్రతి థియేటర్‌లోను ఒక సీటు రిజర్వు చేసి ఉంచారు. అది మారుతి కోసమట. ఆయన ఎవరు? ఎవరో కాదు, సాక్షాత్తు రామబంటు హనుమంతుడు. ఈ సంగతి తెలియని ఒక ప్రేక్షకుడు వెళ్లి ఆ సీటులో కూర్చున్నందుకు కూడా ప్రభాస్ అభిమానుల ప్రతాపం చవిచూడవలసి వచ్చింది. ఆంజనేయ స్వామి పట్ల అపార భక్తి ప్రపత్తులు ఉంటే ఎవరూ కాదనలేం. ప్రశ్నించలేం కూడా. కానీ రాముడిని, సీతనీ ఇంత దారుణంగా చిత్రించిన సినిమాను హనుమ ఇన్ని థియేటర్లకు వచ్చి మరీ చూస్తాడా? చూడగలడా? చూసినా నిర్మాతల మీద, దర్శకుడి మీద తన ప్రతాపం చూపించకుండా మౌనం దాల్చుతాడా?

అసలే మనోభావాల యుద్ధంగా మారిన ఆదిపురుష్ వివాదం సాక్షాత్తు దర్శకుడు ఓమ్ రౌత్ చేష్టతో మరింత వేడెక్కింది. ఆదిపురుష్ బృందం వెంకన్న ఆశీస్సులు కోరుతూ జూన్ 7న తిరుమల వచ్చారు. ఆ పవిత్ర స్థలంలోనే అందరి ముందు సీత పాత్రధారిణి కృతిసనన్ బుగ్గ మీద దర్శకుడు ముద్దు పెట్టాడు. దీనిని చాలామంది ఈసడించారు. కాబట్టి ఆధునిక సినీ రంగంలోని పోకడలకు బాగా అలవాటు పడిన వ్యక్తులు, స్త్రీకి గౌరవం, సాంఘిక మర్యాదలు తెలియని వారు రామాయణం చిత్రంగా నిర్మిస్తే అది హాస్యాస్పదమే అవుతుంది.

వాల్మీకి రామయ్యను ఇలాంటి సినిమాలలో కనిపించే కోట్ల రూపాయలతో తయారైన రాముడిలో చూడవద్దని దేశ యువతికి విజ్ఞప్తి. వాల్మీకి రామాయణంలో కనిపించే రామచంద్ర ప్రభువు అద్భుత వ్యక్తి. మర్యాద రామన్న. ఆదర్శ పురుషుడు. అసలు కావ్యం దగ్గరికి వెళదాం. ఆ మహోన్నత కావ్యంలో తరువాతి కాలాలలో చేరిపోయిన అబద్ధాల నిజరూపం కూడా తెలుస్తుంది. ఆదిపురుష్ లేవనెత్తిన దుర్గంధానికి విరుగుడుగా రామానంద్ సాగర్ రామాయణం టీవీ సీరియల్ త్వరలో మరొకసారి ప్రసారం కాబోతున్నది. ఇదొక శుభవార్త. ★

ఒక అస్తిత్వ సమస్య ఎదురవుతుంది. అతడు ఆ ఆలోచనలో ఉన్నప్పుడు ఒక చర్చ్‌లో కూర్చుని ఉన్నట్టు దర్శకుడు చిత్రించాడు. అలా అని ఆ తండ్రీకొడుకులు క్రైస్తవులు కారు. అయినా చర్చ్‌ను ఎందుకు ఎంచుకున్నాడు? గుడిలో కూర్చుని తండ్రి గురించి ఆలోచించినట్టు చూపిస్తే నగర ప్రాంత ప్రేక్షకులు అర్థం చేసుకోలేరని దర్శకుడి అంతరంగం కాబోలు. 'హిచ్‌కి' అనే చిత్రంలో ఒక చిన్న లోపం ఉన్న యువతి ఉపాధ్యాయిని ఉద్యోగం కోసం వెతుకుతూ ఉంటుంది. ఎవ్వరూ ఇవ్వరు. ఆ లోపాన్ని చూపించి వదిలించుకుంటూ ఉంటారు. చివరికి ఒక క్రైస్తవ పాఠశాలలో, ముస్లిం ప్రిన్సిపాల్ ఆమెకు ఉద్యోగం ఇస్తాడు.

చాలాకాలం క్రితం అమర్ అక్బర్ ఆంథోని అనే పేరుతో సినిమా వచ్చింది. అంతా పెద్ద నటులే ఉన్నారు. ఇందులో ముగ్గురు అన్నదమ్ములు చిన్న తనంలో తప్పిపోతారు. ముస్లిం చేరదీసిన అక్బర్‌కు అతడి పెంపుడు తండ్రి మతానికి సంబంధించిన అన్ని సుగుణాలు బోధిస్తూ ఉంటాడు. దర్గాలో హితబోధలు చేస్తాడు. దర్గాల ఔన్నత్యాన్ని కీర్తిస్తూ అక్బర్ పాటలు పాడతాడు. అలాగే క్రైస్తవుల కుటుంబంలో పెరిగిన ఆంథోనికి కూడా తండ్రి మత సంప్రదాయాలన్నీ చెబుతాడు. అనేక సంభాషణలు చర్చ్‌లోనే జరుగుతాయి. ఇతడు జీసస్‌తో మాట్లాడ

తాడు. కానీ హిందు అమర్‌ను మాత్రం అతడు హిందువుగా పెరిగినట్టు ఎక్కడా చూపరు.

స్వచ్ఛమైన హిందీ భాషలో సంభాషణలు చెప్పించడం కేవలం పాత్రలను వెక్కిరించడానికి మాత్రమే ఉపయోగించే అలవాటు కనిపిస్తుంది. స్వచ్ఛమైన హిందీ మాట్లాడే పాత్ర ఛాందసానికి ప్రతీకగా ఉంటుంది. అదే సమయంలో ప్రేమ సన్నివేశాలలో ఉర్దూ కవిత్వం వాడుతూ ఉంటారు. ఎక్కడైనా పాత్ర ఔచిత్యాన్ని మరింత ఉన్నతంగా చూపడానికి వాడేది ఇంగ్లిష్ మాటలు. పాటల విషయంలో కూడా అంతే. గాఢమైన ప్రేమ సన్నివేశాలలో వినిపించే పాటలలో ఉర్దూ పదాలు, పర్షియన్ సామెతలు గుప్పిస్తారు. స్వచ్ఛమైన హిందీలో రాసే పాట హాస్య సన్నివేశాలకు పరిమితం చేస్తారు.

తెలుగు, తమిళ చిత్రాలు కూడా హిందూ దేవుళ్లను కించపరచడంలో తమ వంతు పాత్రను నిర్వహిస్తున్నాయి. దీని మీద ఒక వ్యాఖ్య ఉంది. బాలీవుడ్ దావూద్ ఇబ్రహీం చేతిలో నలిగిపోతున్నది. కోలీవుడ్ మిషనరీల చేతిలో కీలుబొమ్మగా మారింది. మలయాళ చిత్రాలలో వెకిలి పాత్రలన్నీ కూడా హిందూ ధర్మాన్ని పాటించే వ్యక్తులవే. ★

Deeksha Foundation
Regd. No. 611/2017

"Empowering the Youth for the Service of the Nation"

Deeksha IAS Academy

Not For Profit NGO

H.No. 1-10-77, 102, First Floor, YS Rao Chambers,
St. No. 12, Ashoknagar, Hyderabad.

Cell : 9100065559 / 8712275691 - E-mail : deekshaiasa@gmail.com

Dr. C. Umamaheshwara Rao
IAS (Rtd.)
Former
Special Secretary to CM, AP,
& President

Organizing Secretary : 9490760328

Supported by Samkalp, NewDelhi

Deeksha is Established with the Guidance and Support of Samkalp, New Delhi

Sri. V.S. Sampath
IAS (Rtd.)
Former
Chief Election Commissioner
and Chief Mentor

Deeksha's Motto

Bright and Right people enter into the Service.

Our Experiences and Achievements

- Senior and Young IAS., IPS., IRS., IES.,as Mentors
- Experienced Faculty form Hyderabad and Sankalp New Delhi
- Secured selections in CSE conducted by UPSC
- Conducted batches for PCM for CSE
- Conducted Test Series for CSE and APPSC
- STACS Programme in KMICS, SVDC, EMR
- PEER Group Learning platform
- Mock Interview Guidance by Experts

UPSC CSE 2022 RANK HOLDERS

3rd Ranker Interview Marks 187
Ms Uma Harathi

458th Ranker Interview Marks 160
Ms M Sindhuja

293rd Ranker Interview Marks 193
Mr Sai Krishna

759th Ranker Interview Marks 176
Mr Akshay Deepak

74th Ranker Interview Marks 202
Ms Ayushi Jain
(IPS Probationer)

221st Ranker Interview Marks 184
Ms Harsha Priyamvada
(IPS Probationer)

224th Ranker Interview Marks 168
Mr Ravi Raj Awasthi
(IPS Probationer)

287th Ranker Interview Marks 185
Mr Pawar Swapnil Jayanth
(IRPS Probationer)

UPSC IFoS 2022 RANK HOLDER

AIR 48
Ms. P. Saahithi Reddy

Our Programmes

Mentoring Batch

Create a Group of Aspirants for Civil Services and Aim for 100% Success

Aspirant should have

- ✗ Cleared mains and attended Interview but not selected
- ✗ Cleared prelims and couldn't clear mains
- ✗ Talented and completed their coaching but could not clear prelims
- ✗ Commit two years time with Discipline

Methodology

- ☛ Organizing interaction with experts to finalise Individual based action plan
- ☛ Impart required Individual behavior/personality/cultural change for success
- ☛ Providing library with relevant books, newspapesr for improving on current affairs
- ☛ Provide Platform for Peer group activity
- ☛ One to One mentoring with Young and Former Senior Officers of Civil Services
- ☛ Organizing Test Series with evaluation and explanation
- ☛ Coaching for special / specific subject with expert faculty from Hyderabad or Delhi
- ☛ Answer Writing Practice to give ability to write full paper in given time

RIGS

Regular Integrated General Studies

- RIGS 20 Months Programme at Deeksha Ashok Nagar with restricted intake
- Comprehensive coverage of both Prelims and Mains UPSC Syllabus
- Teaching as per latest UPSC exam pattern
- Academic Coach for personal Mentorship
- Weekly classes for Current Affairs and Newspaper Analysis
- Performance assessment though mandatory weekly test
- Special efforts to boost Confidence of Aspirants to Achieve Success in CSE
- Success in Prelims (SIP) will be eligible for Mentorship Programme
- Coverage of all important NCERTS from 6th to 12th and MCQ based test after completion of each subject (100 Question)
- Guidance form Young and Former Senior Officers of Civil Services

'ఉమ్మడి పౌరస్మృతి' జాగృతి సంచిక ఆవిష్కరణలు

జాగృతి వారపత్రిక ప్రచురించిన "ఉమ్మడి పౌరస్మృతి" ప్రత్యేక సంచిక ఆవిష్కరణ కార్యక్రమం వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో జూలై 4న జాగృతి, న్యాయవాదపరిషత్ – తెలంగాణ సంయుక్త ఆధ్వర్యంలో జరిగింది.

ఈ కార్యక్రమంలో జాగృతి ప్రకాశన్ ట్రస్ట్ అధ్యక్షులు డా॥ చిలకమారి సంజీవ మాట్లాడుతూ 75 సంవత్సరాలుగా నడుస్తున్న జాగృతి వారపత్రిక జాతీయ సమస్యలపై ఎప్పటికప్పుడూ స్పందిస్తూ ఉంటుందని ఆ క్రమంలోనే ప్రస్తుతం చర్చనీయాంశంగా మారిన యూనిఫాం సివిల్‌కోడ్ (యూసీసీ) గురించి ప్రత్యేక సంచికను వెలువరించిందని అన్నారు. ముఖ్యంగా ఈ దేశంలో ఉన్న సాధారణ ప్రజలతోపాటు, మేధావులు, యువకులు, మహిళలు అందరిలో యూసీసీ పట్ల చైతన్యం తీసుకురావాలని జాగృతి ప్రత్యేక సంచికను విలువరించిందని అన్నారు.

వరంగల్‌లో...

న్యాయవాద పరిషత్ రాష్ట్ర కార్యదర్శి సునీల్ మాట్లాడుతూ యూసీసీ పట్ల దేశ ప్రజలలో అనేక అపోహలు సృష్టించారని, కానీ వాస్తవంగా ఇది అందరికీ ఆమోదయోగ్యమైనదని అన్నారు. జాగృతి వారపత్రిక యూసీసీ పట్ల ఉన్న అపోహలను దూరంచేస్తూ ప్రత్యేక సంచికను తీసుకు రావడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్యాంసుందర్‌రెడ్డి, ఆర్.ఎస్.ఎస్. వరంగల్ సంఘచాలక్ డా. బందెల మోహన్‌రావు, న్యాయవాదపరిషత్ వరంగల్ అధ్యక్షులు సిహెచ్ రామకృష్ణ, మాతంగి రమేశ్‌బాబు, ఇతర సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు. ★

జాగృతి, న్యాయవాద పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో జూలై 4న నిజామాబాద్ ప్రెస్‌క్లబ్‌లో జాగృతి వారపత్రిక ప్రచురించిన "ఉమ్మడి పౌరస్మృతి" ప్రత్యేక సంచిక ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి న్యాయవాద పరిషత్ ఇందూరు జిల్లా అధ్యక్షులు బండారి కృష్ణానంద్, ప్రధాన కార్యదర్శి జగన్‌గౌడ్, కోశాధికారి నారాయణదాస్ పాల్గొన్నారు. జిల్లా జాగృతి ప్రముఖ్ ఇప్పకాయల సుదర్శన్ ప్రసంగిస్తూ ప్రస్తుతం భారతదేశానికి "ఉమ్మడి పౌరస్మృతి ఎంతైనా అవసరమని, అప్పుడే భారతదేశం ప్రజలందరికీ 'సమానత్వం', సుపరిపాలన – సమన్యాయం జరుగుతుందని, దీనిని ముక్తకంఠంతో దేశంలోని మేధావి వర్గమంతా కొనియాడుతున్నారని తెలియజేశారు.

అధ్యక్షులు బండారి కృష్ణానంద్ మాట్లాడుతూ దేశ ప్రజలందరి కోసం ఏర్పాటు చేస్తున్న "ఉమ్మడి పౌరస్మృతి" ఎంతో ఆవశ్యకమని, దీనిని మనందరం ఆమోదింపజేసుకోవాలని తెలిపారు. న్యాయవాదులు కృపాకర్‌రెడ్డి, దాయవర్‌నగేశ్, పిట్ల రవి, బాలాజీ, పి.వెంకన్న, జాగృతి ఇందూరు నగర ప్రముఖ్ రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఉమ్మడి పౌరస్మృతి తీసుకురావడానికి ప్రజ లందరూ మద్దతు పలకాలని కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు అభిప్రాయపడ్డారు. ★

బెంగాల్‌లో 'జంగిల్ రాజ్'

పశ్చిమ బెంగాల్‌లో పంచాయతీ ఎన్నికలకు ముందు హింస ప్రజ్వరిల్లింది. బెంగాల్‌లో హింస కొత్త కాదు. గతంలో లెఫ్ట్ ప్రభుత్వంలో గానీ, ఇప్పుడు మమత హయాంలో గానీ శాంతిభద్రతలు అదుపు తప్పటం అక్కడ సర్వసాధారణ విషయం. అయితే గమనించాల్సిన విషయం ఏమంటే పశ్చిమ బెంగాల్లో ఏం జరిగినా.. అందుకు దీదీ తప్పుపట్టేది బిజేపీనే. ఇది కూడా సర్వసాధారణ విషయంగానే మారింది.

హింస అనే మృగం మళ్లీ పశ్చిమ బెంగాల్ పైన విరుచుకుపడింది. పంచాయతీ ఎన్నికల వేళ అది జూలు విదిల్చి తన ప్రతాపం చూపింది. ఒకటి కాదు, రెండు కాదు పదుల సంఖ్యలో దాడులు జరిగాయి. వాటి వివరాలు ఓ సారి గమనిద్దాం.

ప్రధాన సంఘటనల వివరాలు

1. జూన్ 12న సౌత్ 24 పరగణాస్, ముర్షీదాబాద్‌లో హింస చెలరేగింది. ముర్షీదాబాద్‌లోని రతన్‌పూర్ గ్రామంలో ఫూల్‌చంద్ షేక్ అనే కాంగ్రెస్ కార్యకర్తను కాల్చి చంపారు. టీఎంసీ కార్యకర్తలే ఈ ఘాతుకానికి పాల్పడ్డారని కాంగ్రెస్ ఆరోపిస్తే, తృణమూల్ కాంగ్రెస్ దాన్ని తిప్పికొట్టింది. వ్యక్తిగత మైన స్పర్ధలే ఇందుకు కారణమని ఆరోపించింది.

2. జూన్ 10న తమను నామినేషన్లు వేయ కుండా టీఎంసీ కార్యకర్తలు అడ్డుకుంటున్నారని బీజేపీ, కాంగ్రెస్, సీపీఐ(ఎం) శ్రేణులు ఆరోపించాయి. సౌత్ 24 పరగణాస్ జిల్లాలో బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసులో ఒక ఉద్యోగిని టీఎంసీకి చెందిన ఓ గుంపు చితకబాదింది. అతను ప్రత్యర్థి పార్టీకి నామినేషన్ పేపర్లు పంచుతున్నాడని ఆరోపించింది.

డాక్టర్ పార్థసారథి చిరువోలు
సీనియర్ జర్నలిస్ట్

3. బంకు, పుర్బా, పశ్చిమ బర్ధామన్, బీర్భూమి జిల్లాల్లో అధికార టీఎంసీ కార్యకర్తలకు, ప్రతిపక్షాల కార్యకర్తలకు మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి.

4. జూన్ 12న సోనాముఖీలో బీజేపీ ఎమ్మెల్యే దిబాకర్ ఘరామీని లక్ష్యంగా చేసుకుని కొందరు దాడి చేశారు. నామినేషన్ సెంటర్ బయటే ఈ దాడి చోటుచేసుకుంది.

5. మరో బీజేపీ నేత లాకెట్ ఛటర్జీని బెంగాల్ పోలీసులు హుగ్లీ నామినేషన్ సెంటర్లోకి అడుగు పెట్టకుండా అడ్డుకున్నారు. తనను లోపలకు వెళ్లకుండా అడ్డుకున్న అధికారులతో ఛటర్జీ వాదనకు దిగటానికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం అయ్యింది.

ఇవి కేవలం కొన్ని ఉదాహరణలు మాత్రమే. ఇలాంటివి ఇంకా చాలా చోట్ల జరిగాయి. కొన్ని చోట్లనైతే టీఎంసీ గూండాలు రెచ్చిపోయి ప్రవర్తించారు. బీజేపీ కార్యకర్తలపై రాళ్లు రువ్విన ఘటనలు కూడా సోషల్ మీడియాలో కనిపించాయి. హింసాత్మక సంఘటనల కోసం టీఎంసీ కొందరు కార్యకర్తలను ప్రత్యేకంగా నియమించుకుంటుందని ఆరోపణలు కూడా ఉన్నాయి. ప్రత్యర్థి పార్టీ కార్యాలయాల మీద దాడి చేసి, ధ్వంసం చేయడమే వారి పని. ఎన్నికల వేళ ప్రతిపక్ష కార్యకర్తలకు వీరు తుపాకులు, కత్తులు చూపించి బెదిరింపులకు పాల్పడుతూ ఉంటారని చెబుతున్నారు.

తాజా ఘటనలపై బీజేపీ ఎంపీ, పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో ప్రతిపక్ష నేత సువేందు అధికారి ఘాటుగానే స్పందించారు. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆధ్వర్యంలోనే ఇదంతా నడుస్తోందని ఆరోపించారు. బెంగాల్‌లో జంగిల్ రాజ్ నడుస్తోందని అన్నారు. పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ అధ్యక్షుడు అధీర్ రంజన్ చౌదరి కూడా స్పందించారు. ఇంత జరుగుతున్నా మమత ప్రభుత్వం చూస్తూ ఊరుకుందని మండిపడ్డారు. ఎన్నికల వేళ కేంద్ర బలగాలను మోహరించాలని కోరారు.

బెంగాల్ 'హింస'ను తక్కువ చేసే ప్రయత్నం చేశారు టీఎంసీ నేత సౌగత్ రాయ్. 'ఒకే ఒక్క వ్యక్తి చనిపోయాడు. పెద్దగా హింస చెలరేగిన దాఖలాలు లేవు. అదేమంత పెద్ద హింస కాదు. మీడియా, ప్రతిపక్షాలు కావాలనే దాన్ని పెద్దవిగా చేయటానికి ప్రయత్నిస్తున్నాయి' ఆయన తేలికగా కొట్టిపారేశారు.

మరోవైపు పశ్చిమ బెంగాల్‌లో చెలరేగిన హింసను ఏ మాత్రం సహించేది లేదంటూ ఆ రాష్ట్ర గవర్నర్ సీవీ ఆనంద బోస్ గట్టి వార్నింగే ఇచ్చారు. ఈ క్రమంలో ప్రతిపక్షాల నేతలంతా ఆయనను

కలుసుకున్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడేందుకు జోక్యం చేసుకోవాలని, పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని గవర్నర్‌ను కోరారు. పశ్చిమ బెంగాల్‌లో పంచాయతీ ఎన్నికలను ఒకే దశలో జూలై 8వ తేదీన నిర్వహిస్తారు. ఫలితాలను 11వ తేదీన ప్రకటిస్తారు. నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం జూన్ 9వ తేదీన ప్రారంభమై 15వ తేదీ వరకూ కొనసాగింది. పంచాయతీ ఎన్నికలు సజావుగా, స్వేచ్ఛగా సాగటానికి రాష్ట్రవ్యాప్తంగా భద్రతా దళాలను నియమించాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది.

అక్కడ అది మామూలే!

ఎన్నికల వేళ హింస చెలరేగటం బెంగాల్లో సర్వసాధారణమైన విషయం. కమ్యూనిస్టులు రాజ్యమేలుతున్నప్పటి నుంచి ఈ పరిస్థితి ఉంది. 2011లో అధికారాన్ని చేజిక్కించుకున్న తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఈ వారసత్వాన్ని అందిపుచ్చుకుంది అంతే. 2018 పంచాయతీ ఎన్నికల్లో చెలరేగిన హింసలో 13 మంది మృత్యువాత పడ్డారు. ఎంతోమంది గాయపడ్డారు. అలాగే విధ్వంసాలు, బాంబుదాడులు, బ్యాలెట్ బాక్సులకు నిప్పుపెట్టటం వంటి సంఘటనలు చోటుచేసుకున్నాయి. ఇద్దరు బీజేపీ కార్యకర్తల మృతదేహాలు వేలాడుతూ కనిపించాయి. ఈ హత్యలపై సీబీఐ చేత దర్యాప్తు చేయించాలని కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. బీజేపీ కార్యకర్తలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు చేపట్టారు. అయితే ప్రభుత్వం మాత్రం ఈ విషయంపై కనీసం నోరు విప్పలేదు. బీజేపీలోని కీలక కార్యకర్తలను హతమార్చాలన్నదే దీదీ ప్రయత్నమని బీజేపీ కార్యకర్తలు ఆరోపించారు. బెంగాల్‌లో బీజేపీని ఎదగకుండా చెయ్యాలనే ఇదంతా చేస్తున్నారని అప్పట్లో బీజేపీ నేత నిర్మల్ కేసరి ప్రభుత్వం

ఘాటైన విమర్శలు గుప్పించారు. తృణమూల్ నేత అనుబ్రత్ మండల్ ఆ ఆరోపణలను ఖండించారు. ఈయన మమతా బెనర్జీకి సన్నిహితుడనే పేరుంది.

కాంగ్రెస్‌తో సయోధ్య నీటి మీద రాతేనా?

నిన్న గాక మొన్న పట్నాలో ప్రతిపక్షాల కూటమి సమావేశమైంది. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వాన్ని అధికారం నుంచి తప్పించేందుకు వ్యూహాలు రూపొందించుకున్నాయి. ఇప్పటి వరకూ కాంగ్రెస్‌తో అంతగా పొసగని మమతా బెనర్జీ కాంగ్రెస్‌తో చేతులు కలిపారు. రాహుల్‌తో వేదిక పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి వ్యతిరేకంగా విపక్షాలన్నీ ఏకమై పోరాడతాయని స్పష్టంచేశారు. పట్నా నుంచి చరిత్ర మొదలవుతుందని, చరిత్ర తిరగరాయాలని కోరకుంటున్న కాషాయ పార్టీకి బుద్ధి చెబుతామని అన్నారు. ఫాసిస్టు ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళమెత్తాలన్నదే తమ ధ్యేయమని పేర్కొన్నారు. అయితే ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమంటే పట్నా సమావేశం ముగిసి ఎన్నో రోజులు కాలేదు. తృణమూల్ కాంగ్రెస్ (గూండాలు) కార్యకర్తలు.. తాజాగా ఓ కాంగ్రెస్ కార్యకర్తను హతమార్చారు. ఇప్పుడు రెండు పార్టీల మధ్య మాటల యుద్ధం సాగుతోంది. ఒకర్నొకరు దూషించుకుంటున్నారు. పంచాయతీ ఎన్నికలు సందర్భంగా రెండు పార్టీల మధ్య ఘర్షణల నేపథ్యంలో ఈ రెండు పార్టీల మధ్య సయోధ్య కష్టమనే అభిప్రాయం కలుగుతోంది. దీదీ మాటలు నీటి మీద రాతలేనా? కాంగ్రెస్‌తో చెలిమి మాటలకే పరిమితమా? అన్న ప్రశ్న అందరిలోనూ మెదులుతోంది. ★

నిన్న మధ్యప్రదేశ్‌లో ఇవాళ గుజరాత్‌లో

పిల్లలు ఎలా చదువుతున్నారో అన్న విషయమే కాదు, వాళ్లు చదువుతున్న పాఠశాల ఎలా ఉందో కూడా చూసుకోవడం ఇక తల్లిదండ్రులందరి కర్తవ్యం. ఇప్పటికే మిషనరీ పాఠశాలల్లో ప్రార్థన చేయించడమనేది పాతుకుపోయింది. ఇప్పుడు ముస్లింలు నడుపుతున్న పాఠశాలలకు అంతకు మించిన జాడ్యం పట్టుకుంది. ఇంతకీ అవి మదర్సాలు కూడా కావు. అయినా ఆడపిల్లల చేత హిజాబ్ ధరింప చేస్తున్నారు. మగపిల్లల చేత నమాజ్ చేస్తున్న సంఘటనలు క్రమంగా బయటపడుతున్నాయి.

మధ్యప్రదేశ్‌లోని దమో పాఠశాలలో హిందూ బాలికల చేత హిజాబ్ ధరింప చేస్తున్న సంగతి బయటపడి దేశమంతా భగ్గుమంది. అక్కడ బాలుర చేత నమాజ్ చేయిస్తున్న సంగతీ వెల్లడైంది. పెద్ద గొడవ జరిగింది. అది మరచిపోక ముందు మధ్యప్రదేశ్‌లోనే ఖాండ్వా పాఠశాలలో కూడా ఇదే విధంగా జరుగుతున్న విషయం బయటపడింది. ఈ రెండే కాదు, గుజరాత్‌లోని కచ్ జిల్లా, ముంద్రాలో ఉన్న పెర్ల్ స్కూల్‌లో కూడా ఇదే జరుగుతోంది. ఈ వివాదం మీద జిల్లా విద్యాధికారి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఆరోపణ కనుక రుజువైతే స్కూలు అనుమతి రద్దు కావడంతో పాటు తీవ్ర చర్యలు తప్పవని హెచ్చరించారు.

బక్రీద్ సందర్భంగా హిందూ విద్యార్థులను కూడా స్కల్ క్యాప్ ధరించాలని, నమాజ్ చేయాలని ఆదేశించిన వీడియో ఒక వైరల్ కావడంతో ఇదంతా బయటపడింది. ప్రీతి వాఘ్వాని ఈ స్కూల్ ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్నారు. ఈమె వివరణ ఎంత హాస్యాస్పదంగా ఉన్నదంటే, పాఠశాల కార్యకలాపాలలో భాగంగా నమాజ్‌ను కూడా చేర్చామని అంటున్నారు. అయితే ఇవి ఎవరి మత మనోభావాలనైనా గాయపరిచి ఉంటే అందుకు క్షమాపణలు చెబుతున్నానని అంటున్నారు. ఇదే కాకుండా ఉత్తర గుజరాత్‌లోని కిడ్స్ కింగ్‌డమ్ స్కూలులో (రాధన్‌పూర్, మెహసనా రోడ్) బక్రీద్ రోజున పిల్లలంతా కూడా కార్యక్రమంలో పాల్గొనాలని ఆదేశాలు ఇచ్చారు. మీ పిల్లల మీద ఇంత ఖర్చు పెట్టి చదివిస్తున్నామంటే వాళ్ల మీద ప్రేమతోనే. కానీ అదొక్కటే చాలదు. వాళ్లు మీ కటుంబంలో సభ్యులుగా చిరకాలం ఉండాలంటే, అందుకు దోహదం మనవైన సంస్కృతి సంప్రదాయాల మీద అవగాహన కలిగి ఉండాలంటే వాళ్లు చదువుకునే చోట వాతావరణం ఎలా ఉందో చూసుకుంటూ ఉండాలి. మీ పిల్లలు మీకు కాకుండాపోయే ఎంత పెద్ద చదువులైనా వాటి గురించి పునరాలోచించవలసిందే. ★

భారత దేశ జనాభా చైనాను మించిపోయినట్లు ఇటీవల ఐక్యరాజ్యసమితి జనాభా విభాగం అంచనా వేసింది. ప్రస్తుతం మన దేశ జనాభా 142.86 కోట్లు కాగా, చైనా జనాభా 142.57 కోట్లుగా వెల్లడించారు. ఈ పరిస్థితిని మనం ముందుగానే ఊహించాం కాబట్టి పెద్దగా ఆశ్చర్యపోలేదు. కానీ ఇక్కడ అందోళన చెందాల్సిన అంశం మరొకటి ఉంది. దేశ జనాభా సమతౌల్యం క్రమంగా దెబ్బ తింటూ వస్తోంది. హిందువుల జనాభా నిష్పత్తి తగ్గుతుంటే, ముస్లిం జనాభా పెరుగుతోంది.

ముస్లిం జనాభా పెరుగు

మన దేశంలో ప్రతి పదేళ్లకోసారి జనగణన (సెన్సస్) జరుగుతుంది. చివరిసారిగా 2011లో జరిగింది. 2021లో జరగాల్సి ఉండగా కరోనా మహమ్మారి కారణంగా జరలేదు. 2011 లెక్కల ప్రకారం దేశ జనాభా 121 కోట్లు. ఇందులో హిందువుల జనాభా 96.62 కోట్లు (79.80 %). ముస్లింల జనాభా 17.22 కోట్లు (14.23 %) క్రైస్తవ జనాభా 2.78 కోట్లు, సిక్కులు 2.08 కోట్లు, బౌద్ధులు 0.84కోట్లు, జైనులు 0.45కోట్ల మేర ఉన్నారు. వీరు కాకుండా ఇతర మతస్థులు 0.29 కోట్ల వరకూ ఉంటారు. ఎక్స్‌పోనెన్షియల్ గ్రోత్ మోడల్ ప్రకారం, 2021 నాటికి హిందువులు 120.6 కోట్లకు పెరిగారు. ముస్లింల జనాభా 22.6 కోట్లకు పెరిగింది.

ముస్లిం జనాభా ఎక్కువగా ఉన్న రాష్ట్రాల విషయానికొస్తే జమ్మూ కశ్మీర్, అస్సాం, పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, బిహార్, మహారాష్ట్ర ముందు వరుసలో ఉన్నాయి. జమ్మూ కశ్మీర్ జనాభాలో 68.31 శాతం వరకు ముస్లింలు. 34.22 శాతంతో అస్సాం రెండో స్థానంలో ఉంది. గత 5 దశాబ్దాలను పోల్చి చూస్తే 2001-2011 మధ్య గరిష్టంగా ముస్లిం జనాభా పెరిగింది. ఈ సమయంలో ముస్లిం జనాభా 17 కోట్లు దాటింది. 1961-71తో పోలిస్తే ఈ సంఖ్య మూడు రెట్లు పెరిగింది.

పెరుగుతున్న ముస్లింలు

భారత్‌లో జనాభా పెరుగుదల గణాంకాలు విచిత్ర పరిస్థితిని కళ్లకు కడుతున్నాయి. మైనార్టీలైన ముస్లిం జనాభా పెరుగుతోంది. మెజార్టీగా ఉన్న హిందూ జనాభా తగ్గుతోంది. 2001-2011 ఈ పదేళ్ల కాలంలో ముస్లిం జనాభా 0.8 శాతం పెరిగి 13.8కోట్ల నుంచి 17.22 కోట్లకు చేరుకుంది. హిందూ జనాభా 0.7శాతం తగ్గి 96.63 కోట్లకు చేరుకుందని మత ప్రాతిపదికన వెల్లడైన తాజా జనగణన వివరాలను బట్టి స్పష్టం అవుతోంది.

1992-93లో నిర్వహించిన మొదటి జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే నివేదిక ప్రకారం నాడు ముస్లిం మహిళల సంతానోత్పత్తి రేటు 4.4గా ఉంది. ఈ లెక్కన చూస్తే ఒక ముస్లిం మహిళ తన జీవిత కాలంలో నలుగురికి మించి పిల్లలకు జన్మనిస్తున్నది. సుమారు 3 దశాబ్దాల తర్వాత నాటి గణాంకాలను పరిశీలిస్తే, హిందూ మహిళల సంతానోత్పత్తి రేటు 1.9 కాగా ముస్లిం మహిళల్లో ఈ సంఖ్య 2.3గా ఉంది. అంటే హిందూ మహిళల కంటే ముస్లిం మహిళలు ఎక్కువ మంది పిల్లలకు జన్మనిస్తున్నారు.

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి గమనిస్తే హిందువుల జనాభా తగ్గుతోంది. ముస్లింల జనాభా గణనీయంగా పెరిగింది. ఇందుకు కారణాలు అనేకం. కొన్ని దశాబ్దాలుగా అనుసరిస్తున్న జనాభా విధానం వల్ల ఎక్కువగా నష్టపోయింది హిందువులే. ముస్లింలు కుటుంబ నియంత్రణకు దూరంగా ఉన్నారనేది కాదనలేని నిజం. దేశంలో మతాంతరీకరణలు, చొరబాట్లు ప్రమాదకర స్థాయిలో సాగుతున్నాయి. దేశంలో అక్రమంగా చొరబడ్డ బంగ్లా దేశీయులు, రోహింగ్యాల కారణంగా సరిహద్దు రాష్ట్రాల జనాభా సమతౌల్యం ఇప్పటికే దెబ్బతిన్నది. రాజకీయ పార్టీలు దేశ భద్రతను పణంగా పెట్టి వీరికి ఆధార్ కార్డులు, ఓటర్ ఐడీలు, రేషన్ కార్డులు ఇప్పిస్తున్నాయి.

ముస్లిం జనాభా స్థిరంగా ఉందా?

మనదేశంలో జనాభా పెరుగుదల విషయంలో ముస్లిం విశ్లేషకుల అభిప్రాయాలు వేరుగా ఉన్నాయి. జనాభా పెరుగుదలను హిందూ-ముస్లిం సమస్యగా చూడవద్దని ఎన్నికల సంఘం మాజీ ప్రధాన కమిషనర్ ఖురేషీ అంటారు. ముస్లింలు కూడా కుటుంబ నియంత్రణ పాటించాలని కోరారు. కానీ ఇందుకు ఆ వర్గం సిద్ధంగా ఉందని చెప్పడానికి నిర్దిష్టమైన ఆధారాలు ఉండవు. ఇక్కడ ముస్లింల జనాభా పెరుగుదలను మాత్రమే కాకుండా, బెంగాల్, అస్సాం, నేపాల్‌తో మన సరిహద్దులలో పెరిగిన ముస్లిం జనాభాను కూడా గమనంలోకి తీసుకోవాలని ఆయన అంటారు. అలాగే పశ్చిమ ఉత్తర ప్రదేశ్‌లో హిందూ జనాభాలో రెండు శాతం తగ్గుదల కనిపించింది. ఆ మేరకు ముస్లిం జనాభా పెరిగింది. వాస్తవానికి భారతదేశంలోని అన్ని మతాల్లోనూ సంతానోత్పత్తి రేటు తగ్గుముఖం పట్టింది. ముస్లింలలో కూడా ఇదే జరిగింది. ముస్లిం జనాభా వృద్ధి మందగించిందని, జాతీయ సగటుతో సమానంగా ఉంటుందని సచార్ కమిటీ నివేదిక తెలియజేస్తోంది.

సచార్ కమిటీ నివేదిక 2100 నాటికి దేశ జనాభాలో ముస్లింల నిష్పత్తి 17-21 శాతం మధ్య స్థిరపడుతుందని అంచనా వేసింది. ఈ గణాంకాలు తప్పు. మన దేశంలోని ముస్లిం జనాభా 2100

దల నిజం

నాటికి మొత్తం జనాభాలో 25-30 శాతంగా ఉండవచ్చు. జనాభా ఇలాగే పెరుగూ పోతుంటే మొత్తం 2100 నాటి 200 కోట్లకు చేరుకోవచ్చు. ఇందులో ముస్లిం జనాభా 75-90 కోట్లకు చేరుతుంది. ఇది ఒక రకంగా హిందువులకు ఆందోళన కలిగించే విషయమే.

కారణాలు అనేకం

మన దేశంలో ముస్లిం జనాభా పెరగడానికి కారణాలు అనేకం. అందులో అన్నింటికన్నా ప్రధానమైనది కుటుంబ నియంత్రణ పాటించకపోవడమే. ప్రపంచంలో అనేక దేశాలు ఇస్లాం ముందు తలవంచాయి. కానీ భారత దేశంలో మాత్రం సనాతన హిందూ ధర్మం చెక్కుచెదరలేదు. మన దేశం అనేక దండయాత్రలను తట్టుకొని నిలిచింది. ముస్లింల పాలనాకాలంలో హిందువుల ఆలయాలను పడగొట్టినా, బలవంతంగా మతం మార్చినా, అత్యాచారాలు, గోహత్య, జిజియా పన్నులాంటి అవమానకర విధానాలను అమలు చేసినా వారు ఆశించిన ఫలితాలు కనిపించలేదు. దురదృష్టవశాత్తు స్వతంత్ర్య భారత దేశంలో హిందువులు మాత్రమే అవలంబించిన కుటుంబ నియంత్రణ విధానం పెద్ద శాపంగా మారిపోయింది.

ఇస్లాం కుటుంబ నియంత్రణను అంగీకరించదని, దాన్ని పాటించి భగవంతుడు ఇచ్చే పిల్లలను కనే హక్కును నిరాకరించడం అపరాధం అనే అపోహలను ఇస్లాం ఛాందసవాదులు, మత పెద్దలు పెంచుతూ వచ్చారు. మన సెక్యులర్ ప్రభుత్వాలు కూడా వీరిని బలవంత పెట్టకుండా చూసీ చూడనట్లు వ్యవహరించాయి. సగటు హిందూ కుటుంబంతో పోలిస్తే ముస్లింల సంతానోత్పత్తి రేటు 1:3% -1:4% అనేది వాస్తవం.

ముస్లింలు అనుసరించే షరియా (పర్సనల్ లా) ప్రకారం బహుభార్యాత్వం నేరం కాదు. హిందువుల విషయానికి వచ్చే సరికి చట్టం ఇందుకు అంగీకరించదు. తప్పుదోవ పట్టించే ముల్లాల (మతపెద్దలు) బోధనలు, ఛాందసవాదం, పేదరికం, అవిద్య కూడా వారి జనాభా పెరుగుదలకు కారణాలుగా మారిపోయాయి.

ఖురాన్‌లో చెప్పలేదు

పవిత్ర ఖురాన్‌లో ఎక్కడా కూడా కుటుంబ నియంత్రణను నిషేధించలేదు. మహ్మద్ ప్రవక్త కూడా దీనికి వ్యతిరేకంగా మాట్లాడలేదు. మరో విచిత్రం ఏమిటంటే పరోక్షంగా ఖురాన్ కుటుంబ నియంత్రణను అనుమతించిందని చెప్పవచ్చు. ఉదాహరణకు పిల్లలకు రెండు సంవత్సరాల పాటు తప్పనిసరిగా తల్లిపాలు ఇవ్వాలని ఖురాన్ ఆదేశించింది. ఇది ఒక రకంగా తల్లీబిడ్డల శ్రేయస్సుకు ఉపయోగపడుతుంది. రెండేళ్ల పాటు పాలివ్వడం అంటే ఈ మధ్య కాలంలో జననాలకు అవకాశం ఉండదు.

ఇరాన్, ఈజిప్ట్, ఇండోనేషియా, బంగ్లాదేశ్ వంటి సాంప్రదాయ ఇస్లామిక్ దేశాలు కుటుంబ నియంత్రణను పాటిస్తున్నాయి. అక్కడి మతాధికారులు, ఉలేమాలు, మసీదులో ఇమాంలు కుటుంబ నియంత్రణను ప్రోత్సహిస్తూ, అవగాహన కల్పిస్తారు. బంగ్లాదేశ్‌లో మనకంటే ఎక్కువ మంది సంప్రదాయవాద ముస్లింలు ఉన్నారు. అయినప్పటికి వారు కుటుంబ నియంత్రణలో మనకన్నా ముందున్నారు. ఇండోనేషియాలో ఇమామ్‌లు, మసీదులను కుటుంబ నియంత్రణ కమ్యూనికేషన్‌కు కేంద్రంగా ఉపయోగించుకుంటున్నారు. మరొక సాంప్రదాయిక ఇస్లామిక్ దేశమైన ఇరాన్ కూడా కుటుంబ నియంత్రణ పద్ధతులను 74% ఆమోదించింది.

కానీ మన దేశంలో ఇస్లాం మత పెద్దలు వారిని గందరగోళంపై పెడుతున్నాయి. కుటుంబ నియంత్రణ ఇస్లాంకు విరుద్ధమనే అపోహను విజయవంతంగా పాతుకుపోయేలా చేశాయి.

భయపెడుతున్న ఉమ్మడి పౌరస్మృతి

ఉమ్మడి పౌరస్మృతి అమల్లోకి వస్తే ఇంతకాలం షరియా పేరుతో అమలైన ముస్లిం పర్సనల్ లా ప్రభావం పోతుందనే అందోళన మొదలైంది. వారి వివాహం, విడాకులు, మనోవర్తి, వారసత్వం, దత్తత తదితర అంశాలు ప్రభావితం అవుతాయని భావిస్తున్నారు. ముఖ్యంగా ఇతర మతాలతో సమానంగా కుటుంబ నియంత్రణ పాటించాల్సి వస్తుందనే భయం కూడా ఏర్పడింది. భారతదేశంలో జిహాదీ శక్తుల పెరుగుదల ఆందోళన కలిగించే విషయం. భారతీయ ముస్లింలు పెద్ద సంఖ్యలో అల్-ఖైదా, ఇస్లామిక్ స్టేట్, ఇతర జిహాదీ సంస్థల పట్ల ఆకర్షితులవుతున్నారు. ఏ కొంత మంది రాడికల్ ఇస్లాం-జిహాదీ భావజాలాన్ని ఆశ్రయించినా-అది మనందరికీ తీవ్ర తలనొప్పిగా మారుతుంది. ఇవన్నీ కూడా జనాభా అసమతౌల్యంలో ఏర్పడే సమస్యలే.

దురదృష్టవశాత్తు మన దేశంలో రాజకీయ పార్టీలు, సంస్థలు ముస్లింలు నిజ జీవితంలో ఎదుర్కొంటున్న సమస్యలను పక్కన పెట్టి వారిని మరింత ఛాందసవాదులుగా మారుస్తున్నాయి. దేశ హితాన్ని కోరే ఆర్ఎస్ఎస్, హిందుత్వ, జాతీయవాదులను వారికి బూచిగా చూపి సమాజం నుంచి మరింత దూరం చేస్తున్నాయి.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్



రాష్ట్రంలో ఓట్ల నమోదు ప్రక్రియలో తీవ్ర అవకతవకలు జరిగినట్లు వస్తున్న ఆరోపణలతో ప్రజాస్వామ్యవాదులు, రాజకీయ పార్టీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ప్రతి నియోజకవర్గంలో వేల సంఖ్యలో దొంగ ఓట్ల నమోదు, ప్రతిపక్షాల వారి ఓట్ల తొలగింపు కార్యక్రమం భారీగా జరుగుతున్నట్లు తెలుస్తోంది. దినపత్రికల్లో రోజూ రెండు, మూడు అసెంబ్లీ నియోజక వర్గాల్లో బోగస్ ఓట్ల వ్యవహారం వస్తూనే ఉంది. 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి భయం పట్టుకున్న వైసీపీ ప్రభుత్వం ఈ తతంగం నడిపిస్తున్నట్లు విపక్షాలు ఆరోపిస్తున్నాయి. బోగస్ ఓట్ల వ్యవహారంతో ఆందోళన చెందిన విపక్షాలు సర్వేలు చేస్తూ, దొంగ ఓట్లను గుర్తిస్తున్నాయి. ఈ సర్వేతో కలుగు లోంచి వచ్చే ఎలుకల్లా పట్నాల్లో డివిజన్ స్థాయిలోనే వందలకు వందల బోగస్ ఓట్లు బయటపడుతున్నాయి. ఒకే డోర్ నెంబరుతో వందలాది ఓట్లు నమోదు కావడం విస్మయ పరుస్తోంది.

బోగస్ ఓట్లతో గట్టెక్కే

వైసీపీకి వ్యవస్థల్ని దుర్వినియోగం చేయటం అలవాటుగా మారిందని విపక్షాలు మండిపడుతున్నాయి. 2019 తర్వాత జరిగిన ఎన్నికలన్నింటిలో (ఏ ఎన్నికైనా సరే) ఆ పార్టీ వ్యవస్థలను దుర్వినియోగం చేసి గెలిచింది తప్ప, ప్రజాబలంతో కాదనేది తెలిసిన విషయమే. ఇప్పుడు చివరి సమయం వచ్చేసింది. అధికారం రావాలంటే మరల ఎన్నికల్లో గెలిచి తీరాలి. ప్రజల సమస్యల్ని పరిష్కరించి, పన్నులు, ధరలు పెంచకుండా అదుపులో ఉంచి, రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తూ, యువతకు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, ఎల్లప్పుడూ సమాజంలో శాంతి ఉండేలా పాలించే పార్టీలకు గెలుపు అవకాశాలుంటాయి. కాని వైసీపీ ప్రభుత్వం పైన పేర్కొన్న అన్ని అంశాలకు విరుద్ధంగా పాలించింది. నాలుగేళ్లుగా ప్రభుత్వ విధానాన్ని చూసి ప్రజలు విసిగివేసారిపోయారు. ఎప్పుడు దీనిని ఓడిద్దామా అని ఎదురుచూస్తున్నారు. దాంతో వైసీపీకి ఓటమి భయం పట్టుకుంది. ప్రజాగ్రహం ఇలాగే ఉన్నా, మరికాస్త పెరిగినా దారుణంగా ఓడిపోతామని భావించింది. అందుకే అడ్డదారిలో అయినా గెలవాలని ప్రణాళిక వేసింది. అందుకోసమే దొంగ ఓట్ల సృష్టి.

వెల్లూరు జయప్రకాష్ నారాయణ
ఛైర్మన్,సెంట్రల్ లేబర్ వెల్ఫేర్ బోర్డు,
కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వశాఖ.

మొదటి నుంచీ ఇదే దారి

వైసీపీకి మొదటి నుంచి ప్రజాస్వామ్యంపై నమ్మకం లేదు. తమకు ప్రత్యర్థులే ఉండకూడదని ఆ పార్టీ అభిప్రాయం. అధికారుల అండగా అక్రమ మార్గాలకు పాల్పడింది. 2019 తర్వాత జరిగిన ఎన్నికల నుంచి ఇదే వ్యవహారం. తిరుపతి పార్లమెంటు ఉపఎన్నికలు, బద్వేలు, కొవ్వూరు అసెంబ్లీ ఎన్నికలు, స్థానిక సంస్థలు, ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల వరకు దొంగ ఓట్లకు తెరతీసింది. తిరుపతి పార్లమెంటు ఉప ఎన్నికల్లోనే 3 లక్షల వరకు ఫేక్ ఐడీలు సృష్టించి దొంగ ఓట్లు వేయించినట్లు విపక్షాలు ఆరోపించాయి. ఆ ఎన్నికల కోసం భారీగా దొంగ ఐడీలు సృష్టించి ఓట్లు తయారు చేసినట్లు బీజేపీ జాతీయ కార్యదర్శి సత్యకుమార్ ఆరోపించి వాటిని మీడియా ముందు ఉంచిన విషయం తెలిసిందే. ఎన్నికల్లో ఓటు వేసేందుకు వచ్చిన దొంగ ఓటర్లను కూడా పట్టుకుని పోలీసులకు అప్పగించినా వారిని వదలివేశారు. ఎన్నికల రాష్ట్ర ఉన్నతాధికారులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయింది. తర్వాత జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వం ఏకగ్రీవం పేరుచెప్పి ప్రత్యర్థి పార్టీలు పోటీ చేయకుండా నిలువరించే ప్రయత్నం చేసింది. ప్రత్యర్థి పార్టీల అభ్యర్థులు నామినేషన్లు కూడా వేయనీయలేదు. బెదిరించి, ప్రలోభపెట్టి, రౌడీయిజం, గుండాయిజంచేసి అణచివేసే ప్రయత్నం చేసింది. కొందరిని కిడ్నాప్ కూడా చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ చేసిన ఆగడాలకు దేశం మొత్తం నివ్వెరపోయింది.

ఓటమి భయంతో

వైసీపీకి ఓటమి భయం పట్టుకుంది. ఆ ప్రభుత్వం అన్ని వర్గాలను అన్ని రకాలుగా వేధించి దూరం చేసుకుంది. ఎన్నికల ముందు ఇచ్చిన వందల కొద్దీ హామీలను నెరవేర్చలేదు. ఉద్యోగుల నుంచి నిరుద్యోగుల వరకు, కార్మికుల నుంచి రైతుల వరకు, మహిళల నుంచి వృద్ధుల వరకు అన్ని వర్గాలను వైసీపీ ప్రభుత్వం అసంతృప్తి పరచింది. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేయలేదు. నాలుగైదుసార్లు కరెంటు ఛార్జీలు పెంచారు. బస్సు ఛార్జీలు, పెట్రోలు ధరలు పెంచారు. పన్నుల భారం వేశారు. దీంతో అన్నివర్గాలు ప్రభుత్వ వైఖరితో మండిపడుతున్నాయి.

దూరం కానున్న ఓటు బ్యాంకు

ఎస్సీలు, ముస్లింలలో వైసీపీపట్ల వ్యతిరేకత ప్రారంభమైంది. రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఎస్సీలపై దమనకాండ పెరిగిపోయింది. వారి కోసం అమలవుతున్న 27 పథకాలను ప్రభుత్వం రద్దు చేసింది. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌ని నిర్వీర్యం చేసింది. దానికి తోడు ఇసుక దొరకనీయకుండా చేసి ఉపాధి అవకాశాలను దెబ్బతీయడంతో నిర్మాణ రంగంలో పనిచేసే ఎస్సీ, ముస్లింలు తీవ్రంగా ఇబ్బందిపడ్డారు. అలాగే నాసిరకం మద్యం రెండు రెట్లు అధిక ధరకు అమ్మడం

యత్నం

కూడా వారి ఆగ్రహాన్ని మరింత పెంచింది. ఇసుక మాఫియాను ప్రశ్నించినందుకు తూర్పుగోదావరి జిల్లాలో ఎస్సీ యువకుడికి శిరోముండనం చేశారు. మాస్క్ అడిగినందుకు డాక్టర్ సుధాకర్ పిచ్చివాడని ముద్రవేసి ప్రాణాలు తీసుకునేలా చేశారు. వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు ఎస్సీ వర్గానికి చెందిన తన కారు డ్రైవర్‌ను హత్య చేసి డోర్ డెలివరీ చేశాడు. చీరాలలో కిరణ్ అనే యువకుడిని కొట్టిచంపారు. మద్యం ధరలపై ప్రశ్నించినందుకు ఓంప్రకాష్ అనే యువకుడిని చంపేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ అసైన్డ్ భూములను ఆక్రమించుకుంటున్నారు. ఈ విధంగా చెప్పుకుంటూ పోతే ఎన్నెన్నో దాడులు, ఆరాచకాలు.

ముస్లింలదీ ఇదే పరిస్థితి. వారికి ఉద్దేశించిన జీవనోపాధి, స్వయం ఉపాధి పథకాలను ఈ ప్రభుత్వం అమలుచేయలేదు. వీటన్నిటిపై సహజంగానే ఎస్సీ, ముస్లిం వర్గాల్లో అగ్రహం వ్యక్తమవుతోంది. అదే సమయంలో వైసీపీ ప్రభుత్వంలోని ఎస్సీ మంత్రులు, కీలక పదవుల్లోని ఎస్సీ నాయకుల్లో ఒక్కరు కూడా ఎస్సీలపై జరుగుతున్న దమన కాండపై ఒక్కసారి కూడా ప్రశ్నించిన దాఖలాలు లేవు. ప్రభుత్వ వ్యతిరేకత తమను చుట్టుముడుతున్న ఎస్సీ సునామీని తట్టుకునేందుకు బోగస్ ఓట్లతో గట్టెక్కాలని వైసీపీ భావిస్తోంది.

ఒకే ఇంటి నంబర్‌పై ఎన్ని ఓట్లో..

గతంలో వైసీపీకి 51 శాతం ఓట్లు వచ్చాయి. ప్రస్తుత సర్వేల ప్రకారం కనీసం పదిహేను శాతం ఓట్లు తగ్గిపోనున్నాయి. అందుకే బోగస్ ఓట్లతో గెలవాలని నిర్ణయించిందంటున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో మూడు నాలుగు విడతల్లో పోలింగ్ జరిగేలా చేయాలని భావిస్తోంది. దొంగ చిరునామాలతో ఒకే ఇంటి నెంబరు మీద వందలాది ఓట్లు నమోదయ్యాయి. ఆయా గ్రామాల్లో విపక్షాల అభిమానుల ఓట్లను భారీగా తొలగించారు. కూలి పనుల కోసం వలస వెళ్లిన వారి ఓట్లు భారీగా తొలగించారు. అలాగే ప్రతి నియోజకవర్గంలో చనిపోయిన వారి ఓట్లు తొలగించకుండా వాటిని వేయించుకుందామనుకుంటున్నారు. ఈ ప్రక్రియలతో కోల్పోయిన 15 శాతం ఓట్లు తిరిగి రాబట్టుకోవాలనేది వైసీపీ ప్రభుత్వ లక్ష్యంగా ఆరోపిస్తున్నారు. కొత్త ఓట్లు నమోదు చేయాలంటే అన్నిరకాల పరిశీలనల తర్వాత గెజిటెడ్ అధికారి సంతకం ఉండాలి. వైసీపీ నాయకులు, ఎమ్మెల్యేలు, మంత్రుల ప్రోద్బలంతో లేని వారిని ఉన్నట్లు చూపించి ఓట్లు నమోదు చేసేలా గెజిటెడ్ అధికారులు సైతం సంతకం చేస్తున్నారని విపక్షాలు విమర్శిస్తున్నాయి.

ఎన్నికల అధికారికి ఫిర్యాదు

బోగస్ నోట్ల నమోదు, విపక్షాల అభిమానులుగా గుర్తింపు పొందిన వారి ఓట్లు తొలగింపుపై ప్రతిపక్షాలు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి ఫిర్యాదు చేశాయి. ఫిర్యాదుచేసే నాటికి 14 నియోజకవర్గాల్లో వైసీపీ ప్రభుత్వం ఇష్టానుసారం దొంగ ఓట్లు చేర్పించిందని పేర్కొన్నారు. 2100 ఇంటి నంబర్లతో లక్షా 85 వేల దొంగ ఓట్లు చేర్పించారని తెలిపారు. ఒక్కో ఇంటిలో 50 నుంచి 500 వరకు దొంగ ఓట్లు చేర్పించిందని, వీటిపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారిని కోరారు. ఈ ఫిర్యాదుతో ఆయన కూడా ఏకీభవిస్తూ, ఈ అంశాలు తమ దృష్టికి కూడా వచ్చాయన్నారు. జూలై 21వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఓటర్ జాబితా పరిశీలన ప్రారంభమై, ఆ ప్రక్రియ అక్టోబర్ 7 వరకు కొనసాగుతుందన్నారు. ఆ పరిశీలనలో బీ.ఎల్. వోలు అందరూ ప్రతి ఇంటి కెళ్లి, ప్రతి ఇంటిలో ఉన్న ఓటర్లు ఎంతమంది? ఎన్ని ఓట్లు ఉన్నాయి? ఉండాల్సిన వారు ఎక్కడికైనా వెళ్లారా? వలస వెళితే ఎంతమంది వెళ్లారు? అనే వివరాలు సేకరిస్తారని ఆయన చెప్పారు. కానీ చాలాచోట్ల బీ.ఎల్.వో.లు ఇంటింటికీ వెళ్లకుండా ఎక్కడో ఒకచోట కూర్చొని ఓటర్ల జాబితాలోని ఓటర్ల వివరాలపై టిక్కులు పెడుతున్నారని పార్టీల నాయకులు ఆయనతో చెప్పారు. దానివల్ల దొంగఓట్లు తొలగించడం సాధ్యం కాదని కూడా వివరించారు. ఇప్పుడున్న సాంకేతిక పరిజ్ఞానంతో గూగుల్‌లోని హౌస్ మ్యాపింగ్ సాయంతో బీ.ఎల్.వోలు గ్రామానికి వెళ్లాక, ఇంటింటికీ తిరుగుతున్నారో లేదో తెలుసుకోవచ్చని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానం సాయంతో దొంగఓట్లను కట్టడిచేయడంపై తప్పకుండా ఆలోచిస్తామని ఎన్నికల ప్రధానాధికారి హామీ ఇచ్చారు. అక్టోబర్ 17 నాటికి ఓటర్ల జాబితాకు సంబంధించిన ముసాయిదా నోటిఫికేషన్ వెలువడుతుందని, దానిని అన్ని పార్టీలు చూసిన తర్వాత దొంగ ఓట్లు ఉంటే, ఆధారాలతో సహా మరోసారి ఫిర్యాదు చేయాలని, దానినిబట్టి చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. 'బీ.ఎల్.వో.లు క్షేత్రస్థాయిలో ఓటర్ వెరిఫికేషన్‌కు వెళ్లినప్పుడు, పార్టీల కార్యకర్తలు కూడా వారితో పాటు వెళ్లాలి. అప్పుడు తొలిగించిన ఓట్లు, దొంగ ఓట్లపై నిగ్గుతేలుతుంది. బీ.ఎల్.వో.లు ఏ ఇంటికెళ్లినా, వారితోపాటు మీరు కూడా వెళ్లండి.. వారు తప్పుచేస్తే తమ దృష్టికి తీసుకురావాలి' అని ఎన్నికల ప్రధానాధికారి చెప్పారు. ★

రామనామాంకిత నారి శబరి

శ్రీరాముడి భక్తురాలు శబరి. నిరంతర భక్తి చింతనకు ఆమె ఏకైక నిదర్శనం. పేరులోని మూడు అక్షరాలు సంపూర్ణ భక్తి తత్పరతకు అర్థ తాత్పర్యాలు. రామ దర్శన కాంక్ష మినహా ఆమెకు ఎలాంటి భయాలు, వ్యథలు లేవు. నిరాశ నిస్పృహలు కనిపించవు. రాముని దర్శనం కోసం జీవితాంతం భక్తితో వేచి ఉండి, చివరికి రామ దర్శనం పొందిన ధన్యజీవి. శబరి ఒక గిరిజన మహిళ. తన గురువులకు సేవ చేసుకుంటూ ఆశ్రమంలో ఉండేది. ఈమెను 'శ్రమణీం ధర్మని పుణాం' అని వర్ణిస్తాడు వాల్మీకి. 'శ్రమణి' అంటే సన్యాస జీవితంలో ఉన్న స్త్రీ. ధర్మం విషయంలో కూడా ఆమెకు సంపూర్ణమైన అవగాహన ఉంది. ఆమె గురించి తెలుసుకుందాం...

గిరిజన నేపథ్యంలో పుట్టిన శబరి, మతంగ మహర్షి శిష్యురాలైన సిద్ధయోగిని. శ్రీరాముని రాక కోసం కన్నులు కాయలు కాచేల నిరీక్షించిన భక్తు రాలు. తన వివాహ సమయంలో అతిథుల విందుకు పెద్ద సంఖ్యలో జంతువులను వధిస్తారని తెలిసి కలత చెందిన ఆమె ఇల్లు వదలి ఆ మహర్షి ఆశ్రమానికి చేరుకుంది. ఆ మహర్షి జీవనశైలిని దగ్గరగా గమ నించిన ఆమె శ్రీరామ భక్తురాలైంది. ఆమె మనసంతా భక్తితో నిండిపోయింది. ఇహ పరాలను విడిచి ముక్తి మార్గమే మేలని నిశ్చయించుకుంది. వేకువ జామున లేవడం, ఆశ్రమాన్ని ముగ్గులతో అలంకరించడం, మునులు దేవతార్చనకు పూలను సమకూర్చడం, ఆమె నిత్యకృత్యం. తీరిక లేని పరిచర్య జీవిత విధానం.

ఆమెకు త్వరలోనే శ్రీరామ దర్శనం అవుతుందని గురువు మతంగ మహర్షి దేహత్యాగం చేస్తూ చెప్పారు. కాలం గడుస్తోంది. వృద్ధాప్యంతో శబరి బలహీనపడిపోయింది. దేహం చిక్కిశల్యమవుతోంది. చూపు మసక బారింది. తల ముగ్గు బుట్ట అయ్యింది.

వృద్ధికి ప్రతీక కంద

❋ 'మొక్క'బడి ❋

కూరగాయల్లో కందను దురదకు పర్యాయ పదంగా చెప్పుకోవచ్చు. పచ్చి కంద ముక్కని కొంచెం కొరికి చూడండి. నోరంతా దురద (acridity)తో వికారమై, నాలుక పీకేసుకోవాలనిపిస్తుంది. కంద నేలలో పెరిగే దుంప. మునులు అడవుల్లో దొరికే 'కందమూలాలు' తింటారని అంటే వారు ఆహారంగా పనికొచ్చే దుంపలూ, వేళ్లూ తింటారని అర్థం.

కందలో తీటకంద, తియ్యకంద అని రెండు రకాలున్నాయి. తీటకంద గడ్డ అర్ధ గోళాకారంలో, ముదురు గోధుమ వన్నెలో నున్నగా ఉంటుంది. దాన్ని చిన్న చిన్న ముక్కలుగా కోసి నేలలో పాతిపెడితే ప్రతి ముక్క నుంచి మొక్క మొలుస్తుంది. తియ్య కందను నేరుగా వాడుకుంటే తీట కందను దురద తగ్గేందుకు ఉడకబెట్టి వండుతారు. కొన్ని ప్రాంతాల్లో కొత్తగా తవ్వితీసిన కంద గడ్డల్ని' నీటి కంద' అనీ, నిలవ ఉంచిన దానిని 'పాటి కంద' అనీ అంటారట. 'వనసూరణ' అని అరణ్యాల్లో లభించే కంద రకం మరొకటి ఉంది. వైద్యపరంగా ఎక్కువ ప్రయోజన కరమైన అది మరింత దురదగా ఉంటుంది.

సంస్కృతంలో కందను 'సూరణ' అనీ, 'అర్శోఘ్ను' అనీ, 'కన్ద' అనీ అంటారు. కంద అర్శమొలల వ్యాధి(పైల్స్)ని పోగొడుతుంది కనుక దానికి 'అర్శోఘ్ను' అనే పేరు వచ్చింది. కందను హిందీలో 'సూరణ్' అనీ, 'జమీ కంద్'అనీ అంటారు. తమిళంలో 'కరుణయిక్కిళంగు' అనీ, మలయాళంలో 'చేన' అనీ, కన్నడంలో 'సువర్ణ గడ్డ' అనీ అంటారు. కందగడ్డ చూడడానికి ఏనుగు పాదంలా ఉంటుంది. కనుక ఇంగ్లిష్ లో 'ఎలిఫంట్ ఫుట్ యాం' అంటారు.

కంద ఆరేసీ (Araceae) కుటుంబానికి చెందిన మొక్క. దీని శాస్త్రీయ నామం ఎమార్ఫోఫాలస్ కాంపాన్యులేటస్. గ్రీకు భాషలో 'ఎమార్ఫస్' అంటే 'ఒక నియమిత ఆకారం లేని' అని అర్థం. కందదుంప ఒక నిశ్చితమైన ఆకారం కలిగి ఉండకపోవడం చేత దీనికా పేరు వచ్చింది. భారతదేశంలో 14 కంద ఉపజాతులు పెరుగుతున్నాయి. వీటన్నిటికీ మూలమైన అటవీ జాతి కంద ఉత్తర భారతదేశంలోని మైదాన ప్రాంతమంతటా, పశ్చిమ బెంగాల్, అస్సాం ప్రాంతాల్లోనూ, మహారాష్ట్రలోని కొంకణ తీరంలోనూ లభిస్తుంది. ఈ అటవీ జాతి కందను తెలుగులో 'వజ్రకంద', 'వనకంద' అని, సంస్కృతంలో 'వజ్రమూల', 'వనసూరణ' అంటారు. వైద్యపరంగా ఎన్నో ప్రయోజనాలున్న ఈ అటవీ కంద మనుషులకూ, పశువులకూ విషతుల్యం కూడానని రుజువైంది. పలువురు శాస్త్రజ్ఞులు ఈ మొక్కపై విశేష పరిశోధనలు చేశారు. భారత దేశంలో పుట్టిన కంద క్రమంగా తూర్పుదేశాలకే కాదు... పశ్చిమానికి కూడా– అమెరికా వరకు–వ్యాపించింది. కంద దేశంలోని దాదాపు అన్ని ప్రాంతాల్లో సాగవుతుంది. గుజరాత్, మహారాష్ట్ర, కేరళ, తమిళ నాడు, ఆంధ్రప్రదేశ్ ఈ పంటకు ప్రసిద్ధి. ఉభయ గోదావరి, చిత్తూరు జిల్లాలలో కంద సాగు అధికం.

ఆహారంగా కంద

కంద అతి ప్రాచీన కాలం నుంచి భారతీయులకు ఆహారంగా ఉంది. శ్రీనాథ మహాకవి 'కాశీ ఖండం'లో పేర్కొన్న పలు కూరగాయలలో కంద కూడా ఉంది. కంద దుంపలో ఉండే కాల్షియం ఆగ్జలేట్ అనే రసాయనిక పదార్థం కారణంగా పచ్చి కంద తింటే,

దోర్బల పూర్ణిమాస్వాతి

ఏ క్షణంలో ఎలా ఉంటుందోననే పరిస్థితి. రాముడు వస్తాడనే ఆశ మాత్రం వీడలేదు. రామయ్య రాకకోసం నిలువెల్ల కన్నులుగా వేచి చూసింది ఆ రఘుకులుడు తనని అనుగ్రహిస్తాడనే నమ్మకంతోనే రోజులు గడిపింది. రాముని రాకకోసం ఆశతో ఎదురుచూస్తూ, రోజూ ఆ ఆశ్రమాన్ని శుభ్రం చేసి, పూలతో అలంకరించి, పండ్లు సేకరించి పెట్టేది. ఇలా కూడా సంవత్సరాలు గడిచి పోతున్నాయి. సీతాన్వేషణలో భాగంగా రామలక్ష్మణులు మతంగ ఆశ్రమానికి వచ్చినప్పుడు కన్నీటితో పాదాలు కడిగి ఆసనం ఏర్పాటుచేసింది. సేకరించిన ఫలాలలో మేలైనవి సమర్పించే క్రమంలో వాటిని రుచి చూసి ఇచ్చింది. ఈ చర్యకు లక్ష్మణుడు ఆగ్రహించాడనీ, అది శబరి నిర్మల భక్తికి తార్కాణం అంటూ రాముడు వివరించాడనీ కొన్ని రామాయణాల్లో కనిపిస్తుంది. ఆరాధ్యదైవానికి అరుచి పళ్లు పెట్టకూడదనే ఆమె ప్రయత్నం అచ్చమైన భక్తికి తార్కాణమని చెబుతారు. కానీ,ఆమె రాముడికి ఎంగిలి పండ్లు సమర్పించినట్లు మూల రామాయణంలో లేదని, ఆమె భక్తిభావాన్ని చాటేందుకు అనువాదకులు ఇలా చేర్పులు చేశారని పండితులు చెబుతారు.

కంబ రామాయణం ప్రకారం, శబరి పూర్వజన్మలో మాలిని అనే గంధర్వ కన్య. భర్త యజ్ఞయాగాదులలో నిమగ్నుడు కావడంతో ఆమె కల్మషుడనే బోయవానితో సంబంధం కలిగి ఉంది. దానికి కోపించిన భర్త, శబరి వనితగా జన్మించాలని శపించాడని, శ్రీరాముడి దర్శనానంతరం శాపవిమోచనమై మాలినిగా మారి భర్తతో గంధర్వ లోకానికి చేరుకుందని కథనం.

మొత్తానికి శబరి జీవితకాల వాంఛ నెరవేరింది. తను కోరుకున్న రాముడిని నేరుగా సేవించుకుంది. ఆయన నుంచి నేరుగా మోక్షాన్ని అందుకుంది. జీవిత కాలం రామనామస్మరణతో ఆయన దర్శనం కోసం నిరీక్షించి కృతకృత్యురాలైన భక్తి తత్పరురాలు. శబరిని మన్యంలో వికసించిన పూజాసుమంగా కీర్తిస్తూ భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానం ఏటా 'శబరి స్మృతి యాత్ర' నిర్వహిస్తోంది. ★

❋ తాత్వి'కత' ❋

'అవిద్య' అంటే...

ఒక సందర్భంలో ఓ శిష్యుడు ఆది శంకరాచార్యులతో 'గురువర్యా! నిద్రలో ఎంతో ప్రశాంతతను, సుఖాన్ని అనుభవిస్తున్నాను. కానీ మెలకువలో ఉన్నప్పుడు ఆ సుఖశాంతులు మాయమైపోతున్నాయి? పైగా వాటి స్థానంలో అశాంతి, దుఃఖం వచ్చి చేరుతున్నాయి. కారణమేమిటి?' అని ప్రశ్నించాడు. అప్పుడు ఆదిశంకరులు 'నాయనా! నీవు మేల్కొన్నప్పుడు ఇంద్రియాలు కూడా మేల్కొంటున్నాయి. వేటి కోసమో వెంపర్లాడుతున్నాయి. దీన్నే 'అవిద్య' అంటారు. ఒక్కమాటలో చెప్పాలంటే 'అసంసారివి అయినా సంసారి అనుకోవటం, దేనికీ నీవు కర్తవు కాకపోయినా, 'నేను' కర్తను అనుకోవటం, నీవు భోక్తవు కాకపోయినా భోక్తను అనుకోవటం, నీవు ఆత్మరూపంగా శాశ్వతుడవైనా.. శరీరానికే పరిమితమై అశాశ్వతుడనని భ్రమపడటం వీటిని 'అవిద్య' అంటారు. నీవు మరలా, మరలా పుట్టడానికి, చావడానికి ఈ 'అవిద్యే' కారణం'అని శంకరాచార్యులు ఉద్ఘాటించాడు.

నోటిలోనూ గొంతులోనూ విపరీతమైన వికారంతో కూడిన దురద వస్తుంది. తియ్య కందలో ఈ దురద కలిగించే స్వభావం తక్కువగా ఉంటుంది. తీట కందలో దురద ఎక్కువ.

కంద ముక్కల్ని నేతిలో వేయించి, కరకరలాడే చిప్స్ చేస్తారు. శరీర దౌర్బల్యం ఉన్నవారికి ఇవి ఎంతో ఆరోగ్యప్రదం. ఇక కంద పులుసు అందరికీ ఇష్టమే. కందతో ఊరగాయ కూడా పెడతారు. కంద, బచ్చలి ఆవపెట్టి చేసే కలగూరకు గోదావరి జిల్లాలలో జనం ప్రాణమిస్తారు. మామూలు వాతావరణ స్థితుల్లో కంద గడ్డలు కుళ్లి పాడవకుండా కనీసం ఐదారు నెలలపాటు ఉంటాయి. అందుకే వెనకటి రోజుల్లో ప్రతి ఇంట్లో అవసరమైనప్పుడు వండుకొనడానికి తగినన్ని కంద గడ్డలు నిల్వ చేసుకు నేవారు. కంద ఆకులు లేతగా, ఇంకా చిన్నవిగానే ఉన్నప్పుడు వాటి కాడలు కోసి చేసే కూర చాలా రుచిగా ఉంటుంది. అయితే ఆ కాడ ముక్కల్ని కూర వండుకోబోయే ముందు నీళ్లలో బాగా ఉడక బెట్టాలని మాత్రం మర్చిపోవద్దు. లేత కంద కాడలతో పులుసు గానూ, పెసరపప్పు వేసి పొడికూరగానూ చేస్తారు.

వైద్యానికి కంద

కంద కాడల పులుసు రుచిగా ఉండడమేకాదు... అది మూలవ్యాధి (పైల్స్), డయేరియానీ, కఫ రోగాన్నీ పోగొట్టి ఆకలి పెంచుతుంది. దేహపుష్టి, వీర్యపుష్టి కలుగజేస్తుంది. కడుపు ఉబ్బరం, కడుపులో బల్ల, శ్లేష్మ వాతం, క్షయ, క్రిమిరోగం మొదలైన వాటికి కంద దివ్యౌషధం. అడవి కంద పళ్లను, గింజల్నీ మెత్తటి పేస్టుగా చేసి పంటి నొప్పికీ, శరీరం గాయాలకూ, వాచిన గ్రంథులకూ, గవద బిళ్లలకూ రాస్తే మంచి ప్రయోజనం ఉంటుంది. అజీర్తి, ఆకలి లేకపోవడం మొదలైన జీర్ణ కోశ సంబంధిత అసౌకర్యాలకు కంద చక్కటి మందు. మదన్ మస్త్, చిత్రమూలం వేరు (ప్లంబాగో జైలానికం), త్రికటు (శొంటి, పిప్పళ్లు, మిరియాలు), బెల్లపు పాకం వీటన్నిటినీ సమపాళ్లలో కలిపి చేసే 'సూరణ మాదకం' అనే లేహ్యం అజీర్తికి చక్కగా పని చేస్తుందనీ, మోతాదు ఐదు నుంచి పది వడ్లగింజల ఎత్తనీ డా.కె.యం.నద్ కర్ణి తన 'ది ఇండియన్ మెటీరియా మెడికా' అనే గ్రంథంలో పేర్కొన్నారు.

క్రీ.శ.12వ శతాబ్దికి చెందిన 'మానసోల్లాస' అనే గ్రంథం కంద ముక్కలు, పెరుగు, పళ్ల రసాలతో తయారయ్యే ఒక పుల్లటి ప్రలేహకపు (మజ్జిగ పులుసు వంటి) వంటకాన్ని ప్రస్తావించింది. అది రుచికే కాక ఆరోగ్యానికీ ఎంతో మంచిదట. 'నైషధ చరితమ్'లో ప్రలేహం అంటే కంద ముక్కలవంటి ద్రవ్యాలతోనూ, అల్లం ముక్కలతోనూ కూడి, మజ్జిగతో తయారైనట్టి ఒకానొక ద్రవ విశేషం అనే వివరణ ఉంది. కందగౌరి నోము, పొలాల అమావాస్య నోములలో కంద మొక్కకు పూజ చేయడం ఆచారంగా వస్తోంది. ★

"పిల్లల్ని కనాలో వద్దో మీరు మాత్రం నిర్ణయం తీసుకుంటారు. కానీ నా విషయంలో ఏం చదవాలో, ఎవర్ని ప్రేమించాలో" అంటుంటే....

"ప్రేమా!" షాక్‌తో అంది అఖిల.

"నేను మాట్లాడటం పూర్తికాలేదు. ఎవర్ని ప్రేమించాలో, ఎవర్ని ప్రేమించ కూడదో మీరే చెబుతారు. అయినా ప్రేమ అంటే అంత ఉలికిపాటు ఎందుకు? అంటే నేను ఎవరినీ ప్రేమించకూడదా! ఇప్పుడు నాకు అనుమానం వస్తోంది. నేను ఎవర్ని? మనిషినేనా? ఆడపిల్లనా? ఆడ రోబోనా?"

అక్కడ వాతావరణం గంభీరంగా మారి పోయింది.

అప్పుడు రెండు చేతులూ జోడించింది.

"నాకు జ్ఞానం తక్కువగా వున్నప్పుడు ఈ ప్రపంచాన్ని మీ కళ్లతో చూశాను. చుట్టుపక్కల వారి గురించి, బంధువుల గురించి మీరు చెప్పుకునే మాటలు నేను విన్నాను. అవన్నీ నిజం అనుకున్నాను. ఇప్పుడు నా కళ్లతో ఈ ప్రపంచాన్ని చూడాలని వుంది. నేను ఆలోచించి ఓ అభిప్రాయానికి రావాలని వుంది. ప్లీజ్ గివ్ మై స్పేస్ టు మి.... డోంట్ ఎంటర్ ఇన్ టు మై ఎరీనా" అని అక్కడి నుండి వెళ్లిపోయింది.

అఖిల ఇంకా తేరుకోలేకపోతోంది.

ఆదర్శ్‌కి ఆశ్చర్యంగా వుంది.

ఇప్పటిదాకా సరదాగా ఉండే ఆద్య మాత్రం తెలుసు. తనలో ఇంత వేదన వుందని, ఇన్ని ఆలోచనలు వున్నాయని తెలియదు. అమ్మా-కూతురు అప్పుడప్పుడు వాదించుకోవటం వింటాడు. సాధారణంగా కల్పించుకోడు.

ఇప్పుడు ఆద్య నా స్పేస్ నాకు ఇవ్వమంటోంది!

అంత నిరంకుశంగా మా ఇద్దరి ప్రవర్తన వుందా? అసలు ఆద్యకు మేం ప్రేమని ఇవ్వటం లేదా? ఇంకో తమ్ముడో, చెల్లో కావాలనే కోరిక ఆద్యలో వుందా?

ఎందుకని అఖిల ఇంకొకరిని కనటానికి ఇష్టపడలేదు?

అప్పుడు మెల్లగా మొదలయిన దుఃఖం శబ్దంతో బయటకు రావటంతో అఖిలను చూసాడు. అఖిల ఏడుస్తోంది.

"నువ్వేంటి చిన్నపిల్లలా?" అన్నాడు.

"అది మాట్లాడిన మాటలు విన్నారుగా... మనిద్దరిని చిన్న పిల్లలుగా చేసి ఎన్ని మాటలు అంది. నేను ఆద్యకి ఏమివ్వలేదు. దానికంటూ ప్రత్యేక గది వుంది. ఆ గది తనది. నేను ఆ స్పేస్‌లోకి వెళ్లానా? ఇదా అమ్మను అర్థం చేసుకోవటం".

"మనం తర్వాత మాట్లాడుకుందాం అఖిలా! నువ్వు ముఖం కడుక్కో చల్లటి నీళ్లతో".

"వేడివేడి నీళ్లు నా మీద గుమ్మరించిపోయింది ఆద్య. మనసు కాలిపోయే మాటలు చాలా మాట్లాడింది. అసలు దాని మనసులో ఏముందో కనుక్కోండి".

"కనుక్కుందాం. ముందు రిలాక్స్ అవు అఖిలా".

"లేదు. లేదు... ఇన్ని రోజులు ఆద్య ఇలా మాట్లాడలేదు. దీని వెనకాల ఎవరో వున్నారు. కావాలని రెచ్చగొడుతున్నారు. మనం చూస్తూ కూర్చుంటే ఆద్య మనకు దూరం అవుతుంది ఆదర్శ్".

"అలాంటి పని మనం జరగనీయం అఖిలా. మనం ప్రశాంతంగా ఆద్యతో మాట్లాడాలి. అసలు తన మనసులో నిజంగా ఏమన్నా వుందా? కోపంలో ఇలా మాట్లాడిందా అని తెలుసుకోవాలి. ఇక నుండి నువ్వు ఆద్యతో వాదనలు పెట్టుకోవద్దు".

"దానితో వాదనలా! ఇంక నేను ఆద్యతో మాట్లాడను" అంది విసురుగా అక్కడి నుండి వెళ్తూ....

చిన్నప్పుడు ఆద్య గుర్తొచ్చింది – ఆదర్శ్‌కి.

అప్పుడు కోపం వస్తే చేతిలో ఏది వుంటే అది విసిరేసేది. అప్పుడు 'ఇది తప్పు' అని అఖిల ఎప్పుడూ చెప్పలేదు. పైగా నవ్వుకునేది. అది ఎంత నష్టం

ఎండివై రామమూర్తి స్మారక నవలల పోటీలో ద్వితీయ బహుమతి పొందిన రచన

8

జరిగినా. తను ఏదన్నా అనబోతే....

"ఎందుకు అరుస్తారు. పిల్లలు అల్లరి చేయరా... అది మనకున్న ఒకే పిల్ల. పగలగొడితే పగల గొట్టనీయండి. ఇంకొకటి కొనుక్కుంటాం" అన్నప్పుడు 'ఇది పద్ధతి కాదు' అని నోటి దాకా వచ్చిన మాటలని మింగేసేవాడు.

ఈ అలవాటు ఆద్యలో పెరిగిపోతే ముందు ముందు ఏం జరుగుతుందో అని విలవిలలాడి పోయిన క్షణాలు వున్నాయి. స్కూల్లో చేర్పించాక, కొత్త స్నేహాలు మొదలయ్యాక క్రమంగా మారిపోయింది. అప్పటి ఆద్యేనా ఇప్పటి ఆద్య అనిపిస్తుం టుంది. ఏమైనా ఇది ఇలా కొనసాగటం



మంచిది కాదు. ఆద్యతో మాట్లాడాలి అనుకున్నాడు.

* * *

కృష్ణదాసు రామకృష్ణని చూడటానికి వచ్చాడు. అప్పుడు ఆయన లాన్‌లో నడుస్తున్నాడు. దూరం నుండి నిలబడి కొద్దిసేపు తన స్నేహితుడిని చూసాడు. అతని ఆరోగ్య రహస్యం ఏమిటా! అనిపించింది. గతంలో కంటే ఇప్పుడు మెరుస్తున్నాడు. తెల్లని వెంట్రుకలు కూడా రామకృష్ణకి అందాన్ని యిచ్చాయి. మీసం, చిన్న గడ్డం లాన్‌లో అలంకరించిన క్రోటన్స్‌ని తలపింప చేస్తున్నాయి.

రామకృష్ణ అదృష్టవంతుడు అనుకున్నాడు.

ముందుకు కదిలాడు. అప్పుడు ఆయన గమనించి... చిరునవ్వుతో...

"దాస్... కృష్ణదాస్" అన్నాడు.

"ముందు నీయవ్వన రహస్యం గురించి చెప్పాలి రామకృష్ణా..."

"నీకు మాత్రం ఏమైంది. నీట్‌గా కోట్‌లో వచ్చావు. అయినా బెజవాడలో ఎండలు ఎక్కువ కదా... ఇబ్బందిగా లేదూ".

"నీ దగ్గరికి కాస్త గ్రాండ్‌గా కనిపిద్దామని వచ్చాన్లే... చక్కగా వాక్ చేస్తున్నావు. నాకు మోకాళ్ల నొప్పులు వచ్చాయి".

"గుండెల్నే మారుస్తున్నారు. మోకాళ్లదేముంది దాసూ... రీప్లేస్ చేయించు" అన్నాడు.

"చేయించాలి. ఇంటి దగ్గర ఎవరూ లేరు"

"అంటే...."

"నా మిసెస్ కూడా మా అబ్బాయి దగ్గరకు వెళ్లింది"

"నువ్వు కూడా వెళ్లాల్సింది. కమాన్" అని అక్కడ వున్న చెయిర్స్‌లో కూర్చున్నారు.

"తను ఎప్పుడు వస్తుందో తెలియదు".

"పోనీ నువ్వు అక్కడకి వెళ్లు. ఆపరేషన్ చేయించుకో... అందరూ వుంటారు కదా!"

"నేను నీతో కొన్ని విషయాలు మాట్లాడాలి. నా బాధలు చెప్పుకోవాలి రామకృష్ణ"

"నీకూ బాధలా! ఓ.కె... ఇందాక నువ్వు అన్నావు. యవ్వనం-రహస్యం అంటూ... కహా గయా ఓ దిన్ దాసూ... నా లోపల చాలా రోగాలు వున్నాయి. పైకి ఇలా కనిపిస్తున్నానని అనుకోవద్దు... ఎనీ మూమెంట్ ఐ మే గో..."

"అందరం అంతేగాని డెత్ గురించి ఎక్కువ ఆలోచిస్తున్నావా?".

"ఈ వయసులో అలాంటిది సహజం".

"చాలా మారిపోయింది సమాజం. మనలాంటి వారు ఇవన్నీ భరించలేరు".

"మీ ఇంజనీర్ ఎలా వున్నాడు?"

"అక్కడికే వస్తున్నాను. ఆ రోజు నువ్వు సీట్ ఇప్పించావు. తర్వాత నిన్ను కలవటం కుదరలేదు. అన్నట్లు నేను ఇంకా నీకు రుణగ్రస్తుడినే..."

"ఇలాంటి విషయాలు గుర్తు చేయటానికా నా దగ్గరకు వచ్చింది! నేను ఆ అప్పు నుండి బయట పడాలి అని నీకు బలంగా వుంటే మీ కేస్ట్‌లో మంచి వాళ్లకి డొనేట్ చెయ్యి".

"నీ దాతృత్వం అలానే వుంది".

''ఈ డబ్బు ఎవరిది దానూ... మనం సంపాదించాం. ఎప్పటికయినా అది ఎక్కడికి చేరాలో అక్కడికి చేరాలి. ఇక్కడ దాతలూ స్వీకరించే వారంటూ వుండరు" అన్నాడు రామకృష్ణ.

"మా అబ్బాయి మంచి స్థాయిలో వున్నాడు. అమ్మాయి కుటుంబం కూడా అంతే. మనవళ్లు, మనవరాళ్లు వున్నారు. కొంతమంది ఎబ్రాడ్‌లో వున్నారు".

"అన్ని దేశాలూ చుట్టి రావాల్సింది దాస్".

"నువ్వు ప్రపంచాన్ని చూసావు. నాకు కూడా ఒకప్పుడు నావాళ్లు అమెరికా వెళ్తున్నారు. ఆస్ట్రేలియా వెళ్తున్నారు అని గర్వంగా వుండేది. అప్పట్లో నాకు కులాభిమానం వుండేది. మా అబ్బాయి దాన్ని బ్రేక్ చేసాడు. వేరే కులం అమ్మాయి మా కోడలు. వేరే మతం అబ్బాయి మా అల్లుడు".

పి. చంద్రశేఖర ఆజాద్

9246573575

"అందుకు బాధగా వుందా?"

"ఏ మాత్రం లేదు".

ఇద్దరూ నవ్వుకున్నారు.

"ఇంకా ఇక్కడే ఈ కులం లుకలుకలు. ఇంకో ఫిఫ్టీ యియర్స్ తర్వాత కులం-మతం-దేశం లేని మనుషులు ఈ ప్రపంచంలో సగం వుంటారు. అదలా వుంచు... ఇప్పుడు కృష్ణదాస్ వాళ్ల కుటుంబానికే అవసరం లేదు".

రామకృష్ణ చిన్నగా తలూపాడు.

''ఎవరి ప్రపంచం వారిది. ఇంకొకరిని అందులోకి అడుగు పెట్టనీయరు. అందుకనే నేను ఒంటరిగా బతుకుతున్నాను".

"ఇప్పుడు నా కుటుంబం గురించి చెప్పుకోవాలంటే...." అని మాట్లాడలేక పోయాడు. అతన్ని నిశితంగా చూస్తున్నాడు. మెల్లగా కంట్రోల్ అయ్యాడు.

"మా మనవడు 'గే'. మా మనవరాలు పెళ్లి చేసుకోదు. సహజీవనం మాత్రం చేస్తుంది. వాళ్లు తమ హక్కుల కోసం ఉద్యమాలు చేస్తుంటారు. ఇంకా ఇద్దరు న్నారు. వాళ్లు ఇండియాలో లేరు. వాళ్ల సమాచారం నాకు తెలియదు. రేపు ఎలా తయారవుతారో కూడా నా ఆలోచనలకు అందదు. ఇవన్నీ చూడటానికా నేను బతికి వున్నాను అనిపిస్తుంటుంది".

"దాసూ మనం యస్టర్ యియర్స్ అంటుంటాం. మనం ఆ కాలానికి చెందిన వాళ్లం".

"నువ్వు కూడానా?"

"మనం ఆకాశం నుండో, ఇంకో గ్రహం నుండో దిగి వచ్చామా? మనందరం ఎక్కడో ఫెయిల్ అయ్యాం. ఇంత టెక్నాలజీ వస్తుందని, ఇంత మనీ చెలామణిలోకి వస్తుందని నాలాంటి వారే ఊహించ లేదు. వీలయితే ఈ మార్పుల్ని అర్థం చేసుకోవాలి. అది మన మననుకు కష్టం అయినప్పుడు వదిలేయాలి. అప్పుడు ప్రశాంతంగా వుంటాం. ఆకాశంలో వెన్నెల్ని చూస్తాం. ఇంద్ర ధనుస్సులు చూస్తాం. ఒట్ వి కెనాట్ ఛేంజ్ దెమ్. అవునా?"

"ఏమో... ఎవరూ ఎలాంటి ప్రయత్నం చేయక పోతే ఇంకా వికృతం అయిపోదూ..."

"అందుకు ఒకటే మార్గం. మనుషుల మధ్య మనీ వుండకూడదు. ఆయుధాలు వుండకూడదు. ఒక్క ప్రేమ మాత్రమే వుండాలంటే ప్రపంచాల మధ్య గీతలనేవి వుండకూడదు. ఇవన్నీ సాధ్యం అవుతాయంటావా?"

"మనం చూడలేం".

"మనమే కాదు. మానవజాతి చరిత్రలో చాలా జనరేషన్స్ చూడలేవు. అంతిమంగా ప్రకృతికి కోపం వస్తుంది. ఏ అణుబాంబులూ చేయలేని విధ్వంసం అది చేస్తుంది. బిగ్ బ్యాంగ్ అంటాం. అప్పటి దాకా జరిగే నాటకం ఇది".

"ఫిలాసఫిలోకి వెళ్లిపోయావు".

"లేదు. అది కూడా ఖరీదయిందే".

అప్పుడు కారు ఆగిన శబ్దం. అటు చూసాడు దాసు.

గోవింద్ బుద్ధా... రిత్విక్‌లు వస్తున్నారు.

"నమస్తే బుద్ధా గారు" అన్నాడు.

"లోపల కూర్చోకపోయారా?".

మనం ఆకాశం నుండో, ఇంకో గ్రహం నుండో దిగి వచ్చామా? మనందరం ఎక్కడో ఫెయిల్ అయ్యాం. ఇంత టెక్నాలజీ వస్తుందని, ఇంత మనీ చెలామణిలోకి వస్తుందని నాలాంటి వారే ఊహించ లేదు. వీలయితే ఈ మార్పుల్ని అర్థం చేసుకోవాలి. అది మన మననుకు కష్టం అయినప్పుడు వదిలేయాలి. అప్పుడు ప్రశాంతంగా వుంటాం. ఆకాశంలో వెన్నెల్ని చూస్తాం. ఇంద్ర ధనుస్సులు చూస్తాం. ఒట్ వి కెనాట్ ఛేంజ్ దెమ్.

"రామకృష్ణ వాకింగ్ చేస్తుండగా వచ్చాను. ఇక్కడే సెటిలయిపోయాం".

"మాట్లాడుతుండండి" అని రిత్విక్‌తో లోపలకి వెళ్లిపోయాడు.

"గోవింద్ బుద్ధా చాలా ఎదిగిపోయాడు. మీ గురించి చాలా ప్రయత్నం చేసాను. చివరికి తెలిసింది గోవింద్ మాత్రమే మీ గురించి చెప్పగలడు. అతనికి మాత్రమే తెలుసని".

"య్యా... య్యా.... ఐ లైక్ హిమ్... ఐ లవ్ హిమ్" అన్నాడు రామకృష్ణ.

"డ్రింక్ చేస్తావా రామకృష్ణా!"

"ఇంజూరియస్ టూ హెల్త్.... స్మోకింగ్ కిల్స్" నవ్వాడు.

"నాకు టీనేజ్ నుంచి అలవాటు".

"ఎప్పుడన్నా మెడిసిసిన్‌లా తీసుకుంటాను దాస్".

"మీ కుటుంబం గురించి చెప్పండి".

''అది పెద్ద వంశవృక్షం. నేను మరిచి పోయేంతగా... అవన్నీ ఇప్పుడు వద్దు. సరదాగా కలుసుకున్నాం. మళ్లీ ఎప్పుడు కలుసుకుంటామో తెలియదు. ఇదో సెలబ్రేషన్ అనుకుందాం. నువ్వు నాకు బాగా గుర్తుండటానికి కారణం నీ పాట. అప్పుడు చాలా అద్భుతంగా పాడేవాడివి".

"ఇంకా గుర్తుందా?"

"ఇలాంటివే గుర్తుంటాయి. ఈ రోజు నువ్వు నాకు ఆ పాటను కానుకగా ఇవ్వాలి. నువ్వు సంగీతకారుడిగా ఎదుగుతావనుకున్నాను".

అప్పుడు అతని ముఖంలో విషాదం కనిపించింది.

"నాకూ అలాంటి ప్రయత్నం చేయాలని వుండేది కృష్ణా... మన ఇద్దరి పేర్లలో కృష్ణుడున్నాడు. ఇప్పుడు ఆడవాళ్లు కొంత మంది మాలోని అన్ని కళల్ని, ప్రతిభని అణిచివేస్తున్నారు అంటారు. వాళ్లని నేను తప్పు పట్టటం లేదు. నేను నా కుటుంబం కోసం నా పాటను త్యాగం చేసాను. ఇప్పుడు నా కుటుంబానికి నిన్నటి నా శ్రమ అవసరం లేదు. నా పాటలు, కలలు అవసరం లేదు. కుటుంబం ఓ మిథ్య రామకృష్ణా....!"

"నీతో నేను డిఫర్ అవుతున్నాను దాస్... కుటుంబం ఏర్పడటమే మిథ్య అని బ్రేక్ చేయటానికి, బ్లడ్ ఈజ్ థిక్కర్ దేన్ వాటర్ అన్నారు".

"మనకు ఏ సెంటిమెంటూ లేకపోతే ఎవరి కోసం పని చేయాలి? ఏ మార్పులకి, ఏ వెలుగుల కోసం? ఏ స్వర్గాల కోసం?" అన్నాడు.

అతన్ని తన్మయత్వంతో చూస్తున్నాడు దాసు.

* * *

ఆ రాత్రి అందరూ రూఫ్ మీదకి చేరిపోయారు.

మధ్య మధ్యలో కాస్త స్కాచ్ సేవిస్తుంటే కృష్ణదాసు పాడుతున్నాడు.

అలనాటి జానపద గీతాలు, ఒకటి రెండు పాత సినిమా పాటలు. చందమామ వెలుగులు, చందమామను సుతారంగా అడ్డుకుంటున్న చిన్న మేఘాలు...

'పాట వినాలి పిల్లలూ' అంటున్న చందమామ!

ఇప్పుడు ఓ చిరుజల్లు పడితే ఎలా వుంటుంది అనుకున్న రిత్విక్!

"ఇంతకు మించిన వాన చినుకులు కావాలా" అంటున్న చిరుగాలి.

మరీ ముఖ్యంగా గోవింద్ బుద్ధ పరవశాన్ని రిత్విక్ అంత దగ్గరగా చూడటం మరిచిపోలేని అనుభవం.

అప్పుడు గోవింద్ చిన్న గజల్ అందుకున్నాడు.

రామకృష్ణ కళ్లల్లో ఆశ్చర్యం!

గోవింద్ పాడుతుంటే ఆయన బుగ్గ మీద నుండి జారుతున్న కన్నీళ్లు... ఎవరి కోసమో అన్వేషణ... ఎదురుచూపులు. అతని గుండెను అక్షరాలుగా మలిచి అందిస్తున్న గజల్.

అయిపోయాక రామకృష్ణ లేచి కౌగలించు కున్నాడు.

(సశేషం)

స్పృహ వచ్చేటప్పటికి...

దీపాలు ఆర్పడం
రాక్షస స్వభావం
దీపాలు వెలిగించడం
దైవ స్వభావం.

మన అజ్ఞానంతో
స్వజాతిని ధ్వంసం చేస్తాం
బానిసలా పరజాతికి
పట్టం కడతాం.

పులి మాంసాన్ని, ఆవు గడ్డిని
తినడం సహజం.
మనిషి దొరికిందల్లా
తినడం అధర్మం.

మన మాతృభూమిని
ప్రేమిస్తేనే భోగం
తల్లిగా ప్రణమిల్లి
పూజిస్తేనే యోగం.

అందరికి అందని
తాయిలాన్ని రుచి చూపిస్తాం.
అత్యాశల పల్లకిలో
ఊరేగిస్తాము.

కష్టపడకుండా
వచ్చే డబ్బే
మనల్ని ముష్టి
వాళ్లుగా మారుస్తుంది.

అక్షరాల రాపిడిలోంచి
భావం, మనసుల
కలయికలోంచి
ధ్యేయం పుడతాయి.

నిస్పృహలో
బ్రతికే మనిషికి
స్పృహ వచ్చేప్పటికి
శూన్యమే మిగులుతుంది.

నిన్న ఎంతో ప్రేమతో
అక్కున చేర్చుకున్న వాటినే
ఇవాళ పాతవని
అక్కరకు రావని పారేస్తున్నాం.

వికసించే పూలపై
ద్వేషం పెంచుకోవద్దు
ప్రకృతి సౌందర్యంపై
రోషం చిందించకండి.

శరీరంలోని ఏ భాగమూ
మన మాట వినకపోయినా
అహంతో లోకమంతా
నా మాట వినాలి అంటాం.

ప్రకాశమంతా
మనం తెచ్చింది కాదు
గుండెల్లో విషాదం
మనం నింపుకున్నదే.

- సింగంపల్లి

ఆరోపణలు ఖండించడంలోను, అర్థం లేని, అనవసర ప్రశ్నలకు చెంప చెళ్లుమనిపించే రీతిలో స్పందించడంలో ప్రధాని నరేంద్ర మోదీది అందె వేసిన చేయి. అదే అమెరికాలో జరిగిన విలేకరుల సమావేశంలోనూ కనిపించింది. 'ప్రజాస్వామ్యం మా డీఎన్ఏ లోనే ఉంది'-ఒక జిత్తులమారి ప్రశ్నకు ప్రధాని నరేంద్ర మోదీ సూటిగా ఇచ్చిన సమాధానమిది. అంతేకాదు, 'ప్రజాస్వామ్యం మా రక్తంలోనే ఉంది' అని కూడా తగిలించారు.

సబ్రినా సిద్దికి అనే మహిళా జర్నలిస్ట్ అడిగిన ప్రశ్నకు ఆయన అంత ఘాటుగా స్పందించవలసి వచ్చింది. 'పాకిస్తాన్ మూలాలు ఉన్న' సబ్రినా 'వాల్‌స్ట్రీట్ జర్నల్' అనే అమెరికా పత్రిక ప్రతినిధిగా జూన్ 22న శ్వేతసౌధంలో జరిగిన భారత ప్రధాని, అమెరికా అధ్యక్షుడు బైడెన్ సంయుక్తంగా నిర్వహించిన విలేకరుల సమావేశానికి వచ్చారు. శ్వేతసౌధం వార్తలు రాయడానికి నియోగించిన విలేకరిగా ఆమె వచ్చారు. అసలు పత్రికా విలేకరిగా కావచ్చు, టీవీ చర్చలలో ప్యానల్ సభ్యులుగా కావచ్చు. లేదా మరో సమావేశంలో వక్తగా పాల్గొన్న సందర్భం కావచ్చు. ఈ పాత్రలు పోషించడానికి వచ్చే చాలామంది ముస్లింలు తాము నిజంగా చర్చించవలసిన అంశానికి సుదూరంగా, వారి మత విశ్వాసాల పునాదిగానే వాదించడం, మలచడం ఇటీవలి ధోరణి. ఇది దాచేస్తే దాగని నిజం. సబ్రినా అమెరికాలోనే ఉన్నా, విలేకరుల సమావేశం శ్వేతసౌధంలో అధ్యక్షుడు జోబైడెన్ సమక్షంలోనే జరిగినా ఆమె తన 'మూలాలు' మరచిపోలేదు. ఇది ప్రపంచ ప్రజానీకం, అమెరికా సమాజం బాగానే గుర్తించాయి. ప్రధానంగా పత్రికా ప్రపంచం మొదటే పసిగట్టింది. ఇలాంటి ప్రశ్నలు వేసే వారి ఉద్దేశమే మోదీ వంటి నేతలను ప్రపంచ ప్రజల ముందు బోనులో నిలబెట్టాలన్న అత్యాశ. కానీ ప్రశ్నను బట్టి ప్రపంచ ప్రజానీకం కూడా ఆమె 'మూలాల' సంగతి విస్మరించడం లేదు. ఇది దురుద్దేశంతో కూడిన, ప్రచార యావతో అడిగిన ప్రశ్న అని కొందరు మీడియా సభ్యులే నిర్ధారించారు.

ఆ ప్రశ్న ఆమె అడగడానికి అవకాశం ఇచ్చినది మళ్లీ అమెరికా మంత్రే. ఆ దేశ విదేశాంగమంత్రి ఆంటోని బ్లింకెన్ ఒక ఇంటర్వ్యూలో, 'ఇటీవల కాలంలో భారత్‌లో మైనారిటీల పట్ల పెరుగుతున్న అసహనం పట్ల అమెరికా కలత వడుతున్నది' అన్నారు. కానీ మోదీని కాంగ్రెస్‌లో ప్రసంగించమని కోరిన బైడెన్ మాత్రం భారత్, అమెరికా రెండూ అతి పెద్ద ప్రజాస్వామిక వ్యవస్థలని వ్యాఖ్యానించారు. ఈ ద్వంద్వ వైఖరి సహజంగానే 'పాక్ మూలాల' జర్నలిస్టులో ఉత్సాహం ఉరకలెత్తిస్తుంది. మోదీని సబ్రినా అడిగిన ప్రశ్న ఇది: 'ప్రధానమంత్రి గారు! ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్యం మాదేనని భారత్ చిరకాలంగా గర్వంగా చెప్పుకుంటున్నది. కానీ మీ ప్రభుత్వం మైనారిటీల పట్ల వివక్ష చూపుతున్నదని చాలా మానవ హక్కుల సంఘాలు ఆరోపిస్తున్నాయి. మీరు విమర్శకుల నోళ్లు నొక్కుతున్నారన్న మరొక ఆరోపణ కూడా ఉంది. శ్వేతసౌధంలో ఇప్పుడు మీరు నిలబడి మాట్లాడుతున్న ఈస్ట్ రూమ్ ఎందరో ప్రపంచ ప్రఖ్యాత నాయకులు ప్రజాస్వామ్యాన్ని రక్షిస్తామని తమ నిబద్ధతను ప్రకటించిన స్థలం. మైనారిటీల, ముఖ్యంగా ముస్లింల హక్కుల ఉద్ధరణకు, భావ ప్రకటనా స్వేచ్ఛను కాపాడేందుకు మీరు ఎలాంటి చర్యలు తీసుకుంటారు?'

ఇప్పుడు ప్రధాని మోదీ స్పందన చూద్దాం

'భారతదేశం ప్రజాస్వామిక దేశం. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ చెప్పినట్టు భారత్, అమెరికాలకు ప్రజాస్వామ్యం వాటి డీఎన్ఏలోనే ఉంది. ప్రజాస్వామ్యమే మాకు స్ఫూర్తి. అది మా రక్తంలోనే ఉంది. మా పూర్వీకులు దీనిని మా రాజ్యాంగంలో పొందుపరిచారు కూడా.' అన్నారు మోదీ. భారత ప్రభుత్వం ప్రజాస్వామ్యం అనే గట్టి పునాదుల మీద నిలబడి పని చేస్తున్నదనీ, ప్రజాస్వామ్యం లక్షణాల తోనే ఏర్పాటయిందనీ కూడా ఆయన చెప్పారు. కులం, వర్గం, మతం, లింగభేదం కారణంగా చూపే వివక్షను నిరాకరించే గుణం ప్రజాస్వామ్యంలో అంతర్గతంగానే ఉంటుంది. ప్రజాస్వామ్యం మానవత్వం, మానవీయ విలువలు, మానవ హక్కుల పట్ల గౌరవంతోనే ఉంటుంది. మా ప్రభుత్వం రాజ్యాంగ మౌలిక లక్షణాల ఆధారంగానే పనిచేస్తున్నది. మనం ప్రజాస్వామ్యం గురించి వల్లె వేస్తున్నా అందులో మానవత్వం, మానవ హక్కుల పట్ల గౌరవం, మానవీయ విలువలు లేకపోతే దానిని ప్రజాస్వామ్యంగా

పరిగణించలేమని అన్నారాయన. మనం ప్రజాస్వామ్యం గురించి మాట్లాడినప్పుడే, ప్రజాస్వామ్యాన్ని ఆమోదించినప్పుడే మనం ప్రజాస్వామ్యంలో ఉండగలుగుతాం అన్న విలువైన మాటలను కూడా ప్రధాని తన సమాధానంలో భాగం చేశారు.

నిజానికి సబ్రినా వేసిన ప్రశ్న ప్రధాని మోదీని ఇరుకున పెట్టడానికి సంధించిందని వేరే చెప్పక్కర లేదు. కానీ మోదీ నుంచి అందుకు దీటుగానే సమాధానం వచ్చింది. ఇది కూడా ప్రపంచ మీడియా అభిప్రాయమే. అయినా సబ్రినాను సమర్థించడానికి ఆల్ట్ న్యూస్‌కు చెందిన జుబేర్ ఉత్సాహపడ్డాడు. అయితే ఇతడు చేసిన ట్వీట్ వల్ల ఒక గొప్ప సత్యం, అది కూడా సబ్రినా 'మూలాలు' గురించినది అనుకోకుండా బయటపడింది. సబ్రినా ఎవరో కాదు, భారతదేశంలో భారత జాతీయ కాంగ్రెస్ స్థాపనకు ముందే ద్విజాతి సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన సర్ సయ్యద్ అహ్మద్‌ఖాన్ మనవరాలికి మనవరాలే. 'సర్ సయ్యద్ అహ్మద్‌ఖాన్ ముని ముని మనుమరాలు చాలామంది ముస్లింల వలెనే భారతదేశం పట్ల తన

విధేయతను చాటుకున్నారు. అధికారంలో ఉన్నవాళ్లని నిలదీస్తే మీ మీద ఒక ముద్ర వేస్తారు. జాతి విద్రోహులని, పాకిస్తానీ అని, హిందూ వ్యతిరేకి అని, భారత వ్యతిరేకి అని. ఇదంతా మితవాదులు ప్రదర్శించే విద్యే' అన్నాడు జుబేర్.

వైట్‌హౌస్‌లో వాల్‌స్ట్రీట్ జర్నల్ పత్రికా ప్రతినిధికి మోదీ మర్యాదగా సమాధానం ఇచ్చినా, ఒక్క మాట చెప్పి ఉండవలసిందని చాలామంది అభిప్రాయ పడడం విశేషం. సెబాస్టియన్ జంగేర్ పురస్కారం అందుకున్న సబ్రినా 'వార్ అండ్ ట్రైబ్' అని పుస్తకం కూడా రాశారట. ఇందులో జర్నలిజం వెల్లడించ వలసినది ఏమిటీ అంటే వాస్తవమే అని వాక్రుచ్చింది. కాబట్టి పాకిస్తాన్‌లో మైనారిటీల పరిస్థితి ఏమిటో, సమాచారాన్ని పంచుతూ, ఎలాంటి ముందస్తు అభిప్రాయాలు లేకుండా, పక్షపాత రహితంగా జర్నలిస్టులు ఉండాలట. ఈ మాట కాదనడం మహాపాపం. కానీ తన తల్లిదండ్రుల దేశంలో, తను పాటిస్తున్న విశ్వాసం పాకిస్తాన్‌లో మైనారిటీల పట్ల ఎంత అమానుషంగా ఉన్నదో ఆమె నోటితో చెప్పిస్తే ప్రపంచం చక్కగా ఆలకిస్తుంది. ఈమె సత్యనిష్ఠ సంగతి కూడా తెలిసిపోతుంది. తమ కుటుంబాలకు దూరమైన బాలికల కోసం హిందువులు పాకిస్తాన్ పోలీస్‌స్టేషన్ల చుట్టూ ఎలా ప్రదక్షిణలు చేస్తున్నారో, ఒకవేళ ఎఫ్‌ఐఆర్‌లు రాసి, అమ్మాయిల ఆచూకీ తెలిసినా, కోర్టులు వారిని తల్లిదండ్రులకు అప్పగించ డానికి ఎలా నిరాకరిస్తున్నాయో సబ్రినా రాసే

ఆ నేతలు ఇక్కడికి వచ్చినప్పుడు నీవు తప్పనిసరిగా అక్కడి మైనారిటీల గురించి ప్రశ్నించాలని నా విన్నపం అని మోదీ ఒక చురక అంటించి ఉండ వలసింది. కనీసం ఈ మధ్య ఎంతమంది మైనారిటీ లను (హిందువులు, క్రైస్తవులు, సిక్కులు) పాకిస్తాన్‌లో చంపారు? ఎంతమంది హిందూ బాలికలను అపహరించుకుపోయి మతం మార్చి పెళ్లిళ్లు చేసు కున్నారు? ఇలాంటి కొన్ని ప్రశ్నలు అడగవలసిందని, అప్పుడు మాత్రమే మైనారిటీల మీద, వారి రక్షణ పట్ల నీకు ఉన్న నిబద్ధత ప్రపంచానికి తెలుస్తుందని సూచించి ఉండవలసింది. పత్రికా రచన కీలక లక్ష్యం సత్యాన్ని చాటడం, సత్యాన్ని నివేదించడమేనని కూడా చాలా పెద్ద పెద్ద మాటలు ఆమె తన పుస్తకంలో నొక్కి వక్కాణించారు కాబట్టి మోదీ ఈ సూచన చేసినా తప్పు లేదనిపిస్తుంది. ఆమె ప్రశ్న, మోదీ సమాధానం ప్రపంచం మీదకు వచ్చిన తరువాత పలువురు జర్నలిస్టులు, కాలమిస్టులు కూడా సబ్రినాలోని గురవింద న్యాయాన్నే సుస్పష్టంగా చూశారు. ఇంకా చాలా మాటలు రాశారామె. నత్యనిష్ఠతో, వ్యాసాలలో వర్ణించి ఉంటే ఆమె నిజాయతీని అంతా మెచ్చేవారమని పలువురు వ్యాఖ్యానించారు. పాకిస్తాన్ షరియా న్యాయస్థానాలు బాధితుల (హిందువులు) మీదనే నేరగాళ్ల ముద్ర ఎలా వేస్తాయో కూడా ఆమె రాయాలని వారు అంటున్నారు. పాకిస్తాన్‌లో అణచివేతకు గురైన అహ్మదీయ ముస్లింలు భారతదేశంలో సురక్షితంగా జీవిస్తున్న విషయం సబ్రినా గమనించడం చాలా అవసరమని ఇంకొం దరు రాశారు. పాకిస్తాన్ రాజ్యాంగం అహ్మదీయ ముస్లింలు, ముస్లిమేతరుల పట్ల ఎంత వివక్షను ప్రదర్శిస్తున్నదో కూడా సబ్రినాకు తెలియదా అని ఇంకొందరు ప్రశ్నిస్తున్నారు. అహ్మదీయ ముస్లింలు, ముస్లిమేతరులు పాకిస్తాన్ ప్రధాని పదవికి అనర్హులని అందులో ప్రకటించారు.

ఇప్పుడు సబ్రినా ప్రశ్నను మీడియా ఎలా భావిస్తున్నది? అసలు ఇలాంటి ప్రశ్న సరికాదు. ఈ ప్రశ్నలోనే సున్నిత అంశం ఉంది. ముందు ఈ ప్రశ్నలోని వాస్తవం మాటేమిటి? అంటూ, అది అబద్ధమే అయినా, అది అబద్ధమేనని అందరికీ తెలిసినా ముందుర కాళ్లకు బంధం వేసే అతి తెలివి వ్యూహం కూడా కనిపిస్తుంది. అందుకే దీనిని ప్రచారం కోసం వేసిన ప్రశ్నగా చాలామంది భావిస్తు న్నారు. మైనారిటీల హక్కులకు భారత రాజ్యాంగం పూచీ పడినప్పటికీ, నేడు అధికారంలో ఉన్న ప్రభుత్వం రక్షించలేకపోతున్నదన్న అభిప్రాయానికి అంతా ముందే వస్తారు. అంటే భారత్ అతి పెద్ద ప్రజాస్వామిక వ్యవస్థ అనడం సరికాదన్న వాదనకు తెర తీసేది అవుతుంది. అందుకే మోదీ ప్రభుత్వ మార్పు కోసం దింపుడు కళ్లం ఆశతో ఉన్న అమెరికా లాబీ ఆశ చిగురింప చేయడమే సబ్రినా ప్రశ్న వెనుక ఉన్న అంతరార్థమన్న వాదన కూడా ఉంది. అయితే అనూహ్యంగా నరేంద్ర మోదీ తన దీటైన సమా ధానంతో వాళ్లందరి కుట్రను ఛేదించారన్న అభిప్రాయం వ్యక్తమవుతున్నది. భారతీయులు సహా కొందరు ప్రశ్నిస్తే హేళన చేస్తారా అంటూ గోల చేయడం, సబ్రినా విక్టిమ్ కార్డ్ వెంటనే బయటకు తీయడం కూడా జరిగింది.

సబ్రినా 'టూల్‌కిట్ గ్యాంగ్'లో సభ్యురాలని బీజేపీ ఐటీ సెల్ అధిపతి అమిత్ మాలవీయ విమర్శించారు. కొందరు మాత్రం ఆమెను పాకిస్తానీ ఇస్లామిస్ట్ అని, ఆమె ఇండియాను లక్ష్యంగా చేసుకున్నారని ట్వీట్ చేశారు. ఒకరైతే ఆమె ద్వేషం అనేది పాకిస్తాన్ డీఎన్ఏలోనే ఉంటుందని ట్వీట్ చేశారు. పాకిస్తాన్ దంపతులు కన్న ఈమె ఇస్లామిస్ట్‌ల వాదననే వినిపించిందని ఇంకొదరు వ్యాఖ్యానించారు. భారత దేశంలో మోదీని వ్యతిరేకించే వామపక్షవాదులు, ఉదారవాదుల పనుపున సబ్రినా ఈ ప్రశ్న వేశారని నమ్మాలని పలువురు అభిప్రాయపడ్డారు. ఇవన్నీ వెలువడిన తరువాత తాను భారతదేశాన్ని తీవ్రంగా ప్రేమిస్తానని నమ్మించడానికి సబ్రినా ఒక మ్యాచ్‌లో గెలిచిన భారత క్రికెట్ బృందాన్ని తన తండ్రితో కలసి అభినందించినప్పటి ఫోటోను ట్వీట్ చేశారు. అయితే భారతదేశం నుంచి కూడా సబ్రినాకు సంఘీభావం తెలియచేసిన వాళ్లు లేకపోలేదు. అందులో ప్రథముడు కాంగ్రెస్ నాయకుడు దిగ్విజయ్ సింగ్. నీ పని నీవు అద్భుతంగా చేశావ్. నీ వెనుక మేమున్నాం అని ఆయన ట్వీట్ చేశారు.

ప్రశ్నించడాన్ని నేరంగా చూడకూడదని సబ్రినాపై ట్రోలింగ్ నేపథ్యంలో వైట్‌హౌస్ వ్యాఖ్యానించింది. భారత ప్రధానిని ప్రశ్నించినందుకే ఆమెను ఇలా అవహేళన చేయడం సరికాదని, అందరికీ ప్రశ్నించే తత్త్వం ఉండాలని వైట్‌హౌస్ ప్రతినిధి వ్యాఖ్యా నించారు. దొడ్డిదారినే కావచ్చు, మోదీనీ ఇరకాటంలో పెట్టాలని చూసినందుకే ఒక మహిళా జర్నలిస్ట్ రాత్రికి రాత్రి అంతర్జాతీయ ఖ్యాతిని ఆర్జించేశారు. ఇది అసలు ట్విస్ట్. ఇప్పుడు ఆమె వెనుక వేలాది మంది మేధావులు నిలబడ్డారు. ఇది ఇవాళ్టి ప్రపంచ రీతి.

– జాగృతి డెస్క్

పేరుకు తగిన వనితారత్నం 'సుగుణమణి.' శతాయుష్కురాలు, అంతకు మించీ ఉండాలని అభిమాన హృదయాలన్నీ కోరుకున్నవారు. దుర్గాబాయి దేశ్‌ముఖ్, వికాసశ్రీ పేరిట ఉన్న సమున్నత పురస్కారాల స్వీకర్త ఆమే. రామకృష్ణ మఠం నుంచి జీవనసాఫల్య అవార్డు విజేత. మిలీనియమ్, సర్వోదయ, మరెన్నో బహుకృతులూ తనవే. ఉత్తమ సంఘ సేవికగా కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిన ఆదర్శనీయ. బాలల సంక్షేమానికి పరిశ్రమించినందుకు గుర్తింపుగా నాటి రాష్ట్రపతి నుంచి సత్కారం అందుకున్న మహిళామణి. ప్రతిభ, కళాత్మకత, నిర్వహణ సామర్థ్యాలకు ప్రతిఫలంగా ఎన్ని నేషనల్ రివార్డులు పొందినా ఎంతో ఒదుగుదల! అలనాటి సాహితీవేత్తల రచనలను సమీకరించి, తానూ పలు అంశాలపైన రచించి, అటు తర్వాత ప్రతీ చిన్న పనినీ తానే నిర్వర్తించి 'ఆంధ్ర మహిళ' పత్రికను జాతీయంగా పతాకస్థాయికి చేర్చిన దీక్షాదక్షురాలు కంచం(ఆమె పుటింటి పేరు 'గురుజు') సుగుణమణిని ప్రతీ జులై ఐదునా ప్రత్యేకించి గుర్తుచేసుకుంటారు. ఎందరెందరో. అందరి స్మృతి పథంలో కలకాలం నిలిచి ఉంటున్న ఆమెకు మారు పేరు – ఆంధ్ర మహిళా సభ 'మణి.' ఆమె గురించి సాక్షాత్తు దుర్గాబాయమ్మ సంపాదకీయం రాశారంటే, అంతకు మించిన ప్రశంస ఇంకేముంటుంది? ఇదంతా 1947 నాటి మాట!

సమాజసేవలో నారీ'మణి'దీపాలు

'ఆంధ్రమహిళాసభ' వ్యవస్థాపకురాలు దుర్గాబాయి జననం జులైలోనే. స్థాపన స్థలం చెన్నై. అనంతరం హైదరాబాద్‌కి విస్తరించింది. స్వాతంత్ర్య సాధన ముందుకాలంలో ఆంధ్ర మహిళ పేరుతో పత్రికే ఉండేది. భాష సరళం, భావాలు ఆలోచనాత్మకం. తెలుగుతోపాటు ఆంగ్లంలోనూ వెలువడేది. కథలు, నవలలు, అనువాదాలు, వ్యాసాలు, ఇంకెన్నో ప్రక్రియల రచనలుండేవి. 'విజయదుర్గ' అనే నామాంతరమూ ఆ పత్రికకు ఉంది. అంతటి పేరు ప్రఖ్యాతులున్న వ్యవస్థ నిర్వహణ బాధ్యత నంతా సుగుణమణి స్వీకరించి కొనసాగించారు. తొలి నుంచి తుదివరకు అన్ని కర్తవ్యాలనూ తానై నిర్వర్తించారు. రచనలు తెప్పించడం, తను రాసినవి వాటికి జోడించడం, లిఖిత ప్రతులను సరిదిద్దడం, ముద్రిత రూపానికి తేవడం, సంచికలకు తపాలాబిళ్లలు అంటించి స్వయంగా పోస్ట్‌చేసి రావడం... సమస్త పనులు సుగుణమణివే. కనుపర్తి, కాంచనపల్లి, ఇంకెందరో రచయిత్రులు ఆ పత్రికలో తరచూ ప్రత్యక్షం అవుతుండేవారు.

రచన, నిర్వహణ – రెండూ సుగుణమణికి అలవాటే. వీటిని దుర్గాబాయి నుంచి మరింతగా అలవరచుకున్నారు. సేవాభావన విస్తృతంగా నిండిన సుగుణమణి సామాజిక స్థితిగతులు, సంఘటనలకు స్పందిస్తుండే వారు. కళాశాల రోజుల నుంచీ తన స్వభావం ఇదే. ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడల్లా సేవకు ముందుండేవారు. ముందుగా తన స్పందనకు అక్షరరూపమిచ్చేవారు. 'గృహలక్ష్మి' వంటి సుప్రసిద్ధ పత్రికలకు వ్యాసాలు పంపిస్తుండటం రివాజు. మరోవైపు, ఇంటింటికీ వెళ్లి విరాళాల సేకరించేవారు. ఆదుకోవడం అనేది భిన్నరూపాల్లో కనబరచేవారన్న మాట. కొన్నాళ్లకు, కుటుంబ అవసరాల రీత్యా స్వస్థలమైన తెలుగునాట నుంచి దేశ రాజధాని ఢిల్లీకి తరలివెళ్లారు. మరో ప్రత్యేకత, ప్రసిద్ధత ఏమిటంటే – అక్కడి ఆకాశవాణి నుంచి తెలుగు

సుగుణమణి

ప్రసంగాలు చేశారు. సాహిత్యం, సమాజసేవ, స్త్రీ పురోభివృద్ధి లక్ష్యంగా ఎన్ని పనులు చేపట్టారో లెక్కించడం చాలా కష్టం. నిరంతర నిరతి కొనసాగుతూఉండగానే, భర్త కంచర్ల భూషణానికి ఉద్యోగ బదిలీ కారణంగా చెన్నైకి మకాం మార్చాల్చి వచ్చింది. దుర్గాబాయినీ సందర్శించి సంభాషించడం చెన్నైలోనే. అక్కడే ఆమె ఆశయాలకు అనంత ప్రోత్సాహం లభించింది. ఉభయులూ అంశాలపై చర్చ సాగించారు. ఒకరి అభిప్రాయాలు మరొకరు సవివరంగా తెలుసుకున్నారు.

పర్యవసానంగా ఆంధ్ర మహిళ పత్రిక నిర్వహణ బాధ్యతలను ఆమె పూర్తి స్థాయిలో చేపట్టారు. ఆ సందర్భంలో ఎందరో సేవామూర్తులతో పరిచయం ఏర్పడింది. వారి నుంచి పొందిన స్ఫూర్తి ఇంకెన్నో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టించింది. అంతలో మళ్లీ మరికొన్ని ప్రాంతాల సందర్శన. మార్గదర్శిని దుర్గాబాయి సూచనతో, సుగుణమణి నివాసం హైదరాబాద్‌కి

దుర్గాబాయితో సుగుణమణిది అనుదిన సేవానుబంధం. పత్రిక సమస్త బాధ్యతనీ ఉన్న పళంగా అప్పగించి నిర్వహించాలని కోరారంటే, ఆమెపై ఎంత విశ్వాసం ఉండాలి? నాటి సామాజిక స్థితిగతుల్లో కస్తూరిబాయి నిధికి ఉభయులూ ఇంటింటికీ వెళ్లి లక్షల రూపాయలు సమీకరించారంటే ఎంత దక్షత, నిబద్ధత ఉండాలి?

మారిపోయింది. అక్కడే మహిళాసభ శాఖ ఏర్పాటు. ఇది ఆరున్నర దశాబ్దాల కిందటి సంగతి.

రూపాయిలు వందలయ్యాయి. వందలు వేలుగా మారాయి. వేలు చూస్తూండగానే లక్షలుగా విస్తరించాయి. నిధుల సమీకరణ సాగినంత కాలమూ సేవాపరమైన ఉత్తేజం వెల్లివిరుస్తూ వచ్చింది. విద్య, వైద్యం, సంగీతం, ఇంకా ఎన్నెన్నో రంగాలకు సంబంధించి సంస్థలు స్థాపించారు. భాగ్యనగరంలోని విద్యానగర్, ఉస్మానియా విశ్వవిద్యాయ ప్రాంతాలు వాటితో కళకళలాడాయి. ఉపశాఖలు విస్తరిస్తూ వచ్చాయి. విస్తృత విభాగాలకు అధ్యక్ష, కార్యదర్శి,

దుర్గాబాయి

సలహాదారు, కార్యనిర్వహణ అధికారిణిగా...ఇలా ఎన్నో బాధ్యతలు స్వీకరించారు. తన మార్గదర్శకురాలు దుర్గాబాయి అస్తమించాక 'సభ' సకల బాధ్యతలనీ ఆమె వహించాల్సిన పరిస్థితి ఏర్పడింది. అటు తమిళనాడు, ఇటు తెలుగు రాష్ట్రంలోనూ మహిళాసభ విస్తరించిందంటే దుర్గాబాయి, సుగుణమణి ఉమ్మడి కృషి కారణంఅని ప్రత్యేకించి చెప్పనవసరంలేదు. అన్ని తరహా సేవా కార్యక్రమాలలో తనదైన ముద్ర వేస్తూ వచ్చారామె.

దుర్గాబాయితో సుగుణమణిది అనుదిన సేవానుబంధం. పత్రిక సమస్త బాధ్యతనీ ఉన్న పళంగా అప్పగించి నిర్వహించాలని కోరారంటే, ఆమెపై ఎంత విశ్వాసం ఉండాలి? నాటి సామాజిక స్థితిగతుల్లో కస్తూరిబాయి నిధికి ఉభయులూ ఇంటింటికీ వెళ్లి లక్షల రూపాయలు సమీకరించారంటే ఎంత దక్షత, నిబద్ధత ఉండాలి? ఊరూరా సేవా సంఘాల నిర్మాణాలతో ఆనాడే గొప్ప వ్యవస్థకు శ్రీకారం పలికారంటే ఇంకెంత దూరదృష్టి వారిద్దరిదీ! ఆంధ్ర మహిళాసభ సంస్థలకు అన్ని విధాలా సహాయ సహకార సేవాపరమైన ఊతమిచ్చారంటే; గురువంటే శిష్యురాలికి ఎంతెంత గౌరవాదరణలు స్థిరమయ్యాయో కదా!

'వివిధ రూప విద్యోన్నతి విశిష్టమై
వెలయగవలె
వైద్య విద్య జన సేవా భావమ్ము
వహింపగవలె' అన్నట్లు
'సర్వనామకాంతర్యము జనాభ్యుదయమే
కావలె
సమభావం, సౌభ్రాత్రం, సౌజన్యం
సమకూరవలె' అని పలికినట్లు
'గ్రామ సీమలవి భాగ్యారామములై వర్ధిల్లవలె
వీధి వీధి వెలిగించుచు విద్యుత్ప్రభ
విలసిలవలె'

అంటూ 'జయభారతి' కర్త ఆకాంక్షించినట్లు

ప్రజాభ్యుదయమే ఏకైక ధ్యేయంగా ఎన్నెన్నో కార్యక్రమాలు చేపట్టారు ఇద్దరూ! తమ ఆశలు ఫలించినప్పుడే స్వాతంత్ర్యం అర్థవంతమై నిలుస్తుందన్నారు. ఆనాడే ఈ స్వరాజ్యం ఆనందాన్ని అందిస్తుందన్నారు.

సుగుణమణి అపార నిర్వహణశక్తికి నిదర్శనంగా దుర్గాబాయి శత జయంతి ఉత్సవాలు నిలుస్తాయి. వనితా ప్రగతి బాల్యం నుంచే రూపుదిద్దుకోవాలంటూ – బాలానంద సంఘాలను అనేకంగా ఏర్పాటు చేసిన సుగుణమణి, స్వర్ణోత్సవ సంబరాలను దిగ్విజయంగా నిర్వహించారు. వీటన్నింటితోపాటు దుర్గాబాయి పురస్కృతినే సొంతం చేసుకున్నారంటే – సుగుణమణి సార్థక నామధేయురాలు అయినట్లే. కాదా మరి?

'దుర్గాబాయిని ప్రత్యక్షంగా చూడకముందే – ఆమె గురించి విన్నాను. ఆ ధీరోదాత్తతను అభిమానిస్తూ వచ్చాను. ఆ పేరు వింటేనే ఉత్తేజం వెల్లివిరుస్తుంది. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో మహిళలందరినీ ఒక దగ్గరికి చేర్చి ప్రత్యేక సదస్సును నిర్వహించింది ఆమె. అందులో మహాత్మాగాంధీ ప్రసంగ కార్యక్రమం ఏర్పాటు చేసిందీ ఆమె! వీటి వివరాలన్నీ విని ఉన్న నేను తనను నేరుగా చూడటంతో పులకించాను. ఆశీస్సులర్థించాను. సాదరంగా నన్ను దరిచేర్చుకున్న ఆమె పలు నిర్వాహక విధులను నాకే అప్పగించడమన్నది ఎంత మహాభాగ్యమో కదా!' అన్నారు ఒక రచనలో సుగుణమణి.

వివిధ ప్రాంతాల్లో ఉంటూ, ఎక్కడికక్కడ సేవలు నిర్వహిస్తూ, సామాజిక కీలక కార్యకర్తగా రాణిస్తూ వచ్చిన సుగుణమణిలో నిజానికి అనేకానేక నాయకత్వ కోణాలున్నాయి. వాటి ఫలితంగానే – సేవను ఒక ఉద్యమంగా స్వీకరించారామె

'నాకు జాతీయస్థాయి పురస్కృతులు చాలా వచ్చాయి. వాటన్నింటికీ సమస్థాయిలో, ఆ మాట కొస్తే ఎక్కువగానే దుర్గాబాయిగారి ఆప్యాయతలు నాకు అన్నివేళలా లభించాయి. ఏ పని చేపట్టినా విజయం సాధించడం ఆమెకు పరిపాటి. నాకూ ఆ స్వభావం ఎంతో కొంత అలవడిందంటే మూలం ఆమె మాత్రమే!' అని ఎన్నోసార్లు అనేవారు సుగుణమణి. అది వినయగుణశీలత.

ఇద్దరినీ గుర్తుచేసుకునే సందర్భాలు జులైలోనే ఉండటం కాకతాళీయం కావచ్చు. వారు ఉభయులూ స్త్రీలోకానికి ఇచ్చిన ప్రాధాన్యం, వ్యక్తిగతంగా ఉమ్మడిగా చేసిన సేవ మాత్రం చిరస్మరణీయం, సగర్వకారణం!

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్

కథ

ఇంటి ను

'అబ్బబ్బా.. ఇందాకటినుంచీ వింటున్నా.. ఏమిటమ్మా అంతంత శబ్దాలు! ఓ పక్క చెవులు చిల్లులు పడేలా కుక్కర్ మోతలు.. మరోపక్క 'బర్ర్'మని మిక్సీ చప్పుళ్లు. ఇవి చాలనట్లు మధ్యమధ్య నువ్వు-నాన్న పెద్దగొంతుతో పోట్లాడుకోవడాలు. మమ్మల్ని ప్రశాంతంగా పని చేసుకోనీరా?" గదిలో నుంచి బయటకొచ్చి కస్సు బుస్సులాడుతున్న పవన్‌వైపు కోపంగా చూసింది లలిత.

"అవునుమరి! ఎక్కడుండాల్సినది అక్కడే ఉంటే బాగుండేది. ఆఫీసు ఇంటికి వస్తే ఇలాగే ఉంటుంది! మేము వచ్చి మీ ఆఫీసులో ఇంటి పనులు చేసుకుంటామంటే మీ ఆఫీసువాళ్లు ఒప్పుకుంటారా?" వెటకారంగా బదులిచ్చింది.

"నువ్వు అంత ఎగతాళిగా మాట్లాడనక్కరలేదు. మేమూ ఎదురు చూస్తున్నాము. ఎంత త్వరగా ఆఫీసులు తెరుస్తారా అని! ఈ 'వర్క్ ఫ్రం హోమ్' కాదు గానీ...ఎంతసేపు పనిచేసినా తనివి తీరదు మా పై అధికారులకి. పైగా ఇంట్లో ఎప్పుడు చూసినా యుద్ధ వాతావరణం." దీటుగా బదులిచ్చాడు పవన్.

"ఇదిగో పవన్... మీ టీంలో ఎవరో నిన్ను పింగ్ చేస్తున్నారు." లోపల నుంచి అరిచింది కవిత.

"వస్తున్నా.." అని అరిచి "ప్లీజ్ అమ్మా.. కాస్త శబ్దాలు కాకుండా చూసుకో." అభ్యర్థనగా అని లోపలికి పోయి దఢాలున తలుపేసుకున్నాడు.

లలితకి ఏడుపొక్కటే తక్కువైంది.

'వెధవది.. ఈ కరోనా మహమ్మారి కాదుగాని, తన జీవితమే తల్లకిందులైంది. ఇదివరకు ఎంత పనిచేసినా తనకంటూ ఏకాంతం దొరికేది. కొంత సమయమూ మిగిలేది. ఇదిగో.. వర్క్ ఫ్రం హోం' అంటూ పిల్లలు ఇళ్లకి చేరిన తరువాత అంతా 'కృష్ణార్పణం' అయిపోయింది.

"చూశారా? వాడేమంటున్నాడో! మనింట్లో ఎప్పుడూ యుద్ధ వాతావరణమేనట!" జీరబోయిన గొంతుతో భర్తతో మొరపెట్టుకుంది.

"ఉన్నమాటేగా అన్నాడు.." చేతిలోని పుస్తకం మీదనుంచి దృష్టి మరల్చకుండానే అన్నాడు మంగపతి.

"అదుగో.. మీరు కూడా అదేమాట!" కుళాయి విప్పడానికి సన్నద్ధమైంది లలిత.

"సరదాకి అన్నా లేవే.. అయినా వాళ్లు ఇళ్లకి రావాలంటూ పట్టుపట్టుకు కూర్చుని, వాళ్ల చేత ఇళ్లు ఖాళీ చేయించి ఇక్కడికి తీసుకొచ్చింది నువ్వు కాదూ! ఇప్పుడు ఏడ్చి ఏం లాభం!" సానుభూతిగా అన్నాడు మంగపతి.

"బుద్ధితక్కువై తీసుకొచ్చాను మహాప్రభూ! దాని పర్యవసానం ఇది అనుకోలేదు." లెంపలేసుకుంది లలిత.

కిందటేడాది విజృంభిస్తున్న 'కరోనా'ని దృష్టిలో పెట్టుకుని ఐటీ ఉద్యోగస్తులందరికీ' వర్క్ ఫ్రం హోం' ఆప్షన్ ఇచ్చాయి ఐ.టి. కంపెనీలన్నీ.

లాక్డౌన్ పుణ్యమా అని ఎక్కడివారక్కడే స్థంభించిపోయి ఎంచక్కా 'ఇంటిలో నుంచే పని' చేసుకోవడం ప్రారంభించారు.

లాక్‌డౌన్ ఎత్తేసిన తరువాత మరి కొన్నాళ్లపాటు ఈ 'వర్క్ ఫ్రం హోమే' ఖాయమని గ్రహించిన సాఫ్ట్ వేర్ ఉద్యోగులందరూ తట్టాబుట్టా సర్దుకుని, ఇళ్లు ఖాళీలు చేసి తమతమ స్వస్థలాలకి తరలిపోసాగారు.

పవన్, అతడి భార్య కవిత.. ఇద్దరూ కూడా చెన్నైలో పని చేస్తున్నారు. ఇద్దరికీ 'వర్క్ ఫ్రం హోం' ఆప్షన్ ఉంది. దానితో లలిత పోరు ప్రారంభించింది.

'అంతంత అద్దెలు పోసుకుని అక్కడే ఉండడం దేనికి? హాయిగా ఇల్లు ఖాళీ చేసి ఇక్కడికి వచ్చేయండి. మనదా లంకంత కొంప. ఏ సామాను ఎక్కడ పడేసుకున్నా అడిగేవారుండరు. ఎంచక్కా నాచేత్తో ఇంత వండి పెడతాను. మీ పని మీరు చేసుకోవచ్చును." అంటూ కొడుకుని ఊదరగొట్టింది లలిత.

అప్పటికే చిన్నకొడుకు గగన్ ఇల్లు చేరాడు. అనుకోకుండా అతడు జనతా కర్ఫ్యూ ముందురోజే ఇంటికి వచ్చాడు. ఆ తరువాత లాక్‌డౌన్ పెట్టేయడంతో అతడు గత కొన్ని రోజులుగా ఇంటినుంచే పనిచేస్తూ ఇంటిపట్టునే ఉన్నాడు.

తల్లి అంతలా శతపోరుతూంటే పవన్‌కి కూడా ఇంటికి వచ్చేయబుద్ధయ్యింది. సామాన్లన్నీ ట్రాన్స్ పోర్ట్ లో వేసేసి, ఆఫీస్ లాప్‌టాప్‌లు తీసుకుని కార్లో వచ్చేశారు వాళ్లు.

దాదాపు ఏడాది తరువాత పెద్దకొడుకుని-కోడల్ని చూసిన ఆనందంతో ఉబ్బితబ్బిబ్బయ్యింది లలిత.

వాళ్లకి ఇష్టమైనవన్నీ చేసి పెట్టడంలో తలమునకలైపోయి, కిందామీదా పడింది.

కొన్నాళ్లు బాగానే గడిచాయి.

రచి పని

కె.కె.భాగ్యశ్రీ

రాత్రానూ.. ఇంటి వాతావరణం మారిపోయింది. ఇదివరకంటే గగన్ ఒక్కడే కాబట్టి ఓ గదిలో కూర్చుని పని చేసుకునే వాడు.

ఇప్పుడు ఒకళ్లకి ఇద్దరు వచ్చి చేరారు. ఎవళ్ల గదిలో వాళ్లు పని చేసుకోవడం వరకు బాగానే ఉంది. కాని, తరుచు మీటింగ్‌లు, కాల్స్‌తో బిజీగా

ఉండే పవన్ ఏమాత్రం చిన్న శబ్దం అయినా తల్లితండ్రుల మీద విరుచుకు పడడం మొద లెట్టాడు.

ఇల్లన్న తరువాత కుక్కర్ విజిల్ వేయడాలు, మిక్సీ బర్రుమనడాలు, ఇంట్లోని మనుషులు 'చిర్రు-బుర్రు' లాడడాలు ఇవన్ని సహజమే కదా!

లలిత- మంగపతి లది మార్జాల దాంపత్యం. ప్రతిక్షణం కీచులాడుకోకపోతే వారికి దినం గడవదు.

ఈ మధ్య ఏదో విషయంలో ఇద్దరికీ భేదాభిప్రాయం వచ్చి పెద్ద గొంతుతో వాదులాడుకున్నారు. అదే సమయానికి టీం మెంబర్స్‌తో ముఖ్యమైన సమావేశంలో ఉన్న పవన్‌ని వాళ్ల పి.ఎల్. అడిగాడు..." ఏమిటి పవన్... ఆ డిస్టబెన్సూ... వీధిలో ఏదైనా కొట్లాటా?' అని.

పవన్‌కి ఏం చెప్పాలో తెలియక ' అయ్యుండొచ్చు ..." అని దాటవేసి, బయటకి వచ్చి తల్లిదండ్రులని ముక్క చీవాట్లు పెట్టాడు.

"ఇన్నేళ్లైంది... ఇంకా మీరు దెబ్బలాడుకోవడం మానలేదేంటి నాన్నా? మా పి .ఎల్. అలా అడుగుతూంటే ఎంత అవమానంగా అనిపించిందో తెలుసా!?" అన్నాడు మంగపతితో.

"అలా గడ్డిపెట్టు. నేను కాబట్టి ఈ మనిషితో ఇన్నేళ్లు వేగుతున్నాను. ఇంకొకతైతే ఎప్పుడో ఉద్వాసన చెప్పేసి పారిపోయుండేది."

జిర్రున ముక్కు చీదింది లలిత.

"చాల్లే ఆపమ్మా... భార్యాభర్తలన్నాక కలిసుండక తప్పదు . అలాంటప్పుడు ఇద్దరూ అడ్జస్ట్ అయి బతకాలి. ఒకవేళ ఆయన కోపంలో ఏమన్నా అన్నారే అనుకో... నువ్వన్నా కాస్త తగ్గితే తప్పులేదు కదా!!?" అంటూ తల్లిని సున్నితంగా మందలించాడు.

ఈ వయసులో కొడుకు చేత సుద్దులు చెప్పించుకోవలసి వచ్చినందుకు సిగ్గుతో చితికిపోయింది లలిత.

"గుడ్డొచ్చి పిల్లని వెక్కిరించిందట... అలా ఉంది వీడి వాలకం"అని మనసులోనే వాపోయింది.

ఇదంతా ఒకెత్తు...వీళ్లింటికొచ్చాక లలిత మీద పడిన అదనపు పనిభారం ఒకెత్తు. తన చేత్తో పిల్లలకి కమ్మగా వండి పెట్టచ్చునని ఎంతగానో మురిసిన లలిత, అది ఆచరణలో అంత సులభం కాదని అర్థమైడీలా పడిపోయింది.

పవన్-కవితల ఆహారపు అలవాట్లు వేరు. వీళ్ల ఆహారపు అలవాట్లు వేరు. అసలే గగన్ వచ్చాక వంట విషయంలో కొంత అసౌకర్యానికి గురైన లలిత పెద్దకొడుకొచ్చాక మరీ అయోమయంలో పడింది.

గగన్‌కి ఇది కావాలి... అది కావాలి అన్న గొంతెమ్మ కోరికలేమీ ఉండవు. ఏది పెడితే అది తింటాడు. కాకపోతే ఎప్పుడు తింటాడో... ఎప్పుడు తినడో చెప్పలేము. అతడికీ 'ఇంటినుంచి పని' చేసే సౌలభ్యం ఉన్నా అప్పుడప్పుడు వర్క్ చేసుకోవడం కోసం అదే ఊళ్లో ఉంటున్న టీం మేట్ ఇంటికి వెళిపోతూ ఉంటాడు.

ఒక్కోపూట లలిత వంట అంతా పూర్తి చేసుకు కూర్చున్నాక 'ఈ పూట ఆఫీస్ వర్క్ ఎక్కువగా ఉంది. నేను రావడానికి లేటవుతుంది... కాబట్టి నాకు వండొద్దు.' అంటూ మెసేజ్ పెడతాడు. దానితో వండిన వంటంతా ఏం చేసుకోవాలో తెలియక, కరోనా కాలం కాబట్టి ఎవరూ పట్టుకెళ్లకా లలిత నానా అవస్థా పడేది.

ఇదొక రకమైతే పవన్ వాళ్ల సంగతి వేరేరకం. లలితకి- మంగపతికి కూడా ఉదయాన్నే అల్పాహారం చేయడం అస్సలు అలవాటులేదు. పూజాదికాలు పూర్తిచేసుకుని, ఎంచక్కా రాగిజావచేసుకుని, అందులో కాస్త మజ్జిగ, నిమ్మరసం కలిపి తలా ఓ రెండు గ్లాసులు పుచ్చుకునే వారు. గగన్‌కి బారెడు పొద్దెక్కాక లేచే అలవాటు కారణంగా అతడూ వీరితో పాటే జావతాగేసి పన్నెండిటికల్లా భోజనం చేసేసే వాడు.

కాని,పవన్‌కి, కవితకి ఉదయాన్నే దండిగా టిఫిన్ పడాలి. దానితో లలితకి చచ్చినట్లు టిఫిన్ తయారు చేయాల్సిన పని పడింది. కవిత పాపం... మంచి కోడలే!

"మీరు చేయలేకపోతే ఇబ్బంది పడకండత్తయ్యా. నేను చిటికలో స్నానం చేసొచ్చి క్షణాల మీద టిఫిన్ రెడీ చేస్తాను" అంటూ అభయమిచ్చేది.

మొదట్లో అలాగే కామోసు అనుకుంది లలిత. కాని, కవితకి విపరీతమైన ఒ.సి.డి. కడిగిందే కడిగి, తుడిచిందే తుడిచి ఇలా చాలా సేపు శుభ్రత- పరిశుభ్రత అన్న కాన్సెప్ట్ మీద తన సమయమంతా వెచ్చించేది. ఆ తరువాత తన చేతులకి ఏమన్నా మలినాలు మిగిలిపోయాయేమోనన్న సందేహంతో వాటిని కడుగుతూ కాలాన్ని, కాలం కన్నా విలువైన నీళ్లు వృథా చేసేది. ఆమె బాత్ రూం లోనుంచి బయట పడేసరికే పదిన్నర అయ్యేది.

ఈ లోపు పవన్ ఆకలి కేకలు వేసేవాడు.

"అమ్మా... కవిత వచ్చేసరికి నేను ఆకలితో పోయేలాగున్నా... అక్కడెలాగూ తప్పదు. కనీసం నీ దగ్గరున్నన్నినాళ్లైనా కమ్మగా చేసి పెట్టమ్మా."అంటూ గారాలు పోయేవాడు.

కన్నకడుపు... కడుపు నింపమని అలా ఆర్తిగా అడుగుతూ ఉంటే లలిత లోని మాతృహృదయం తల్లడిల్లిపోయింది. చెంగు బిగించి కొడుకు అడిగిన వన్నీ ఆరారా చేసి, కొసరికొసరి తినిపించడం మొద లెట్టింది. ఈ ప్రక్రియ వలన పవన్ సంతోషపడినా, కవిత మాత్రం మండిపడింది. అక్కడు న్నప్పుడు చచ్చినట్లుగా తానెప్పుడు ఏ రకంగా వండినా, నోరు మూసుకుని తినే భర్త ఇక్కడకొచ్చేసరికి తనని తీసిపారేస్తూ ఉండేసరికి ఆమె తట్టుకోలేక పోయింది.

తన భార్య స్థానాన్ని చిన్నబుచ్చి, తల్లికి పెద్దపీట వేసినట్లుగా ఫీలైంది. ఫలితం మూసిన తలుపుల

చాటున పవన్‌కి 'బ్రెయిన్ వాష్' కార్యక్రమం నిరాటం కంగా జరిగేది.

ఆ సంగతి పక్కనపెడితే. ఉదయాన్నే జావ తప్ప ఇంకేదీ తినే అలవాటులేని లలిత చాలా ఇబ్బంది పడేది. ఆ సమయంలో ఇన్ని రకాలు చేసే వీలు లేక పోవడంతో వాళ్ల కోసం చేసిన టిఫినే ఓ ముద్ద తినడం అలవాటుచేసుకున్నారు లలిత మంగపతులు.

మంగపతైతే హాయిగా టిఫిన్ చేసేసి అది అరిగి పోయేవరకు ఓ కునుకు తీసి లేచేవాడు. లలితకి మాత్రం ఆ అవకాశం దొరకలేదు. కడుపులో అల్పా హారం పడగానే కళ్లమీదకి మత్తు ముంచు కొచ్చేది. అలా జోగుకుంటూనే మిగతా శాకపాకాలు తయారు చేసుకునేది.

ఇబ్బడిముబ్బడిగా పెరిగిన ఇంటిచాకిరీ చేయడం లలితకు తలకు మించిన భారమైంది. కరోనా కార ణంగా పని మానిపించేసిన పనమ్మాయిని బతిమి లాడి, మరో ఐదువందల జీతం ఎక్కువచేసి మళ్లీ పనిలో పెట్టుకుంది.

'ఏమిటో... ఒక తల్లిగా తానిలా భావించడం తనకి తగదేమో గాని, ఎక్కడి వారక్కడ ఉంటేనే సుఖం లాగా ఉంది.' అని ఒకటే వగచేది.

మధ్యలో ఆటవిడుపుకోసం కవిత వాళ్ల పుట్టింటికి వెళ్లినా అక్కడ నెట్ సిగ్నల్ సరిగ్గా రావడంలేదంటూ... గోడక్కొట్టిన బంతుల్లా మళ్లీ ఇంటికొచ్చి పడేవారు.

'చేసుకున్నవారికి చేసుకున్నంత మహదేవా!' అనేవాడు మంగపతి.

* * *

"అమ్మా త్వరలో మేము మళ్లీ చెన్నై వెళ్లిపోవాల్సి రావచ్చునేమో!" ఆరోజు ఉదయాన్నే పేపర్లో వార్తలు చదువుతూ అన్నాడు పవన్.

"అదేంటిరా? ఇప్పట్లో ఆఫీసులు తెరవరని, వర్క్ ఫ్రమ్ హోం మరికొన్నాళ్ల పాటు కొనసాగుతుందని మొన్నేగా అన్నావు." బోలెడు ఆశ్చర్యపోయింది లలిత.

"అవును. ఇప్పటికీ అదే అంటున్నా. నాకైతే ఆ ఆప్షన్ కంటిన్యూ అవుతుంది గాని, కవిత మాత్రం ఆఫీసుకి వెళ్లాల్సి వస్తుంది. కరోనాకి వాక్సిన్ వచ్చింది కదా! రికవరీ రేటు పెరిగింది. జనాల్లో కరోనా అంటే భయం కూడా పోయింది. దానితో కొన్ని ఆఫీసులు తెరుచుకోనున్నాయి." వార్తాపత్రికలోని వార్తను యథాతథంగా చెప్పాడు పవన్.

నిజం చెప్పద్దూ... ఆనందంతో లలితకి ఎగిరి గంతేయాలనిపించింది. పిల్లలు తనకి దూరంగా వెళతారన్న బాధని, తనకి గాడిద చాకిరీ నుంచి విముక్తి లభించనుందన్న సంతోషం అధిగమించింది.

బయటకు మాత్రం "ఏమిటోరా? మీరు వెళ్లి పోతారంటే ఏదో దిగులుగా ఉంది." అంది.

తల్లి మాటల్లోని దిగులు కంఠంలో కనబడక పోయేసరికి అనుమానంగా చూశాడు పవన్. దొరికి పోయిన దొంగలా చూపులు మరల్చుకుంది లలిత.

"మళ్లీ సంసారం పునఃప్రతిష్ట చేయాలి కాబట్టి, మీకు కావలసినవన్నీ ఏర్పాటుచేస్తాను." అంది ఏదో అపరాధభావన మదినిండగా.

పవన్ అద్దెఇంటి కోసం ఆన్‌లైన్‌లో వేట మొద లెట్టాడు. నచ్చిన ఇల్లు దొరకగానే అడ్వాన్స్ కూడా ఇచ్చేశాడు. ఇక నేడో రేపో... సామాన్లు ట్రాన్స్ పోర్ట్ ద్వారా తరలిద్దామనుకుంటున్నాడు.

ఓ పక్క వారికి కావలసినవన్నీ సర్దిపెడుతూన్న లలిత తనకి పూర్వవైభవం రానున్నట్లుగా ఊహించు కుంటూ మనసులోనే మురిసిపోతోంది. గతంలోలా తను తన స్నేహితులతో కలిసి సినిమాలకీ, షికార్లకీ తిరుగుతున్నట్లు, సంబరంతో కిట్టీపార్టీలు చేసుకుంటు న్నట్లూ ఒకటే కలలు.

మంగపతికి మాత్రం ఆవాహనా...విసర్జనా లేదు. అతడు ఏదైనా తనకొకటే అన్నట్లు తటస్తంగా బతికేస్తాడు.

* * *

"అమ్మా... అమ్మా..." ఆరోజు ఉదయం నిద్ర లేస్తూనే పవన్ గావుకేకలు పెట్టసాగాడు.

"ఏమైందిరా పవన్... ఏమిటా పెడబొబ్బలు పెట్టడం?" గుండెలదిరిన మంగపతి విసుక్కున్నాడు.

"అమ్మ ఇక దిగులు పెట్టుకోనక్కరలేదు నాన్నా... మరి కొన్నాళ్లపాటు నేనిక్కడ నుంచి కదలనక్కరలేదు." ఆనందంగా చెప్పాడు పవన్.

"అదేంటిరా? మొన్ననేగా కోడలికి ఆఫీసు తెరిచేస్తారు... వెళ్లిపోవాలి అన్నావు. ఇల్లు కూడా తీసేసుకున్నావు?" కొడుకు సంరంభానికి బిక్కచచ్చి పోయిన లలిత నీరసంగా అడిగింది.

"అన్నీ నిజమేనమ్మా. కాని, కరోనా సెకెండ్ వేవ్ స్టార్ట్ అయ్యింది కదా! ఈ దశలో మొదటికన్నా వేగంగా కరోనా వ్యాప్తి చెందుతోందట. అన్నిచోట్లా మళ్లీ పాక్షి కంగా లాక్‌డౌన్ పెట్టే ఆలోచన కూడా ఉందట... కవిత ఆఫీసు వాళ్లు మెయిల్ పెట్టారు... మరి కొన్నాళ్ల పాటు ఆఫీసు తెరచే ఉద్దేశ్యమేలేదట. ఎంచక్కా ఇక్కడే హ్యాపీగా ఉండచ్చు." పవన్ చిన్నపిల్లాడిలా కేరింతలు కొట్టాడు.

"మరి ఇంటికి అడ్వాన్స్ కూడా ఇచ్చేశావు కదరా!" మంగపతి అయోమ యంగా అన్నాడు.

"అడ్వాన్స్ ఎక్కడికీ పోదు నాన్నా... ఈ కరోనా కాలంలో అద్దెలకి వచ్చే వాళ్లు ఎవరున్నారు? ఎప్పటి కైనా అందులో దిగాల్సింది నేనే.

మరి కొన్నాళ్లు ఇక్కడుంటానంటే అమ్మకి మాత్రం ఆనందంకాదూ!" గోముగా తల్లివైపు చూశాడు పవన్.

లలితకి కొడుకు చెప్పేదేమీ చెవులకెక్కడం లేదు. కళ్లు బైర్లు కమ్ముతూ ఉండగా అలా చూస్తూండి పోయింది. ★

"అన్నీ నిజమేనమ్మా. కాని, కరోనా సెకెండ్ వేవ్ స్టార్ట్ అయ్యింది కదా! ఈ దశలో మొదటికన్నా వేగంగా కరోనా వ్యాప్తి చెందుతోందట. అన్నిచోట్లా మళ్లీ పాక్షి కంగా లాక్‌డౌన్ పెట్టే ఆలోచన కూడా ఉందట... కవిత ఆఫీసు వాళ్లు మెయిల్ పెట్టారు... మరి కొన్నాళ్ల పాటు ఆఫీసు తెరచే ఉద్దేశ్యమేలేదట. ఎంచక్కా ఇక్కడే హ్యాపీగా ఉండచ్చు."
పవన్ చిన్నపిల్లాడిలా కేరింతలు కొట్టాడు.
"మరి ఇంటికి అడ్వాన్స్ కూడా ఇచ్చేశావు కదరా!" మంగపతి అయోమ యంగా అన్నాడు.



సమష్టి కృషితో వికసిత భారత్

ప్రపంచలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం, ఐదవ ఆర్థిక వ్యవస్థ భారత్ ప్రగతి పథంలో శరవేగంగా దూసుకెళుతోంది. వికాస భారత్ కల 2047నాటికి సాకారం కావాలని, అందుకు సంకల్పించుకోవాలని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ రెండేళ్ల కిందట ఎర్రకోట బురుజుల నుంచి పిలుపునిచ్చారు. రాష్ట్రాలు అభివృద్ధి చెందితేనే భారతదేశం కూడా అభివృద్ధి చెందుతుందని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో '2047 నాటికి వికసిత భారతం- భారత జట్టు పాత్ర' అనే అంశం ప్రధానంగా మే 27న నీతి ఆయోగ్ పాలకమండలి 8వ సమావేశం నిర్వహించింది.

రాష్ట్రాల సర్వతోముఖాభివృద్ధితోనే వికసిత భారతం సంకల్పం సిద్ధిస్తుంది. పోటీతత్వంతో సమాఖ్యవాదంతో రాష్ట్రాలు ప్రగతి సాధించినప్పుడే ఈ సంకల్పం నెరవేరగలదని ప్రధాని నరేంద్ర మోదీ పలు వేదికలపై పదేపదే స్పష్టం చేస్తుంటారు. నీతి ఆయోగ్ నేతృత్వంలో ఆకాంక్షాత్మక జిల్లాలు, సమితుల కార్యక్రమాలు విజయం సాధించడం ఆయన పిలుపునకు దక్కిన అపూర్వ స్పందన. ఆయా రాష్ట్రాల్లోని 500 వెనుకబడిన సమితుల ప్రజానీకం జీవన ప్రమాణాలను సగటు స్థాయికి మెరుగు పరచడం ఈ కార్యక్రమాల లక్ష్యం.

భారత ప్రభుత్వ మేధో నిలయంగా 2015 జనవరి 1న నీతి ఆయోగ్, అదే ఏడాది ఫిబ్రవరి 16న దాని పాలకమండలి ఏర్పాటయ్యాయి. తద్వారా కేంద్రరాష్ట్రాలు విభేదాలను పరిష్కరించుకుంటూ 'భారత జట్టు'గా సమష్టి ప్రగతి, సౌభాగ్యం దిశగా సాగేందుకు వేదికైంది.

ఈ పాలకమండలి ప్రధాని అధ్యక్షతన న్యూ ఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లోని కొత్త సభా మందిరంలో తొలిసారి సమావేశమైంది. 19 రాష్ట్రాలు, ఆరు కేంద్రపాలిత ప్రాంతాల ముఖ్య మంత్రులు, లెఫ్టినెంట్ గవర్నర్లు దానికి హాజరయ్యారు. 'రాష్ట్రాల్లో ఉత్తమ విధానాలు, సమస్యలు, సవాళ్లపై నీతి ఆయోగ్ అధ్యయనం చేస్తుంది. ఆ తర్వాత వాటికి తగినట్లు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేస్తుంది. వికసిత భారతం సంకల్ప సిద్ధి లక్ష్యంగా రాష్ట్ర, జిల్లా స్థాయిలలో సమర్థ జట్లను రూపొందిస్తుంది. వికసిత భారతం అంటే ఏదో ఒక ప్రైవేట్ లేదా స్వల్ప సమూహ స్వప్నం కాదు.140 కోట్ల మంది దేశ పౌరుల ఆకాంక్ష. కాబట్టి ఆ లక్ష్య సాధనకు కేంద్రం, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు జట్టుగా కృషి చేయాలి' అని ప్రధాన మంత్రి మోదీ ఈ సందర్భంగా ఉద్బోధించారు.

జి-20కి భారత్ అధ్యక్షత అంతర్జాతీయ వేదికపై దేశ ప్రతిష్టను ఇనుమడింప జేసింది. ఈ నేపథ్యంలో రాష్ట్రాలు తమ సంస్కృతి, వంటకాలు, ఉత్పత్తులను ప్రపంచ ప్రజానీకానికి చేరువ చేసే అవకాశం లభించింది. ఇది పర్యాటకంతో పాటు వాణిజ్యాభివృద్ధిలో మనకు ఎంతగానో తోడ్పడుతుంది. అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకునేలా ముందుకు రావాలని, ఈ మేరకు కార్యాచరణ రూపొందించుకుని, అమలుచేయాలని ప్రధాని రాష్ట్రాల ముఖ్యమంత్రు లను కోరారు.

ఈ సమావేశంలో ఆయా రాష్ట్రాల ముఖ్య మంత్రులు, లెఫ్టినెంట్ గవర్నర్లు అనేక విధానపరమైన సూచనలు సలహాలు ఇచ్చారు. కేంద్ర-రాష్ట్ర సహకారం అవసరమైన రాష్ట్ర సంబంధిత అంశాల పైనా చర్చించారు. కాగా,11 రాష్ట్రాల ముఖ్య మంత్రులు ఈ సమావేశంలో పాల్గొనలేదని నీతి అయోగ్ ముఖ్య కార్యనిర్వహణాధి కారి (సీఈవో) బి.వి.ఆర్.సుబ్రహ్మణ్యం వెల్లడించారు. ఈ వైఖరి కేంద్ర రాష్ట్రాల మధ్య సంబంధాలు, సుహృద్భావ వాతావరణానికి విఘాతం కలుగుతుందని పేర్కొన్నారు.

ప్రధాని రాష్ట్రాలతో చర్చించిన అంశాలు:

చిన్న, సన్నకారు రైతుల శ్రేయస్సు దిశగా కేంద్ర-రాష్ట్రాల సంయుక్త సహకారంతో 'శ్రీ' పథకర పేరిట చిరుధాన్యాల సాగు, మార్కెటింగ్‌ను ప్రోత్సహించడం. జల సంరక్షణలో భాగంగా చెరువుల నిర్మాణం చేపట్టడం. ఈ 'అమృత సరోవర్' పథకం కింద 50 వేలకుపైగా సరోవరాల నిర్మాణం చేపట్టారు. గతిశక్తి పోర్టల్‌లోని 1,600 రకాల సమాచార నిధిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా మౌలిక సదుపాయాలు, రవాణా రంగాల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం. దేశంలో పర్యాటక సామర్థ్యం పెంచేందుకు 'ఎంఎస్ఎంఇ' రంగానికి మద్దతు. భిన్నత్వంలో ఏకత్వం దృక్పథంతో ప్రజలకు నైపుణ్య కల్పన ప్రాధాన్యం విశదీకరణ. దేశంలో 2025 నాటికి క్షయవ్యాధి నిర్మూలన లక్ష్య సాధనకు కృషి.

వికసిత భారతం కోసం సానుకూలాంశాలు:

- ప్రపంచ శ్రామిక జనాభాలో భారతదేశం వాటా 20 శాతం.
- డిజిటల్ భారతం కింద దేశంలో డిజిటలీకరణ శరవేగంతో పురోగమించింది. తద్వారా ఇతరత్రా విధులు పారదర్శకతతో సజావుగా సాగే వేగం కూడా పెరిగింది.
- దాదాపు లక్ష అంకుర సంస్థలతో ప్రపంచంలో మూడో అతిపెద్ద అంకుర పర్యావరణ వ్యవస్థగా ఎదిగిన భారతదేశం.

కాగా, వివిధ రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్య దర్శులతో ఈ ఏడాది జనవరిలో రెండో సదస్సులో, పాలకమండలి సమావేశంలో చర్చించిన ప్రధానాంశాలతో బృహత్ ప్రణాళికను సిద్ధం చేశారు. ఇందులో 'ఎం.ఎస్ఎం'లు మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు నిబంధనల సడలింపు, మహిళా సాధికారత, నైపుణ్యాభివృద్ధి, ఆరోగ్యం - పౌష్టికతలపై ప్రధానంగా దృష్టిపారిస్తూ "వికసిత భారతం 2047 కూడా ఈ ప్రణాళికకు జోడించారు.

'న్యూ ఇండియా సమాచార్' నుంచి

వైఫల్యాల నుంచి పారా

వచ్చే ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వాన్ని గద్దెదింపాలన్న లక్ష్యంతో దేశంలోని 17 విపక్షాలు వ్యూహ, ప్రతివ్యూహాలు రచిస్తున్నాయి. తాజాగా బిహార్ రాజధాని పట్నాలో సమావేశమై ఇదే విషయాన్ని చర్చించాయి. బెంగళూరు ఈ నెల 12, 13 తేదీల్లో మరొక సమావేశం నిర్వహించాలని భావించాయి. అయితే మహారాష్ట్ర తాజా పరిణామాలు విపక్షాలను కోలుకోలేని దెబ్బకొట్టాయి. విపక్షాలకు పెద్దన్నగా భావిస్తున్న ఎన్సీపీ అధినేత శరద్ పవార్‌పై తన సోదరుడి కుమారుడు అజిత్ పవార్ తిరుగుబాటు చేశారు. అంతేకాదు, ఆయన బీజేపీ, ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని ప్రభుత్వంలో చేరి ఏకంగా డిప్యూటీ సీఎంగా ప్రమాణం కూడా చేశారు. ఈ పరిణామాలతో విపక్షాలకు ఏం చేయాలో తోచడం లేదు. అందుకే బెంగళూరు సమావేశం వాయిదా పడింది.

లక్నోలో గతంలో సమావేశమైన ఇవే పార్టీలు తమ తర్వాతి సమావేశాన్ని సిమ్లాలో నిర్వహించాలను కున్నప్పటికీ, బెంగళూరుకు మార్చాలని నిర్ణయించడం వెనుక అక్కడ ఇటీవలి ఎన్నికల్లో బీజేపీని ఓడించి, కాంగ్రెస్ గద్దెనెక్కడంతో అక్కడి నుంచే శంఖారావం చేయాలన్న ఉద్దేశమని వేరే చెప్పాల్సిన అవసరం లేదు. కానీ బెంగళూరు సమావేశం ఎప్పుడు జరుగుతుందో ప్రస్తుతం స్పష్టంగా చెప్పలేని పరిస్థితిలో విపక్షాలు ఉన్నాయని చెప్పాలి. ఆ విషయం కాసేపు పక్కనపెడితే.. బెంగళూరులో సీఎం సిద్ధరామయ్య పదవీ స్వీకారానికి రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ, మహబూబా ముఫ్తీ, నితీష్ కుమార్ తప్ప మిగిలిన విపక్ష నేతలు హాజరుకాలేదన్న సత్యాన్ని గుర్తించాలి. విచిత్రమేమంటే నేషనలిస్ట్ పార్టీ అధినేత శరద్‌పవార్ పట్నా సమావేశం తర్వాత మాట్లాడుతూ ఉమ్మడి పౌరసత్వ బిల్లుపై ఇంకా తమ పార్టీ ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని చెబుతూనే, ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలని డిమాండ్ చేయడం కొసమెరుపు. సమావేశం తర్వాత ఆమ్ ఆద్మీ పార్టీ విపక్షాలు నిర్వహించిన విలేకర్ల సమావేశంలో పాల్గొనలేదు. ప్రస్తుతం ఈ పార్టీ పంజాబ్, ఢిల్లీల్లో అధికారంలో ఉంది. ఈ రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్-ఆమ్ ఆద్మీ పార్టీలు బద్ధశత్రువులు. ఢిల్లీ ప్రభుత్వం విషయంలో కేంద్రం జారీచేసిన ఆర్డినెన్స్‌పై ఆప్, కాంగ్రెస్‌ల మధ్య ఏకాభిప్రాయం లేదు. కాంగ్రెస్ ఈ ఆర్డినెన్స్ విషయంలో మౌనం పాటిస్తోంది. అతి ముఖ్యమైన ఈ సమస్యపై కాంగ్రెస్ తమతో కలిసి రావడంలేదని సమావేశం తర్వాత ఆప్ ముఖ్య మంత్రులు కేజ్రీవాల్, భగవంత్‌సింగ్‌మాన్‌లు ఘాటుగా విమర్శించడంతో పాటు, ఇట్లా అయితే కూటమి కోసం భవిష్యత్తు సమావేశాల్లో పాల్గొన బోమని హెచ్చ రించడం గమనార్హం. దీనికితోడు వివిధ రాష్ట్రాల ప్రాంతీయ పార్టీల ముఖ్యమంత్రులు మరో కూటమి కోసం ప్రయత్నిస్తుండటం విశేషం.

బలమైన నాయకుడు ఏడీ?

శక్తిమంతమైన నరేంద్రమోదీని ఎదుర్కొనే సామర్థ్యం తమలో ఎవరికీ లేదన్న సంగతి విపక్ష నేతలకు బాగా తెలుసు. అట్లాగని చేతులు ముడుచుకొని కూర్చోలేరు. ఏదో ఒకటి చెయ్యాలి. ఏమీ చేయలేరు. ఇదీ వారి దుస్థితి. అవి గుర్తించని లేదా గుర్తించినా ఏమీ చేయలేని దుస్థితికి ప్రధాన కారణం ఉమ్మడిగా బలమైన సైద్ధాంతిక నేపథ్యం లేకపోవడం. సీట్లు, ఓట్ల లెక్కలు తాత్కాలికంగానే పని చేస్తాయి. వీటివల్ల వచ్చే విజయం లేదా పరాజయం సుస్థిరంగా ఉండవు. బలమైన సైద్ధాంతిక పునాది ఉన్న బీజేపీ ప్రజల్లోకి తన ఉద్దేశాలను గట్టిగా తీసుకెళ్లగలిగింది. ఇందుకోసం సుదీర్ఘకాలంగా వేచిచూస్తూనే సాధించిన ప్రతి విజయాన్ని సుస్థిరం చేసుకోగలిగింది. అదే విపక్షాలు ఎన్నికల సమయంలో తాత్కాలిక సర్దుబాట్లకే పరిమిత మయ్యాయి తప్ప, బీజేపీకి బలమైన సైద్ధాంతిక పోటీని ఇవ్వలేకపోతున్నాయి. కారణం వారసత్వ రాజకీయాలు, స్వార్థం, పీకల్లోతు అవినీతిలో కూరుకుపోతుండటం. మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ పశ్చిమ బెంగాల్‌లో తీవ్రస్థాయి హింసాత్మక రాజకీయాలకు పాల్పడుతున్నా, అక్కడ గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 77 స్థానాలు సాధించడం సామాన్య విషయం కాదు. సైద్ధాంతిక నిబద్ధత కలిగిన వామపక్షాలు తమ సిద్ధాంతాలను మారుతున్న పరిస్థితులకు అనుకూలంగా మార్చుకోకపోవడం వాటి బలహీనత. ఇదే వాటిని ప్రస్తుతం తమ ఉనికి కోసం పోరాడాల్సిన దుస్థితికి దిగజార్చింది. గత మార్చిలో పరువునష్టం కేసులో రాహుల్‌గాంధీని కోర్టు దోషిగా పేర్కొనడం, ఆయన పార్లమెంట్ సభ్యత్వం కోల్పోయిన నేపథ్యంలో తమ మధ్య జాతీయ స్థాయిలో ఉన్న విభేదాలను పక్కనబెట్టి ఉమ్మడిగా బీజేపీపై పోరాటం చేయాలని ఈ పార్టీలు నిర్ణయించుకున్నాయి. దక్షిణాదిలో కీలక రాష్ట్రమైన కర్ణాటకలో బీజేపీని ఓడించి కాంగ్రెస్ అధికారంలోకి రావడం, వీటి మధ్య ఐక్యతారాగానికి మరింత ఊపిరిపోసింది. ఇప్పటికీ మోదీ పాపులారిటీ ఎంత మాత్రం చెక్కుచెదరకపోవడం, మూడోసారి కూడా ఆయన నేతృత్వంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్న అంచనాలు బలంగా ఉన్న నేపథ్యంలో, తాము ఉమ్మడిగా, నేరుగా బీజేపీని ఢీకొంటే విజయం తథ్యమని ప్రతిపక్షాలు భావిస్తున్నాయి. కలిసి పోటీ చేయడానికి జూన్ 23న పట్నాలో జరిగిన సమావేశంలో ఒక అంగీకారానికి వచ్చామని, బీజేపీపై సైద్ధాంతిక విభేదాలే తమను ఒక్కటి చేశాయని రాహుల్‌గాంధీ చెప్పినా ఇదెంతవరకు సాధ్యమనేది ఇప్పుడే చెప్పడం కష్టం. 'మా మధ్య విభేదాలున్నా యన్నది సత్యమే. అయినప్పటికీ కలిసి పోటీ చేయాలని నిర్ణయించుకున్నాం' అని ఆయన చెప్పడంలోనే ఐక్యత ఎలా ఉండబోతున్నదీ తెలుస్తోంది. నిజం

జమలాపురపు విఠల్‌రావు
సీనియర్ జర్నలిస్ట్

లు నేర్వని విపక్షాలు

చెప్పాలంటే దేశంలో ఇప్పుడు కూటముల కాలం ముగిసిపోయింది. దేశానికి బలమైన నాయకత్వం ఉన్నప్పుడు, కూటములవల్ల ఒరిగేదేమీ ఉండబోదన్నది వర్తమాన రాజకీయాలు చెబుతున్న సత్యం. గతంలో కాంగ్రెస్, బీజేపీలు రెండూ కూటమి ప్రభుత్వాలను ఏర్పాటు చేసినా అవి పెద్దగా విజయవంతమైన దాఖలాలు లేవు. ప్రభుత్వాన్ని సజావుగా నడపడంలో ఈ కూటముల సాఫల్యత చాలా తక్కువ అని చరిత్ర చెబుతున్న సత్యం.

కుప్పకూలిన కాంగ్రెస్ వైభవం

స్వాతంత్ర్యం వచ్చిననాటి నుంచి ఎక్కువకాలం అధికారంలో కొనసాగిన కాంగ్రెస్ పార్టీ క్రమంగా దేశవ్యాప్తంగా బలహీనపడుతూ వచ్చింది. ఫలితంగా 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వాన్ని లొసుగులు, కీచులాటలు, బుజ్జగింపులతో ఎట్లాగో నెట్టుకొచ్చింది. అదే 2014 ఎన్నికలకు వచ్చేసరికి అప్పటి వరకు కాంగ్రెస్‌తో ఉన్న పార్టీలు ఒక్కటొక్కటిగా కూటమి నుంచి తప్పుకోవడం మొదలుపెట్టాయి. నిజానికి 2016లో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న పలు నిర్ణయాలను (జీఎస్టీ వగైరా) విపక్షాలు వ్యతిరేకించడమే కాదు కొన్ని కాంగ్రెస్‌తో కలిసి ముందుకెళ్లడానికి కూడా నిర్ణయించుకున్నప్పటికీ విజయం కాలేదు.

అసలు అప్పట్లో కాంగ్రెస్ నాయకత్వ వైఫల్యానికి ప్రధానంగా కొన్ని కారణాలను పేర్కొనవచ్చు. కాంగ్రెస్ తమపై పెత్తనం చెలాయిస్తున్నదని సి.పి.ఎం సహా చిన్న పార్టీలు భావించడం. కాంగ్రెస్ అధికారం కేవలం ఏడు రాష్ట్రాలకే పరిమితం కావడంతో, దానికి నేతృత్వం వహించే సామర్థ్యం లోపించిందన్న అభిప్రాయానికి మిగిలిన పక్షాలు రావడం, అప్పట్లో పంజాబ్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, గోవా రాష్ట్రాలకు జరిగిన ఎన్నికల్లో తమ గుర్తింపును కాపాడుకోవడం కోసం కొన్ని పార్టీలు కాంగ్రెస్‌ను దూరంగా పెట్టడం, నోట్ల రద్దుపై విపక్షాల్లో ఏకాభిప్రాయం వ్యక్తంకాకపోవడం ప్రధాన కారణాలుగా చెప్పవచ్చు. ఇక 2019 ఎన్నికలకు వచ్చేసరికి, దేశంలో ప్రాంతీయ పార్టీల ప్రాబల్యం మరింత పెరిగినా, దేశంలో కాంగ్రెస్ పట్ల సెంటిమెంట్ ఇంకా కొనసాగుతున్న నేపథ్యంలో అవి కాంగ్రెస్ నాయకత్వం వైపునకే మొగ్గుచూపక తప్పలేదు. పొసగని సిద్ధాంతాల (అవసరాల) నేపథ్యంలో 'మోదీ హటావో' నినాదంతో ప్రజల్లోకి వెళ్లినా, మోదీ ప్రచారం చేసిన 'కాంగ్రెస్ ముక్త్ భారత్' నినాదం బలంగా పనిచేసి, విపక్షాలను చిత్తుచేసింది. బలమైన సైద్ధాంతిక నేపథ్యంతో కూడిన నినాదం సానుకూల ఫలితాలిస్తుందనడానికి ఈ ఎన్నికలు మరో ఉదాహరణ.

పాత్రులు సాధ్యమా?

ఇప్పుడు బీజేపీని ఉమ్మడిగా ఎదుర్కొనాల్సి వస్తే, రాహుల్ గాంధీ (లేదా మల్లికార్జున ఖర్గే), మమతా బెనర్జీ, శరద్‌పవార్, ఉద్ధవ్ థాక్రే, అరవింద్ కేజ్రీవాల్, ఎం.కె. స్టాలిన్, కె. చంద్రశేఖర్‌రావు, పినరయి విజయన్, అఖిలేష్ యాదవ్, మాయావతి, నితీష్ కుమార్, హేమంత్ సొరేన్, తేజస్వీయాదవ్, నవీన్ పట్నాయక్, వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి.. వీరందరూ ఒక్కతాటి పైకి రావాలి. ఇది జరిగేదేనా? ఒకవేళ జరిగినా కలగూరగంప లెక్కలు తప్ప పటిష్టమైన సైద్ధాంతిక పోటీని ఇవ్వలేవు. అదీకాకుండా వీరిలో తమ ప్రాంతీయ అవసరాలు తప్ప, జాతీయ స్థాయిలో బలమైన నాయకత్వం ఇవ్వగలమన్న విశ్వాసం కలిగించే నాయకుడెవరూ లేరు. ఈ నేపథ్యంలో వీరందరూ కలిసికట్టుగా పోటీచేసే పరిస్థితే ఉత్పన్నం కాదు. వీటిల్లో కొన్ని, ముఖ్యంగా ప్రాంతీయ పార్టీలు.. జాతీయ స్థాయిలో ఏకమైనా, స్థానికంగా కాంగ్రెస్‌తో వీటికి ఉప్పు-నిప్పు సంబంధం! ఉదాహరణకు నవీన్ పట్నాయక్, వై.ఎస్. జగన్మోహన్ రెడ్డిలకు బీజేపీతో వైరం పెట్టుకోవాల్సిన అవసరం లేదు. అఖిలేష్ యాదవ్, మాయావతి ఒకే ఒరలో ఇమడని రెండు కత్తులు. కాంగ్రెస్‌కు, ఆమ్ ఆద్మీ పార్టీకి అసలు



పడటం లేదు. కేసీఆర్‌కు కూడా కాంగ్రెస్ బద్ధశత్రువే. ఇక కాంగ్రెస్-వామపక్షాల విషయానికి వస్తే 1969 నుంచి మరే ఇతర రెండు పార్టీల మధ్య లేనంత సైద్ధాంతిక సాన్నిహిత్యం వీటి మధ్య కొనసాగింది. 1969లో ఇందిరాగాంధీ నేతృత్వంలోని మైనారిటీ ప్రభుత్వం సి.పి.ఐ. ఓట్లతో గట్టెక్కింది. ముఖ్యంగా రష్యాలో ఆమెకు అనుకూల నేతలు ఉండటంతో అప్పట్లో ఇది సాధ్యమైంది. తర్వాత ఈ రెండు పార్టీలు త్రిపుర, పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో కలిసి పోటీ చేశాయి.

రాహుల్‌గాంధీ ప్రవచిస్తున్న రాజకీయ ఆర్థిక సిద్ధాంతం, ఉపయోగిస్తున్న భాష లెఫ్ట్ భావజాలానికి దగ్గరగా ఉండటం గమనార్హం. ఇంత సాన్నిహిత్యం ఉన్నా, కేరళ విషయానికి వస్తే కాంగ్రెస్-లెఫ్ట్‌లు రెండూ పరస్పరం కత్తులు నూరుకుంటాయి. ఈ నేపథ్యంలో లోక్‌సభ ఎన్నికల్లో మోదీని ఓడించడానికి కేరళలో రెండు పార్టీలు కలిసి పోటీచేసే అవకాశమే లేదు. ఒకవేళ ఉన్నదనుకున్నా, కాంగ్రెస్‌కు ఓట్లేయమని ఓటర్లను కమ్యూనిస్టులు అడిగే పరిస్థితే తలెత్తదు. అందువల్ల ప్రతిపక్షాలన్నీ ఒక బలమైన నినాదంతో ప్రజల్లోకి వెళ్లడం మరో పద్ధతి. అయితే సైద్ధాంతిక నిబద్ధతలేని నినాదాలు గతంలో సానుకూల ఫలితాలివ్వలేదు. ఉదాహరణకు 1971లో విపక్షాలు 'ఇంది రా హటావో' అంటూ ఎన్నికల బరిలో దిగితే, ఇందిరాగాంధీ 'గరీబీ హటావో' అంటూ విపక్షాలను చిత్తుచేశారు. అందువల్ల కష్టపడి ఉమ్మడి నినాదంతో ముందుకెళ్లినా అదెంత వరకు ప్రజల్లోకి వెళుతుందన్నది ప్రశ్నార్థకమే. ఎందుకంటే గడచిన ఐదు దశాబ్దాల కాలంలో ఓటర్ల ఆలోచనా సరళిలో విశ్లేషణాత్మక మార్పులు వచ్చాయన్న సంగతి గుర్తుంచుకోవాలి. నరేంద్రమోదీ నేతృత్వంలో భారత ప్రతిష్ట బాగా పెరగడం, అగ్రరాజ్యాలను కూడా తన దారికి తెచ్చుకునే రీతిలో భారత విదేశాంగ విధానం

నిజం చెప్పాలంటే మనదేశంలో 1967లో మొట్టమొదటిసారి విపక్షాల ఐక్యత కోసం ప్రయత్నం జరిగింది. అప్పట్లో దేశాన్ని తీవ్రమైన ఆర్థిక, సామాజిక వెనుకబాటు కుంగదీస్తోంది. 1962 చైనా యుద్ధం, 1965లో పాకిస్తాన్‌తో యుద్ధం దేశాన్ని కుదిపేశాయి. వీటికితోడు దేశం ఎదుర్కొంటున్న క్షామ పరిస్థితులు, అనుభవంలేని ప్రధాని ఇందిరాగాంధీ వంటి నాయకురాలు.. నాడు దేశం ఎదుర్కొన్న ప్రతికూలతలు.

కొనసాగుతుండటం, ప్రపంచం సంక్షోభం అంచున ఉన్నా, జీడీపీ పరంగా దేశం సాధిస్తున్న ప్రగతి ఓటర్ల మనోఫలకంపై స్పష్టమైన ముద్రవేస్తున్నాయి. ఐదు దశాబ్దాల క్రితం ఓటర్ల కంటే నేటి ఓటర్లలో చైతన్యం, అవగాహన ఎక్కువన్న సత్యాన్ని విపక్షాలు గుర్తించాలి.

గతంలోనూ వైఫల్య చరిత్ర

నిజం చెప్పాలంటే మనదేశంలో 1967లో మొట్టమొదటిసారి విపక్షాల ఐక్యత కోసం ప్రయత్నం జరిగింది. అప్పట్లో దేశాన్ని తీవ్రమైన ఆర్థిక, సామాజిక వెనుకబాటు కుంగదీస్తోంది. 1962 చైనా యుద్ధం, 1965లో పాకిస్తాన్‌తో యుద్ధం దేశాన్ని కుదిపేశాయి. వీటికితోడు దేశం ఎదుర్కొంటున్న క్షామ పరిస్థితులు, అనుభవంలేని ప్రధాని ఇందిరాగాంధీ వంటి నాయకురాలు.. నాడు దేశం ఎదుర్కొన్న ప్రతికూలతలు. ఇందిరాగాంధీకి స్వల్ప మెజారిటీ వచ్చినప్పటికీ, చాలా రాష్ట్రాల్లో ప్రతిపక్షాలు విజయం సాధించడంతో అవి కాంగ్రెస్‌ను పక్కన పెట్టేయాలన్న ఒకే ఒక లక్ష్యంతో 'సంయుక్త విధాయక్ దళ్' (ఎస్.వి.డి- యునైటెడ్ లెజిస్లేటివ్ పార్టీ)గా ఏర్పడ్డాయి. ఆవిధంగా అవి వివిధ రాష్ట్రాల్లో ప్రభుత్వాలను ఏర్పాటు చేసినా అవి ఎక్కువకాలం మనుగడ సాగించలేదు. ఎవరో ఒకరిని పదవిలోకి రాకుండా అడ్డుకోవాలన్న ఏకైక 'సంకుచిత' ఉద్దేశంతో ఏర్పడే కూటములు నిలవబోవని చెప్పడానికి మనదేశంలో జరిగిన తొలి విఫల ప్రయోగం ఇది! తర్వాత 1971 ఎన్నికల్లో ఇందిరాగాంధీ ప్రభంజనానికి ఇవన్నీ తుడిచి పెట్టుకుపోవడం తర్వాతి సంగతి. ఎమర్జెన్సీ తర్వాత 1977లో జనతా పార్టీ ప్రయోగం ఏవిధంగా విఫలమైందీ తెలిసిందే.

ఇందిరాగాంధీ జైల్లో ఉండగా, అసలు 1967 ప్రయోగం ఎందుకు విఫలమయిందో, లెక్కలు ఎందుకు తప్పాయో విపక్ష నేతలు బాగా చర్చించుకొని, ఉమ్మడి సిద్ధాంతం లేకపోవడంగా తేల్చి, అన్ని పార్టీలు కలిసి జనతాపార్టీ పేరుతో ఏర్పడి ఒకే సిద్ధాంతాన్ని రూపకల్పన చేసి ప్రజల్లోకి వెళ్లి విజయం సాధించాయి. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత షరామామూలే అయ్యింది. ఎవరి స్వార్థం వారిది.. ఎవరి లెక్కలు వారివి.. కొట్లాటలు ముదిరి రెండేళ్లకే ప్రభుత్వం కుప్పకూలింది. ఇక 1989-2014 వరకు భారత్ సంకీర్ణ శకాన్ని చూసింది. 1991-96 మధ్యకాలంలో పీవీ నరసింహారావు నేతృత్వంలోని మైనారిటీ కాంగ్రెస్ ప్రభుత్వానికి కొద్ది సీట్లు మాత్రమే తక్కువ. బయటి పార్టీల మద్దతుతో ఐదేళ్లు పాలన సాగించారు. మిగిలినవన్నీ బహుళ పార్టీల కూటములే. వీటిల్లో వీపీ సింగ్, చంద్రశేఖర్ ప్రభుత్వాలు రెండేళ్ల కంటే తక్కువకాలం అధికారంలో ఉన్నాయి. తర్వాత ఏర్పడిన రెండు పెద్ద కూటములు చెప్పాలంటే ఎన్.డి.ఎ., యు.పి.ఎ. వీటిలో యు.పి.ఎ. కూటమి 16 సంవత్సరాలు పాలించింది.

మరి ఇప్పటి రాజకీయాలను పరిశీలిస్తే ఇవి 1996-2014 మాదిరివి కావు. ఒకవేళ విపక్షాలన్నీ కలిసి ఉమ్మడిగా 'మోదీ హటావో' అని పిలుపునిస్తే 'భారత్‌ను విశ్వగురువును చేద్దాం' అంటూ మోదీ ప్రజల్లోకి వెళతారు మరి! సృజనాత్మక రాజకీయాలు నెరపడంలో ఆయన సిద్ధహస్తుడు! అందువల్ల మోదీని ఎదుర్కొనాలంటే విపక్షాలకు ముందుగా కావలసింది, సమర్థవంతమైన నాయకుడు, ఒకే భావన, ఒకే సిద్ధాంతం. ఇది సాధ్యం కాకపోతే రాష్ట్రాల స్థాయిలో ప్రాంతీయ అవసరాలను బట్టి కూటములుగా ఏర్పడితే బీజేపీ సంఖ్యాబలాన్ని కొంతమేర పరిమితం చేయవచ్చునేమో కానీ అంతకు మించి ఏమీ చేయలేవు. 'మహా ఘట్‌బంధన్' చెప్పుకోవడానికి గంభీరంగా ఉండి విజయ సాధనకు ఉపయోగపడని బలహీన అస్త్రం మాత్రమే. ఇటువంటి ప్రయోగాలు తిరిగి మోదీకే అనుకూలంగా మారడం తథ్యం.★



దక్షిణాన వ్యాఖ్యాన బ్రహ్మ

'తెలుగు వ్యాకరణాలపై సంస్కృత ప్రాకృత వ్యాకరణాల ప్రభావం.' ఇదీ ఆచార్య బేతవోలు రామబ్రహ్మం సిద్ధాంత వ్యాస గ్రంథం. 'విద్యాబోధన మాతృభాషలో ఉంటేనే అన్ని విధాలా ఉత్తమ ఫలితాలు.' ఇదీ ప్రధాన ప్రసార మాధ్యమంలో ఆయన కొనసాగించిన మాటా మంతీ. ప్రాచీన, మధ్య యుగ, ఆధునిక సాహితీ రీతుల మీద తనకున్న సాధికారతను చాటి చెప్పే అశేష విశేష రచనలు మరెన్నో. జూన్ పదో తేదీన తన పుట్టినరోజును సారస్వత ఉత్సవంగా సంభావించిన ఆ అవధాన సుధాకరుడిని అదే నెల చివరన ప్రతిష్ఠాత్మక పురస్కారం కోరి మరీ వరించింది–'భాషా సమ్మాన్.' కేంద్ర సాహిత్య అకాడమీ అధ్యక్షుని చేతుల మీదుగా అందే సమున్నత పురస్కృతి. ప్రధాన వేదిక దేశ రాజధాని నగరం. అంతటి ఉత్సవ ఉత్సాహం, 'సభాసంచాలక సార్వభౌమ' బిరుదాంకితుడికి అక్షర కిరీటం. ప్రతీ తెలుగు వ్యక్తినీ పులకితం చేసేవే. బేతవోలు వారు నాలుగు దశాబ్దాలనాడే 'ఓచిన్నమాట' అంటూ ఎంతో పెద్దమాటే రాశారు. అవి ఆయన పర్యవేక్షక గురువు తొలి పలుకులు. ఏమిటీ అంటే – 'ఏది చెప్పినా సహేతుకంగా సాధికారికంగా ఉండాలి. చెప్పదలచింది సూటిగా చెప్పాలి. సున్నితంగా, పొదుపుగా ఉండాలవి. రాశి కన్నా వాసి మిన్న.' వీటన్నింటినీ తు.చ. తప్పక పాటించినందునే భాషా సమ్మాన్ ఆయనను సాదరంగా అక్కున చేర్చుకుందని తెలుగునాట ఏ స్వరమైనా ఇప్పుడు ఢంకా బజాయించి చెప్తుంది.



గోదావరి ప్రాంతన పుట్టి, సంస్కృత కళాశాలలో భాషా ప్రవీణ చేసి, ఆంధ్ర విశ్వకళా పరిషత్తు నుంచి ఎం.ఏ. పోస్టు గ్రాడ్యుయేట్ అయిన బేతవోలు, నాగార్జున విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ అందుకున్నారు. రాజమండ్రి సమీప బొమ్మూరు మూల కేంద్రంగా ఉన్న సాహిత్య పీఠానికి ఆచార్యవర్యులయ్యారు. అటు తర్వాత హైదరాబాద్ సెంట్రల్ వర్సిటీలో ఆచార్య బాధ్యత వహించి ఎంతగా భాషా సేవ చేయాలో అంతగానూ చేశారు. ఎంతైనా, తాను రెండు పదులైనా నిండని వయసులోనే అవధాన భేరి మోగించిన పండిత ప్రకాండులు. ఎన్ని వందలు చేశారో, ఇంకెన్నెన్ని సదస్సులకు పర్యవేక్షకత్వం వహించారో ఒక పట్టాన లెక్కించలేం. సౌందరనందం వంటి కళారూపక ప్రదర్శనల నిర్వహణతో దేశ విదేశీ భాషా ప్రేమికులను మంత్ర ముగ్ధుల్ని చేసిన దీక్షా దక్షత ఆయనది. భాగ్యనగరాన ఆంధ్ర పద్యకవితా సదస్సు బాధ్యత చేపట్టడంతో పాటు, ఊరూరా సందర్శన సాగించిన క్రియాశీలురు. ధార్మిక గురువు లక్ష్మణ యతీంద్రుల వారైతే, పరిశోధనాత్మక విద్యారంగాన మార్గనిర్దేశకులు తన ఆచార్యవర్యులైన తూమాటి దొణప్ప అని కృతజ్ఞతాంజలి సమర్పిస్తుంటారు ఎప్పుడూ. సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించిన కొన్నాళ్ళకే 'శృంగార శ్రీకంఠం', ఆ మరుసటి సంవత్సరమే 'స్వర్ణకమల' రచనం. షోడశీ పేరు విన్నారా? భట్టనారాయణ ప్రణీత వేణీ సంహారానికి తెలుగు వ్యాఖ్యానం చదివారా? ఈ అన్నీ ఆయనకు నలభై ఏళ్లయినా రాకముందటివే.

జంధ్యాల శరత్‌బాబు
సీనియర్ జర్నలిస్ట్

శ్రీమద్రామాయణం, ద్వారకా తిరుమల క్షేత్ర మహాత్మ్యం, శ్రీ దేవీభాగవతం, దత్తాత్రేయ గురు చరితం, ఆంధ్ర మహాభారత శాంతి పర్వ వ్యాఖ్యానం, ఉమాశంకర స్తుతిమాల.... ఇవి ఆయన పుస్తకాల్లో కొన్నే. బంగారుతల్లికి నీరాజనాల సమర్పణ వేళ– జగదేక మోహినీ, సర్వేశుగేహినీ అంటూ ప్రస్తుతించారు. గేహిని అంటే ఇల్లాలు. కెంపైన, భక్తికి ఇంపైన అని ప్రశంసించారు. మనుజాళి హృదయాల తిమిరాలు తొలగించు తల్లిగా అక్షర సమర్పణ జరిపారు. రతనాల, భక్తి జతనాల నీరాజనమని సరి పోల్చారు. అనురాగ, భక్తి కనరాగ; నిండిన, మెండైన; ముత్యాల, భక్తి నృత్యాల... అంటుంటే ఉప్పొంగని భక్త హృదయమంటూ ఉంటుందా? పదాల మధురిమలతో, తన్మయ తత్వంతో రామబ్రహ్మం ఆధ్యాత్మిక అమృతాన్ని ఇంటింటా పంచిపెట్టారు. 'కొత్త గోదావరి' గలగలలు విన్నారు. 'పలుకు చిలుక'ను తాను చూసి, అందరూ చూసేలా చేశారు. ఆధునిక గాథావళి వినిపించారు. వ్యాస గౌతమిని చూపించారు. పీఠికనూ రచించారు. శతకాలు సరేసరి. వాటికి వ్యాఖ్యానాలూ ఆయన కలం నుంచి అలవోకగా జాలువారాయి. వాట న్నింటినీ పేరుపేరునా ప్రస్తావించాలంటే, పెద్ద జాబితా తయారవుతుంది. అందులో అనేకం భక్తి సంబంధితాలే. మురారి అనర్ఘ రాఘవం, శ్రీహర్ష నాగానందం, భవభూతి ఉత్తర రామచరితం, కంకంటివారి ఉత్తర రామాయణం, ఎర్రన హరి వంశం, కొమండూరివారి శ్రీకృష్ణలీలా విలాసం, మరెన్నో. ఒక్కోటీ ఒక్కొక్క సాహితీరత్నం. బేతవోలు ధార్మిక చింతనకు నిలుపుటద్దం పడుతున్న వ్యాఖ్యాన కావ్యాలు అనేకం.

భాషకు భక్తిభావాన్ని రంగరించిన ఆయన అందుకు సామాజిక హిత అభిలాషనీ జోడించారు. భాషా సమ్మాన్ అనేది సంబంధిత భాషాభివృద్ధికి పరిశ్రమించిన పండితులు, సేకర్తలు, వ్యాఖ్యానకర్తలు, అనువాదకులు, సంపాదకులకు ఇచ్చేది. ఆ అన్ని వర్గీకరణల్లోనూ మిన్నగా ఉంటారు బేతవోలు రామబ్రహ్మం. ఎంత పండితులో తెలుగు, సంస్కృత భాషల్లో తాను రచించిన పుస్తకాల పరంపర తేటతెల్లం చేస్తుంది. గతంలోనే అనువాదపరంగా

'సాహిత్య అలకాపురికి

భారతీయ భాషలలో సాహితీవేత్తలకి గుర్తింపుగా కేంద్ర సాహిత్య అకాడెమీ పురస్కారంగా–లక్ష రూపాయల నగదు, ఒక స్మరణిక 1954 నుంచి ఇస్తున్నారు.

(శ్రీ సత్యజిత్ రే ఈ మెమెంటో డిజైన్ చేసారు)

ఆ సాహిత్య అకాడెమీ వారు సాహిత్య భాషా సమ్మాన్ పురస్కారాలు సాహిత్య సృజనతో సాహితీసేవ కావించినవారికి 1996 నుంచి ఇస్తున్నారు.

ఈ పర్యాయం సాహిత్య భాషా సమ్మాన్ పురస్కారానికి నేటి సాహితీవేత్తల్లో మేరు శిఖరం, మహామహోపాధ్యాయ శ్రీ బేతవోలు రామబ్రహ్మం (బేరా) గారిని ఎంపిక చేయటం– అర్హతని గుర్తించిన అర్హత!

శ్రీ బేరా1948లో పశ్చిమ గోదావరి నల్లజర్లలో జన్మించారు. శ్రీ బేరా సంస్కృతాంధ్ర కవితా సంప్రదాయాభిజ్ఞులు. ప్రాచీనతనారాధించారు. ఆధునికతనాదరించారు.

గోదావరీ తరంగాల్లో పురాతనాంధ్రవాణీ చతురాననులైన కవుల్ని దర్శించారు. వీరి పరిణత భావుకత, పద్య నిర్మాణ చతురత ఆంధ్ర విద్వత్కవుల్ని ఆకర్షించింది.

ఆయన వాచికంలో సత్కవుల వాచామాధురి–
ఆయన ఆంగికంలో లలిత మర్యాద–
ఆయన ఆహార్యంలో సాహితీ గాంభీర్యం
ఆయన సాత్వికతలో సాహితీ రిరంస
ఆయన సాహిత్యంలో క్లిష్టత లేని స్పష్టత –
ఇదీ ఆయన సాహిత్య విశిష్టత!

నేటి తెలుగు సాహిత్యానికి– పద్యకవితకి– వ్యాఖ్యాన పారీణతకి ఆయన చెక్కుచెదరని దీపస్తంభం!

శ్రీశ్రీశ్రీ లక్ష్మణయతీంద్రుల ఆశీర్బలం– రామానుజ శీలం– ఆయన కలం మషీజలం!

క్రొత్త గోదావరి– పలుకుచిలుక

(జాతీయకవులకవితలకి అనువాదాలు)–

'తెలుగు వ్యాకరణాలపై సంస్కృత ప్రాకృత వ్యాకరణాల ప్రభావం' (సిద్ధాంత గ్రంథం)–

షోడశి (సంస్కృత పత్రాలు)

ఇంక వేణీ సంహారం, అనర్ఘరాఘవం, రాజశేఖర చరిత్రము, విజయ విలాసం వంటి ప్రాచీన సంస్కృతాంధ్ర కావ్య వ్యాఖ్యానాలన్నీ 'పాఠకమిత్ర'ములు.

పద్య కవితా పరిచయం, రామాయణం, దేవీభాగవతం (వచనములు).

ఆధునిక వేమన శతకం, ఆధునిక గాథావళి... ఇలా ఎన్నో రచనలు ఆయన సాహితీ వరివస్యకి నిలువుటద్దాలు.

"వేలుముద్రగాడు విద్యాశాఖా మంత్రి
మర్మకవితలే'మె' మలయాళ సినిమాలు!"–

ఆచార్య బేతవోలు రామబ్రహ్మం

కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డును సొంతం చేసుకున్నారు. అది 'దేవీభాగవతం' గద్యభాగం. ముందుగా ఆయన ఏమన్నారంటే – 'స్తుతులూ తీర్థక్షేత్ర దైవత వర్ణనలూ వచ్చేసరికి వ్యాసవాణి ఆనందలాస్యం చేస్తుంది. బాణీలో చాలా మార్పు వస్తుంది. దీన్ని వచనంలో కూడా పట్టుకునే యత్నం చేశాను.

'ధ్వని సంపుటీకరణ వల్ల, వ్యాసుడు ఉద్దేశించిన ప్రయోజనాలను యథాతథంగా అందించడానికి కష్టపడ్డాను. ప్రధానంగా స్తోత్రాల్లో దీన్ని గుర్తించ వచ్చు'– అంటూనే మధ్యలో ఒక మాట చెప్పారాయన. 'మూలకర్త ఆశించిన జన ప్రయోజనాన్ని తెలుగు పాఠకులకు దూరం చేయలేదనే విశ్వసిస్తున్నా' అని. అంతటి పరిశ్రమ, ప్రగాఢ విశ్వాసం, పట్టుదల, రచనా ప్రావీణ్యం నిండి ఉన్నందునే ఇప్పుడు భాషా సమ్మాన్ బేతవోలు వారి కిరీటంలో మేలిమి కలికితురాయిగా మారింది. సుదీర్ఘంగా కొనసాగిస్తూ వస్తున్న నిరుపమాన భాషా సేవకు జాతీయ గుర్తింపు ఇది. వ్యాఖ్యాన బ్రహ్మ అనుపమాన పాండితీ ప్రకర్షకు బహూకృతిగా లభిస్తున్నదిది. అలనాటి మేటికవుల మనోగతాలను గుర్తించి గమనించి గౌరవించిన ఆయనకు దక్షిణ భారతాన సాటిలేని కానుక. ఎంత బాగా రాస్తారో అంత చక్కగా నిర్వహిస్తారు. ఎంత ధాటిగా నిర్వహిస్తారో అంత సూటిగా వ్యవహరిస్తారు. సంస్కృత కావ్యాల గురించి తెలుగులో ప్రతి ఒక్కరికీ అవగతమయ్యేలా వ్యాఖ్యానాలు వెలయించిన వారాయన. నోటిమాట, పంచె కట్టుతో నిండైన తెలుగుతనం. ఆ కారణంగానే భాషా సమ్మానానికే ఎనలేని గౌరవం లభించినట్లయింది.

ఉన్నత పదవుల్లోనివారు అదీ విదేశాల్లో; సాంకేతిక శాస్త్రీయ విద్యను అభ్యసిస్తున్నవారు కూడా ఇప్పుడు పద్యకావ్యాలంటే మక్కువ ఎక్కువగా చూపుతున్నారు. అదే అనురక్తి, ఆసక్తి, ఆ శక్తి తెలుగు రాష్ట్రాలకీ విస్తరించి అమ్మ భాషలోనే విద్యాభ్యాసం కనీసం పదో తరగతి వరకైనా జరిగితే చాలన్నది ఆయన మనోగతం. రెండోసారి సైతం కేంద్ర పురస్కార విజేత అయిన ఆ బహుముఖ ప్రజ్ఞాశాలి ఈ మాటల వెనుక ఎంతో నేపథ్యముంది. అత్యాధునిక తరం కోసం పద్య కవితను ప్రచారానికి తెచ్చిన సూక్ష్మగ్రాహి. తాను పద్యం చదువుతుంటే ప్రతీ పదమూ రససముంచితంగా ఉంటుంది. శ్రుతిపక్వంగా వినిపిస్తుంది. మళ్లీ మళ్లీ వినాలని ఎన్నోసార్లు అనిపిస్తుంది. అధ్యాపకత్వం, విస్తృత పర్యటనం, పాఠకమిత్ర వ్యాఖ్యానం భాషోన్నతికి

కుబేరా!'– శ్రీ బేరా సుధీవరా!!



పొన్నపల్లి శ్రీరామారావు

9849021056

"మార్కులిచ్చువాడు మా మంచి మాస్టారు
మాదుశిష్యులెల్ల మార్పిష్టులైనారు"

ఇదీ ఆయన సామాజికాంశాల విమర్శన రీతి.

రాజమండ్రి తెలుగు విశ్వవిద్యాలయంలో బేరా గారు రిఫ్రెషర్ కోర్స్ నిర్వహించిన తీరు అమోఘం. ఉత్తర దక్షిణ ధ్రువాలకు సయోధ్య తెచ్చారు.

రెండవరోజు ప్రారంభంలో

"నిన్నటి వారు మంచి బోణీ కొట్టారు!"
"అభినందించటం వస్తే అసూయకి తావుండదు!"
అత్తరు వాసనలతో ఒకాయన సభలోకి రాగానే– కస్తూరీమృగం
"ఈ ప్రక్కగా వచ్చిందాయనిపించింది!"
"లేసులో అల్లిక కన్నా అల్లని భాగం ఎక్కువ అందమిస్తుంది!"–
కవి–వ్రాసినదానిలో కనిపించే అక్షరాల కన్నా వినిపించేదే ఎక్కువ ఉండాలి!"
ఇవీ ఆయన చమత్కార చారువులు.
ఒక నాస్తిక ప్రసంగంపై స్పందిస్తూ
"దేవుడు ఉన్నాడనుకుంటే ఉండే ఆత్మవిశ్వాసం లేదనుకుంటే ఏమీ లేదు గదా!"– అన్నారు.
ఆ రోజుల్లో వారి కారు డ్రైవర్ ఖాన్ చేత భగవద్గీత వల్లె వేయించారు!

రామబ్రహ్మం గారు ఈనాటి అవధానులందరికీ పెద్దదిక్కు!
ఆయన అవధానాలన్నీ 'రెండు భాషలకు మేమె కవీంద్రులం'
అన్నట్టుగానే అలరించాయి. ఆకర్షణ వారి ప్రధానాయుధం!

ఆయన వల్ల భువనవిజయాలు త్రిభువన విజయాలయ్యాయి.
అవధానాలు అవనీ నిధానాలైనాయి.
రామబ్రహ్మం గారిని రామరాజ్యంలో రావణబ్రహ్మగా మరచిపోలేం.
పద్య– కావ్య వ్యాఖ్యానాలు పదార్థ సారసంధానాలు.
పురస్కారాలకి ఆయన ప్రతిభ వల్ల గౌరవ ఆస్కారాలు లభించాయి.
ఈ వాఖ్యాతృవిద్వత్కవీశుని గురించి చివరగా

"ఒక యేరై జననంబునందితివి–
స్వీయోపజ్ఞనిందార నొ
క్కొక తీరస్థలి వృద్ధి బొందితివి
గంగోత్తుంగ కీర్తి ప్రభా
ధికతన్గెల్చితివేడుపాయలుగ విస్తీర్ణించి– సంతృప్తి జెం
దక యంభోనిధివైతివెంతటి పరీణాహమ్ము గోదావరీ!"

ఈ క్రొత్త గోదావరీ తరంగంలో
'గోదావరీ' బదులుగా "బేరా సుధీ!"–అంటే చాలు.
త్వరలోనే వారు జ్ఞానపీఠాధిపతి కాగలరని ఆశిస్తున్నాను.
వారికి మన 'జాగృతి' ద్వారా శుభాభినందనలందజేస్తున్నాను. ★

ఎంతగానో ఊతమిస్తోంది. పద్యంతో పాటు ప్రతిపదార్థం, తాత్పర్యం, వ్యాకరణ విశేషం, ఛందస్సు, అలంకార ప్రత్యేకతలన్నింటినీ ఆ పద్యాలు విస్తృత పరుస్తున్నాయి. ఇప్పటి అభిరుచులు, అవసరాలకు దీటుగా నవీనతరానికి ప్రాచీన సాహితిని అందించాలన్నదే జీవితాశయం. అటువంటి సందర్భోచిత ప్రక్రియ 'పాఠకమిత్ర'కు రూపకర్త, ప్రచారకర్తా ఆయనే. అందుకే తెలుగు సాహిత్య ఘట్టాలకు తాత్పర్యాదులతో ఆరంభించి, ఇప్పటికి పాతికేళ్ల క్రితమే పద్య కవితా పరిచయాన్ని చదువరుల ముందు ఉంచారాయన.

కృషిలో భాగంగానే, మరో రెండు పుస్తకాలను తెలుగువారి కరకమలాల్లో ఉంచారు బేతవోలు వారు. వేంకట నగాధిపతి శతకం, మూలకర్త మంచెళ్ల. వేరొకటి – వర్ణన రత్నాకరం. ఇందులోని పద్యాల సంఖ్య ఎనిమిది వేలకు పై మాటే. వీటి వ్యాఖ్యాతగా ఆయన పాండిత్య శక్తి, రసహృదయ యుక్తి –రెండూ చదువరులకు ముందు నిలుస్తాయి. అస్వయించి చెప్పడంలో, చెప్తూనే మనసుకు హత్తుకునేలా చేయడంలో తాను ఎప్పుడూ ముందే. మాదయగారి మల్లన విరచిత 'రాజశేఖర చరిత్ర'కూ రామబ్రహ్మం కలమే వ్యాఖ్యాన భాగ్యాన్ని అందజేసింది. 'హరివంశ'నికి సంబంధించి ఆయన వెలయించిన తాత్పర్యం ఎన్నిసార్లయినా చదవాలనిపిస్తుంది.

ఆధునిక వేమన శతకం కర్త బేతవోలు వారే. ఒంటిమిట్టి రఘువీర శతకానికీ ఆయనే కర్త (వ్యాఖ్యాతగా). కాళిదాసు 'అభిజ్ఞాన శాకుంతలం', మంచన కవి 'కేయూర బాహు చరిత్రం' సైతం వ్యాఖ్యానందాన్ని అందిస్తున్నాయి. తెలుగు, సంస్కృత ప్రేమికులందరికీ. ఎంతో రాసిన, ఎన్నో చేసిన ఆయనను సద్గురువుగా ప్రశంసించినవారెందరో. తన సాహిత్య గరిమ, పరిశోధనా గ్రంథాల రచనలో పటిమ, వ్యాఖ్యాన మహిమ ప్రముఖులెందరినో ఆకట్టుకున్నాయి. వారిలో అలనాటి రాష్ట్రపతి ఆర్.వెంకట్రామన్‌తోపాటు భూటాన్ దేశ ఆధ్యాత్మిక మఠం అధిపతి ఉన్నారు.

తెలుగు సారస్వతంపైన సంస్కృత భాషా ప్రభావం ఎంతైనా ఉంది. నిజానికి సంస్కృత వ్యాసభారతం అనువాదంతోనే కదా తెలుగులో కావ్యరచన ఆరంభం! వ్యాకరణ రీత్యా మనవారు ఉపయోగించిందీ చాలా మట్టుకు సంస్కృత ప్రణాళికలనే. ఇలా అనేకానేక అంశాలను క్రోడీకరిస్తూ, విశ్లేషిస్తూ బేతవోలు రామబ్రహ్మం చేసిన రచనలు, ఉపన్యాసాలు లెక్కలేనన్ని. వాటిల్లో ఒక గద్య ఉదాహరణ.

'సంస్కృత వ్యాకరణ నియమాల ప్రకారం ఏర్పడిన సమాసాన్ని ప్రాతిపదికగా స్వీకరించి తెలుగు విభక్తులు చేరిస్తే అది సిద్ధ సాంస్కృతికం. ఏ పదానికి ఆ పదం తత్సమాలుగా చేసుకుని, తెలుగు వ్యాకరణ నియమాలను అనుసరించి సమాసం కడితే అది సాధ్య సాంస్కృతికం.'

ఇంత నిశితంగా, విశ్లేషణ సహితంగా కావ్య రచనలు సాగించిన; వ్యాఖ్యానాలతో భాషా సంస్కృతులను మరింత సుసంపన్న చేసిన ఆయనకు భాషా సమ్మాన్ పురస్కృతి ప్రకటన ఎందరినైనా అమందానంద కందళిత హృదయారవిందుల్ని చేస్తుంది, చేస్తోంది. దక్షిణాదికేకాక, సమస్త భారతీయ సాహితికీ మహదానంద ప్రదాయకం ఈ పురస్కారం. అక్షరాభివాదం అందిద్దాం. వ్యాఖ్యాన బ్రహ్మను అందరమూ ముక్తకంఠంతో అభినందిద్దాం. ★

గ్రామాల సంగ్రామాలు..

"అన్యాయాన్నెదిరిస్తే నా గొడవకు సంతృప్తి
అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తి ప్రాప్తి
అన్యాయాన్నెదిరించిన వాడే నాకారాధ్యుడు"
– కాళోజీ

పశువుకు పచ్చిక నోటి కందినంత చులాగ్గా, పక్షికి పండు దొరికినంత విరివిగా పులికి లేడి చిక్కే సదుపాయాన్ని సృష్టి కల్పించలేదు. అలా తేలిగ్గా దొరికే పక్షంలో పులి అంతటి సహజ సిద్ధమైన బలానికి, తీవ్ర వేగానికి సోచుకోదు. అలాగే హైదరాబాద్ విముక్తి పోరాటంలో ఎంతోమంది ప్రాణాలు, మానాలు పోతేగాని స్వేచ్ఛ సిద్ధించలేదు.

గ్రామాలతో ప్రజలు ముఖ్యంగా పేద మధ్య తరగతి రైతులు, వ్యవసాయ కూలీలు, ఎక్కువ మంది రెక్కాడితే గాని డొక్కాడనివారు. వారికి అసూయ, ద్వేషం, పగ, ప్రతీకారం తెలియదు. ఇటువంటి అమాయకులపై నిజాం పోలీసు, మిలటరీ, రజాకారుల అమానుషదాడులు బాగా పెరిగాయి. తమను తాము కాపాడుకోవడం కోసం ఈ అన్యాయాన్ని ఎదిరించడానికి వారంతా ఆత్మరక్షణ దళంగా ఏర్పడాల్సిన పరిస్థితి వచ్చింది. తలుపులు బిగించి కొడితే పిల్లి కూడా పులిగా మారుతుంది. రజాకార్ అణచివేత యత్నానికి అదే అనుభవం ఎదురైంది.

ఈ దళాలు కర్రలు (గుతువలు), వడిసెలలు, కారం ముంతలు ఉపయోగించేవారు. చాలా సందర్భాలలో రైతుల నుంచి కూడా యువకులు దళ సభ్యులుగా చేరేవారు. గ్రామ జనాభాను బట్టి 50 నుంచి 30 మంది, లేదా 20 నుంచి 10 మందితో దళాలు ఏర్పడేవి. ఈ దళాలకు ఒక కమాండర్, ఉప కమాండర్‌లను ఎన్నుకునేవారు. చురుకు, చొరవ ఉన్నవారినే కమాండర్లుగా నియమించేవారు.

ఈ దళాల కార్యక్రమం–గ్రామాలను రాత్రిం బవళ్లు కాపలా కాయటం. పరాయివారు వస్తే తెలుసుకుని గ్రామ సంఘానికి చెప్పి, వారెందుకు వచ్చారో తెలుసుకోవటం. సి.ఐ.డి.లు వస్తే నేరగాళ్లను పట్టివ్వడం, దొంగతనాలు జరగకుండా చూడటం, తగాదాలు తీర్చడం. తమ చేత కాకపోతే గ్రామ సంఘం ద్వారా పరిష్కరించడం. వీరికి తప్పనిసరిగ్గా డ్రిల్లు నేర్పేవారు. వారిలో మెరికల్లాంటి వారిని కేంద్ర దళాలకు పంపేవారు. ఆరోగ్యం, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచటం, జబ్బు పడినవారికి, పేదలకు సాయమందించడంలో గ్రామ దళాలు నిర్మాణాత్మక పాత్రను పోషించాయి. వీరే కొంత కాలానికి గెరిల్లా దళాలుగా ఏర్పడి దూరప్రాంతాలకు వెళ్లవలసి వచ్చేది. వారికి వ్యవసాయం, ఇంటి పనులు చూసుకోవటం సాధ్యం కాకపోతే వాలంటీర్లు లేదా దళ సభ్యులు సహాయపడేవారు.

కాలక్రమంలో పార్టీ ఆర్గనైజర్లకు, అధికారులు తగ్గి గెరిల్లా దళాలకు అధికారం పెరిగింది. గెరిల్లా దళాలకు ఆయుధాల సరఫరా పెరిగి, అధికారం మరింత పెరిగింది. ఈ సమయంలో ఆయుధాల సమీకరణ బాగా జరిగింది.

దళ సభ్యులకు కఠోర శిక్షణ ఇచ్చేవారు. నాటు తుపాకులు, షాట్‌గన్స్ మాత్రమే దొరికాయి. రైఫిళ్లు దొరకలేదు. వాటికోసం రావులపెంట పోలీసు క్యాంపుపై దాడి చేయాలని నల్గొండ జిల్లా కమిటీ నిర్ణయించింది. ఆ సమాచారం కోసం ఓ బృందాన్ని నియమించింది. ఈ బృందం క్యాంపునకు సంబంధించిన పూర్తి సమాచారం సేకరించి, ఇరవై రోజుల తర్వాత దాడి కోసం తేదీని నిర్ణయించింది. అయితే దాడి చేసే సమయానికి వారు వ్యవస్థలో కొన్ని మార్పులు చేశారు. దానితో ఇద్దరు దళ సభ్యులు మరణించారు. అంటే ఇరవై రోజుల్లోనే అనేక మార్పులు జరిగే అవకాశం ఉంటుందని దీనితో తేలింది. ఈ అనుభవంతో ఆయుధాల కోసం పోలీసు స్టేషన్లపై దాడి సరికాదని నిర్ణయించారు.

సుమారుగా ఇదే సమయంలో కొందరు రజాకార్లు పోలీసులతో సహా వచ్చి ఉదయం 9–10 గంటల మధ్య కోటపాడు మీద దాడి చేయబోతున్నట్లు సమాచారం వచ్చింది. దళం రజాకారులను ఎదుర్కొని తరచుగా ఓ మేడలో దాక్కుని అక్కడ నుండి కాల్పులు జరపడానికి ప్రయత్నించారు. దళ సభ్యులు ఆ మేడను చుట్టుముట్టి లొంగిపొమ్మన్నారు. సుశిక్షతులైన సభ్యులు భీమిరెడ్డి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో వారిని ఎదుర్కొన్నారు. రజాకారులు చాకచక్యంగా తప్పించుకోగలిగారు. దళానికి ఇదొక అనుభవం. శత్రువు దగ్గర ఆధునిక ఆయుధాలు, మన దగ్గర సాధారణ ఆయుధాలు ఉన్నప్పుడు ఈ పద్ధతి పని చేయదని అర్థమైంది. రైఫిల్ లాంటి ఆయుధం లేక దూరం నుండి రజాకార్లను కాల్చలేక పోయేవారు. మాటు వేసి దాడి చేసే విధానం మొదలుపెట్టారు. చివ్వెములలో ఇది కొంతవరకు పనిచేసింది. సరిహద్దు గ్రామాల నుండి శత్రువుపై దాడి చేయడం మరో ఆలోచన. అది వరంగల్‌లో జరిగింది.

రైఫిల్ ధరించిన ఒక పోలీసువెంట ఉండి, లెవీ ధాన్యాన్ని బండ్లపై వేసి గ్రామంనుంచి తీసుకువెళుతున్నారు. ఈ బండ్లు చందుపట్ల, నామవరం, మోతె, చివ్వెముల గ్రామాలకు చెందినవి. దారిలో అక్కడక్కడ దళ సభ్యులు మాటువేసి ఉన్నారు. అదనుచూసి ఆ పోలీసును పట్టుకుని ఆయుధం లాక్కోవాలని నిర్ణయించారు. చివ్వెముల– సూర్యాపేట మధ్యన సైదులు మిట్ట దగ్గర కొంత మరుగు ఉంది. అక్కడ అదను చూసుకొని ఒకేసారి నలుగురు దళసభ్యులు పోలీసు మీద పడి ఆ రైఫిల్ లాక్కున్నారు. బండ్లను

గ్రామ సంఘం స్వాధీనం చేసుకుని ధాన్యాన్ని ప్రజలకు పంచింది. ఈ విధంగా మొదటి రైఫిల్ దొరికింది.

వరంగల్ జిల్లా ప్రత్యేక పరిస్థితి వలన సరిహద్దు ప్రాంతం నుండి దళాలు దాడి చేయడానికి అవకాశం కలిగింది. తిరువూరు, నందిగామ తాలూకాలు అక్కడి ఖమ్మం, మధిర తాలూకాలు సరిహద్దు ప్రాంతంగా ఉండేవి. ఈ రెండు తాలూకాలు నిజాం పాలనలో కాకుండా యూనియన్ పరిపాలనలో ఉండేవి. అప్పటికి తీవ్ర నిర్బంధం ప్రారంభం కాలేదు. దానితో సరిహద్దులో దళాల శిక్షణ, రక్షణకు అవకాశం ఉండేది. సరిహద్దు దాటి, దాడి చేసి మళ్లీ యూనియన్ సరిహద్దుల్లోకి వెళ్లడానికి సౌకర్యంగా ఉండేది. కాబట్టి పరిటాల, తిరువూరు, మీనవోలు స్టేషన్ గేటు వద్ద పోలీసు దళంపై దాడి, మధిర, రేణిగుంటలలో రజాకారులపై దాడులు జరిగాయి.

పరిటాల నందిగామ తాలూకాల మధ్యనున్నది జాగీరు ప్రాంతం. ఈ జాగీరుకు వ్యతిరేకంగా పూర్వం

పొలిమేరల పోరాటాలు

కాశింశెట్టి సత్యనారాయణ
విశ్రాంత ఆచార్యుడు

కొన్ని పోరాటాలు జరిగాయి. ఇక్కడ ఓ తహశీల్దారు ఆఫీసు, పోలీసుస్టేషన్ ఉన్నాయి. తహసీలాఫీసు వారు పోలీసు సాయంతో పన్నులు వసూలు చేసేవారు. సుమారు 10-15 మంది పోలీసులు మాత్రమే ఉండేవారు. ఇది బలహీనమైన కేంద్రం. వారికి రక్షణ నిచ్చేవారెవరూ దగ్గరలో లేరు. పెట్రోలింగ్‌కు కూడా అవకాశం లేదు. వీటన్నిటిని అవకాశంగా తీసుకుని ఆయుధాల కోసం ఈ స్టేషన్‌పై దాడి చేయగా పోలీసులు సులువుగా లొంగిపోయారు. ఇక్కడ నాటు తుపాకులే దొరికాయి. రైఫిళ్లు దొరకలేదు. ఈ దాడికి

రాజకీయ ప్రాధాన్యం ఉంది చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలకు ఈ దాడి నైతిక బలాన్ని ఇచ్చింది. రాబోయే కాలంలో చేయబోయే దాడులకు కావలసిన భూమిక ఏర్పడింది. దీని తరువాత తిరువూరు ప్రాంతంలో పోలీసుల లారీలపై దాడి జరిగింది.

తిరువూరు ప్రాంతంపై సరిహద్దుల్లో గల ఒక దళం దాడి చేసింది. పోలీసులు కూలీలను వెంట పెట్టుకొని లారీల్లో ఈ గ్రామాలకు వచ్చేవారు, పని ముగించుకుని సాయంత్రం వెళ్లేవారు. స్థానిక ప్రజలు, దళాల సభ్యులు పై ప్రాంతం నుండి వచ్చే కూలీలకు అడ్డు పడతారనే భయంతో పోలీసును వెంట తీసుకుని వచ్చేవారు. దళానికి అందిన సమాచారం ప్రకారం పోలీసులు ఓ లారీలోనూ, కూలీలు వేరే లారీలో వస్తారు.

కాబట్టి పోలీసు లారీపై దాడి చేయాలని నిర్ణయించుకున్నారు. కానీ పోలీసులు కూడా అదే లారీలో వచ్చారు. సాధారణ ప్రజలు నష్టపోతారు కాబట్టి దాడిని దళం వాయిదా వేసుకున్నది. ఆ విధంగా తరువాత దాడి చేశారు. పెద్దగా ఆయుధాలు దొరకలేదు. కాని మంచి ప్రాచుర్యం వచ్చింది.

ఒక సార్జెంట్‌ను వెంట తీసుకుని రజాకార్లు మీనవోలులో ప్రవేశించారు. అప్పటికే సమాచారం తెలుసుకున్న దళాలు ఆ గ్రామానికి వచ్చి రజాకార్లను వెంటబడి తరిమారు. ఈ సంఘటనలో కొందరు పోలీసులు, సాధారణ పౌరులు నష్టపోయారు. అయినా ప్రజల ఆత్మస్థయిర్యం చెడకుండా ఇది పనికి వచ్చింది. ఈ దాడిలో ఓ రైఫిల్‌ను రివాల్వర్‌ను స్వాధీనం చేసుకున్నారు.

మధిర దగ్గర సరిహద్దు ప్రాంతంలో ఒక స్టేషన్ గేటు వద్ద దాడి జరిగింది. దళం సరియైన ప్లాన్‌తో రాత్రిపూట పోలీసులపై గ్రానైట్ విసిరారు. గ్రానైట్ దెబ్బకు ముగ్గురు లేక నలుగురు పోలీసులు చని పోయినట్టు తెలిసింది. నాలుగు రైఫిల్స్ సంపాదించారు. ఈ దళానికి మంచికంటి రాంకిషన్ రావు నాయకుడు. ఆయనకు కొంత మిలటరీ శిక్షణ కూడా ఉంది. సరైన పోరాట పద్ధతులలో దాడి చేసి జయప్రదంగా ముగించి మంచి ఫలితాలను రాబట్ట గలిగారు.

కొద్దిరోజుల తరువాత మధిర ప్రాంతంలో ఓ తప్పు జరిగింది. సైగల్ అనే యువ హిందూ ఇంజనీరు, రైల్లో ప్రయాణిస్తున్నాడు. ఇతడు జాతీయవాది, ఉత్తర భారత దేశస్థుడు. ప్రభుత్వోద్యోగి. నిజాంకు వ్యతిరేకంగా ఉంటూ జాతీయ భావాలు కలిగి ఉండటం వలన వారికి పరోక్షంగా బాగా సాయంచేసేవాడు. ప్రభుత్వోద్యోగులను కాల్చడం జరుగుతూ ఉండేది కాబట్టి ఇతన్నీ కాల్చారు. అతని శవాన్ని రాచమర్యాదలతో ఊరేగించి హైదరాబాద్‌లో అంత్యక్రియలు చేశారు. అనాలోచితంగా చేసిన పనికి దళంపై బాగా వ్యతిరేకత వచ్చింది.

హైదరాబాద్‌కు సమీపం భువనగిరి తాలూకాలో రేణిగుంట గ్రామం ఉంది. స్థానిక భూస్వామి రామిరెడ్డి సొంత దళాన్ని తయారు చేసుకొని గ్రామాన్ని కాపాడుకునేవాడు. నిజాం వ్యతిరేక ఉద్యమం రావడంతో రజాకార్ల దాడి నుండి గ్రామాన్ని, ప్రజలను రక్షించుకోవాలని ఊళ్లో వున్న భూస్వాములు కూడా పార్టీకి సహకరించారు. రామిరెడ్డి దళానికి నాయకుడుగా ఉంటూ రైఫిళ్లు, ఇతర ఆయుధాలు కూడా దగ్గర పెట్టుకొని చుట్టూ ఉన్న గ్రామాల్లో కూడా తిరిగేవాడు. ఇతను ఇంటికి వచ్చిన సమాచారాన్ని అందుకొని పోలీసులను వెంట పెట్టుకుని వచ్చి, దళంపై దాడి చేయడానికి రజాకార్లు గ్రామంలో ప్రవేశించారు. ఈ సంగతి రామిరెడ్డికి తెలిసింది. గెరిల్లా యుద్ధం ప్రకారం తప్పుకోవడానికి అనుకూలంగా ఉంది. స్థానికుల సహకారం కూడా ఉంది. కాని తప్పుకోవడానికి బదులు వారితో అటో ఇటో తేల్చుకోవాలనుకున్నాడు. చివరి దాకా యుద్ధం చేసి వీరమరణం పొందాడు.

మహాభారతంలో అంపశయ్యపై ఉన్న భీష్ముడితో ధర్మరాజు "తాతా" శత్రువు బలవంతుడైతే బల హీనుడు ఏ ఉపాయంతో ఆ విపత్తు నుంచి తప్పించు కుంటాడు అని ప్రశ్నిస్తాడు, ధర్మరాజు. శత్రువు బలంగా ఉంటే అహంకారంతో, మూర్ఖంగా, ఎదురు పడకుండా ప్రవర్తించాలి (తెలివిగా తప్పుకోవాలి). అప్పుడు బలహీనుడు చెడకుండా నిలబడతాడు' అని ఉపదేశిస్తాడు భీష్ముడు.

గెరిల్లా యుద్ధరీతిలో మన బలానికి మించి శత్రువులున్నప్పుడు వెనక్కి తగ్గి, మనకు బలమున్న స్థానంలో శత్రువును దెబ్బతీయాలి. మూర్ఖత్వం సరికాదు. రామిరెడ్డి అలా చేయక 'విజయమో, వీరమరణమో' అన్న సూత్రం అమలు చేశాడు. ఇలాంటి బాహాబాహీ యుద్ధాలు తెలంగాణ పోరాటంలో పెద్ద సంఖ్యలోనే జరిగాయి. దానివల్ల ఎక్కువగా ప్రజలు నష్టపోయారు.

కరీంనగర్ జిల్లాలో ప్రభాకరరావు ముఖ్య జిల్లా స్థాయి నాయకుడు. గెరిల్లా పోరాట పద్ధతుల్లో శిక్షణ తీసుకున్నాడు. సరియైన అవగాహన లేకపోవడం వలన అతడు గుట్టల్లో ఉన్న సంగతి తెలిసిన పోలీసులు, మిలటరీ చుట్టముట్టారు. అయినా దళం తప్పుకోవడానికి ప్రయత్నం చేయలేదు. పోలీసులు, మిలటరీ ఈ మొత్తం దళాన్ని కాల్చివేశారు. నాటు ఆయుధాలతో రజాకార్లు గుంపుగా రావటం, మిలటరీ సహాయం వారికి బాగా కలిసి వచ్చాయి. అయినా క్రమంగా దళాలు రజాకార్లను భయపెట్టగలిగిన స్థితికి వచ్చాయి. సరిహద్దునుండి వచ్చి దాడులు చేయడానికి ఉన్న సౌకర్యాన్ని ఉపయోగించుకున్నారు. మాటున ఉండి దాడి చేయటం వలన ఫలితాలు వచ్చాయి. బాహీబాహీగా తలపడిన చోట విజయం సాధించ లేదు. ఇవి ఈ కాలంలో వచ్చిన అనుభవాలు, గుణపాఠాలు.

ఓ కవి 'కన్నీరు కారిస్తే కాదు – రక్త చిందిస్తేనే చరిత్ర తిరగ వ్రాయగలవు' అన్నాడు. ★

కథ

ఆమ్లజనిత న్యాయం

మోచర్ల అనంత పద్మనాభరావు

జిల్లా సెషన్స్ న్యాయస్థానం హాలు కిక్కిరిసి ఉంది. న్యాయమూర్తి కుమారి బీబి అందరికీ నమస్కరిస్తూ తన స్థానంలో కూర్చున్నారు. కళ్లు మాత్రం కనిపించేలా ఆమె ముఖమంతా కప్పబడిన వస్త్రం మొదటిసారి న్యాయస్థానాని కొచ్చిన వారిలో ఆసక్తిని కల్గించింది.

రోజువారీ కేసుల విచారణతో న్యాయస్థానం ప్రారంభమయింది. పట్టణంలో సంచలనం సృష్టించిన వినూత్న ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థినిపై జరిగిన యాసిడ్ దాడి కేసు వాదనలు జరగుతున్నాయి. స్థానిక శాసనసభ్యుడి కొడుకు, అదే కాలేజీ విద్యార్థి అయిన మానవ్‌ను నిందితుడిగా న్యాయస్థానంలో పోలీసులు ప్రవేశపెట్టారు.

అప్పటికే కేసు విచారణ మొదలై ఆరు వారాలయ్యింది. బాధితురాలి పక్షాన పబ్లిక్ ప్రాసిక్యూటర్ అభియోగపత్రం, నేరనిరూపణకు సంబంధించిన ఆధారాలను న్యాయస్థానానికి సమర్పించారు. సాక్షులను విచారించి నిందితుడిని దోషిగా నిరూపించడానికి తన శక్తియుక్తులను వినియోగించారు. అటు నిందితుడి పక్షాన హైదరాబాదు నుంచి వచ్చిన సీనియర్ న్యాయవాది వాదనలను బలంగా వినిపించారు. తన క్లయింటు నేరం చేయలేదని, అది కల్పిత ఘటనని, దానిని నిరూపించడానికి అవసరమైన ఆధారాలు, సాక్షులను న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టి తన తెలివితేటలతో వాదనా పటిమతో నిందితుడు నిరపరాధని న్యాయస్థానానికి తెలిపారు. కేసు విచారణ దాదాపు చివరికొచ్చింది.

ముగింపు వాదనలను వినడానికి సిద్ధమైన న్యాయమూర్తి అప్పటి వరకు జరిగిన వాదోపవాదాలకు సంబంధించిన కాగితాలను ఓసారి తిరగేసారు. కేసు విచారణ మొదలైంది

"మేడం జడ్జి!" పబ్లిక్ ప్రాసిక్యూటర్, "మళ్లీ ఓసారి కేసు పూర్వాపరాలను న్యాయస్థానం ముందుంచడానికి అనుమతి కోరుతున్నాను. నిందితుడు వినూత్న ఇంజనీరింగ్ కాలేజీలో మూడవ సంవత్సరం చదువుతున్నాడు. అతని తండ్రి గౌరవ శాసన సభ్యుడు. ఆ కాలేజీ అతని ఆధ్వర్యంలోనే నడుస్తోంది. తండ్రి అధికారబలం, ధనబలం నిందితుడిని చదువుకు దూరం చేసి జులాయితనానికి దగ్గర చేసింది. వారసత్వపు రాజకీయాలు అతణ్ణి యువజన నాయకుడిని చేసాయి. బాధితురాలు కూడా అదే కాలేజీలో రెండవ సంవత్సరం చదువుతోంది. ఆమె చాలా తెలివైన విద్యార్థిని. చెడును ప్రతిఘటిస్తుంది, అన్యాయాన్ని ఎదిరిస్తుంది. అరకొర వసతులతో, అనుభవజ్ఞులైన అధ్యాపకుల కొరతతో, కాలేజీని నడువుతున్న యాజమాన్య తీరును పదేపదే ప్రశ్నించేది. సోషల్ మీడియా ద్వారా అధికారుల దృష్టికి తీసుకొచ్చేది. ఈమె ప్రవర్తన యాజమాన్యానికి కంటగింపుగా ఉండేది. కాలేజీ పాలకవర్గ అధ్యక్షుడైన గౌరవ శాసనసభ్యుడు బాధితురాలిపై క్రమశిక్షణ చర్యలు తప్పదని పలుమార్లు హెచ్చరించాడు

బాధితురాలి వైఖరిని నిందితుడు తన తండ్రిపై వ్యక్తిగత ద్వేషంగా భావించాడు. ఆమెకు బుద్ధి చెప్పాలని ఓ పథకాన్ని రచించాడు. ఆమె స్నేహితురాలి ద్వారా పరిచయం చేసుకున్నాడు. ఆమెను ఆకర్షించడానికి చాలా ప్రయత్నాలు చేసాడు. కాని అతని ప్రవర్తన నచ్చని బాధితురాలు అతనికి దూరంగా మసలింది. నిందితుడు తన తీరు మార్చుకోకుండా ఆమె వెంటపడి ప్రేమించాలంటూ వేధించాడు. ఆమె తిరస్కరించడంతో చంపుతానని బెదిరించాడు. అతని బెదిరింపులకు భయపడి ఆమె తల్లిదండ్రులు గౌరవ శాసనసభ్యుడితో తమ గోడు చెప్పుకుని, కుమార్తెకు రక్షణ కల్పించాలని మొర పెట్టుకున్నారు. కొడుకును సమర్థించిన ఆ తండ్రి, బాధితురాలిదే తప్పంతా అన్నట్టుగా మాట్లాడి, వాళ్లను అవహేళన చేసాడు. వేరే గత్యంతరం లేక పోలీసులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయింది. ఆ ఫిర్యాదును బుట్ట దాఖలు చేసిన పోలీసులు, నమన్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలని వారికి సలహా ఇచ్చారు.

ఈ పరిస్థితులు బాధితురాలిని మనోవేదనకు గురిచేశాయి. చదువుపై తగిన శ్రద్ధ పెట్టలేక తనలో తాను కుమిలిపోయింది. స్నేహితుల వద్ద తన బాధను వెళ్లగక్కేది. ఇదిలా ఉండగా గత నెల ఐదో తేదీన, బాధితురాలు ఒంటరిగా కాలేజీ నుండి వెళ్తోంటే, నిందితుడు ఆమెను అడ్డగించి అసభ్యంగా ప్రవర్తించాడు. ఆమెను బలాత్కారం చేయబోయాడు. అతని అనైతిక ప్రవర్తనను ప్రతిఘటిస్తూ బాధితురాలు సహాయం కోసం గట్టిగా అరిచింది. ఆ సమయంలో నిందితుడి తండ్రి కూడా కాలేజీ ఆవరణలోనే ఉన్నాడు. అక్కడున్న కాలేజీ సిబ్బంది తమ కళ్ల ముందే అఘాయిత్యం జరుగుతున్నా ఉద్యోగం పోతుందేమోనన్న భయంతో ఆపలేకపోయారు. బాధితురాలి ప్రతిఘటన,తిరస్కరణ సహించని నిందితుడు ఆమెపై యాసిడ్ పోసాడు. గాఢమైన యాసిడ్ ఆమె ముఖాన్ని, శరీరాన్ని తీవ్రంగా గాయపరచింది. గాయాలపాలైన ఆమె ఆసుపత్రిలో చావు బ్రతుకుల మధ్య ఊగిసలాడింది. వైద్యులు తీవ్రంగా శ్రమించి ఆమె ప్రాణాలను కాపాడగలిగారు. గాయాల తీవ్రతకు ఆమె ఒక కన్నును పోగొట్టుకుంది. యవ్వనంతో మినమినలాడాల్సిన ఆమె ముఖం కాలిపోయి వికృతంగా మారింది. నిందితుడు

పైశాచికత్వంతో చేసిన పనికి ఆమె జీవితం బుగ్గి పాలయ్యింది. ఆమె బ్రతుకు, భవిష్యత్తు అగమ్య గోచరంగా మారాయి. చట్టసభలో సభ్యుడైన నింది తుడి తండ్రి, చట్టాన్ని, న్యాయాన్ని గౌరవించకుండా పుత్రప్రేమతో కేసును నీరుగార్చే ప్రయత్నం చేసాడు."

పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనను జనం నిశ్శబ్దంగా వింటున్నారు .

"మేడం జడ్జి! నిందితుడు ఉద్దేశపూర్వకంగా బాధితురాలిపై యాసిడ్ పోసి, ఆమెకు శాశ్వత వైకల్యం, కన్ను పోగొట్టడం, మానసిక హింసకు, మనోవేదనకు గురిచేసాడు. ఇది IPC సెక్షన్ 326 A క్రింద ఘోరమైన నేరం. తరతరాలుగా స్త్రీల పట్ల జరుగుతున్న అకృత్యాలు, అఘాయిత్యాలు, అత్యాచారాలను తీవ్రమైన నేరాలుగా పరిగణించాలి. వాటిని మనమంతా ప్రతిఘటించాలి. చట్టాలు, న్యాయస్థానాలు, చట్ట సభలు స్త్రీకి రక్షణ, భరోసా కలిగించాలి. ఆ నేరాలను చేసిన దోషులను నిర్దాక్షిణ్యంగా, కఠినంగా శిక్షించాలి. బాధితురాలికి చట్టాలు, న్యాయస్థానాలు ఎప్పుడూ అండగా ఉంటాయనే భరోసా నిస్తూ, భవిష్యత్తులో స్త్రీలపై ఎవరూ అత్యాచారాలకు పాల్పడకుండా నింది తుడికి కఠినమైన శిక్ష విధించాలి. మేడం జడ్జీ! IPC 326A సెక్షన్ నిందితుడి నేరా నికి తగిన శిక్షను నిర్వ చిస్తోంది. ఆ సెక్షన్ క్రింద నేరాన్ని పరిగణించి నింది తుడిని కఠి నంగా శిక్షించాలని, బాధితు రాలి ఆరోగ్యం కుదుటపడే వరకు వైద్య ఖర్చులన్నీ నింది తుడే భరించేలా తీర్పునియ్యాలని గౌరవ న్యాయస్థానాన్ని ప్రార్థిస్తున్నాను."అంటూ వాదనను ముగించాడు.

నిందితుడి తరపు న్యాయవాది తన వాదనను వినిపిస్తూ, "గౌరవ న్యాయమూర్తి మేడం! పవిత్రమైన ఈ న్యాయస్థానంలో ఎన్నో అబద్ధాలు, మరెన్నో కట్టుకథలు వినిపించారు మిత్రులు, గౌరవనీయులైన పబ్లిక్ ప్రాసిక్యూటర్. అసలు చేయని నేరాన్ని నా క్లయింటుకు ఆపాదించి అతనిని, అతని తండ్రైన గౌరవ శాసనసభ్యుడి పరువు, ప్రతిష్టలను దెబ్బతీయ డానికి ప్రయత్నించారు. సంఘంలో నా క్లయింటుకు తండ్రి ద్వారా సంక్రమించే పలుకుబడి, హోదా, అంతస్తులకు ఆశపడి ఫిర్యాదుదారు, ఆమె తల్లి దండ్రులు ఉద్దేశపూర్వకంగా నేరానికి కారకు లయ్యారు. నిజానికి ఈ ఫిర్యాదుదారే నా క్లయింటు వెంబడి తిరిగి తనను ప్రేమించమని వేధించింది. నా క్లయింటు తన భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, తనవల్ల తండ్రి పేరు ప్రతిష్టలకు భంగం వాటిల్ల కూడదనే సత్సంకల్పంతో ఆమె కోరికను సున్నితంగా తిరస్కరించాడు. అయినా ఫిర్యాదుదారు బరితెగించి తన కోర్కెను నెరవేర్చకపోతే ఎంతటి అఘాయిత్యాని కైనా పాల్పడతానని బెదిరించింది. చివరికి అన్నంత పని చేసింది. తనకు తానే యాసిడ్ పోసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఆ నేరాన్ని అమాయకుడైన నా క్లయింటుకు అంటగట్టడానికి ఎన్నో అబద్ధపు ఆధారాలను, సాక్ష్యాలను సృష్టించింది. ఆ సాక్ష్యా ధారాలను గౌరవ న్యాయస్థానం పరిగణలోకి తీసుకో వద్దని కోరుతున్నాను. గౌరవ న్యాయమూర్తి మేడం! ప్రజలలోనే కాదు , రాష్ట్రంలో కూడా గొప్ప ప్రజా సేవకుడిగా, గౌరవ శాసనసభ్యుడిగా పేరు గాంచిన తండ్రికి కుమారుడైన నా క్లయింట్ నిరపరాధి, నిర్దోషి అని విన్నవించుకుంటూ అతని ఉజ్వలమైన భవిష్యత్తును కాపాడాలని కోరుతూ, ఈ అబద్ధపు కేసును కొట్టివేయ వల్సిందిగా గౌరవ న్యాయస్థానాన్ని ప్రార్థిస్తూ నా వాదనను ముగిస్తు న్నాను.'' అతిశయంగా అని కూర్చున్నాడు.

ఇరువురి వాదనలు విన్న న్యాయమూర్తి, "ఈ కేసులో వాదనలు ముగిసాయి. తీర్పు చెప్పడం కోసం కేసును వచ్చే వారానికి వాయిదా వేస్తున్నాను." అని చాంబర్‌కి వెళ్ళిపోయారు.

.....

సంచలన కేసులో ఎటువంటి తీర్పు వస్తుందోననే ఆసక్తితో న్యాయస్థానం జనంతో నిండిపోయింది. సరిగ్గా పదకొండు గంటలకు తీర్పు చదివి వినిపించ డానికి న్యాయమూర్తి సిద్ధమయ్యారు. ఎటువంటి తీర్పు వస్తుందోనని ఇరువక్షాలలో ఉత్కంఠ నెలకొంది.

న్యాయమూర్తి తన ముందున్న కాగితాలను చూస్తూ మెల్లగా, స్పష్టంగా చదవడం ప్రారంభిం చారు. కేసు వివరాలు, నేర అభియోగం, నేరం జరిగిన తీరు, సంగ్రహంగా వివరిస్తూ, "ఇరుపక్షాల వాదనలు విన్న తర్వాత, సాక్ష్యాధారాలను సమగ్రంగా పరిశీలించిన పిదప, ఇటువంటి నేరాలపై వివిధ న్యాయస్థానాలలో న్యాయమూర్తులిచ్చిన తీర్పులను క్షుణ్ణంగా పరీక్షించిన మీదట ఈ కేసుపై నేను తీర్పును ఇస్తున్నాను. ప్రపంచం సాంకేతికతతో పురోగ మిస్తోంది. దేశం ప్రగతి పథం వైపు అడుగులేస్తోంది. విజ్ఞానం కొత్త పుంతలు తొక్కుతోంది. ఎన్నో ఆవిష్క రణలు, మరెన్నో విజయాలు. యువత అధునికతను సంతరించుకుని ముందుకు దూసుకెళ్తోంది. అయినా నేటి స్త్రీ ఈ పురుషాధిక్య ప్రపంచంలో తన అస్తిత్వాన్ని నిలుపుకోడానికి ఇంకా పోరాడుతోనే ఉంది. కొన్ని సందర్భాలలో వివక్షతకు గురౌతూనే ఉంది. ప్రపంచం ఎంత పురోగమిస్తున్నా దేశ, విదేశాలలో స్త్రీలపై అత్యాచారాలు, అఘాయిత్యాలు జరుగుతూనే ఉన్నాయి. మన దేశం, ముఖ్యంగా మన రాష్ట్రం అందుకు మినహాయింపు కాదు."

"సుమారు ఇరవై సంవత్సరాల క్రితం ఇలాగే యాసిడ్ దాడికి గురైంది ఓ పదిహేనేళ్ళ బాలిక. పేరు నాంచారి. ఇది ఆమె యదార్థ, దీనగాథ ఇక్కడ చెప్పడానికి ఇది సరైన సందర్భమని నేను భావిస్తు

న్నాను దయచేసి నిశ్శబ్దంగా వినండి.

'యాసిడ్ దాడి జరిగిన తర్వాత చావుబ్రతుకుల పోరాటమయ్యింది ఆమె జీవితం. యాసిడ్ వలన ముఖమంతా వికృతంగా మారిపోయింది. ఆమె తన ముఖాన్ని అద్దంలో చూసుకోడానికి భయపడేది. కాలిన గాయానికి మందు రాయాలన్నా, కట్టు కట్టాలన్నా డాక్టర్లకు సాధ్యమయ్యేది కాదు. ఆమె ముఖంపై కాలిన చర్మాన్నంతా పూర్తిగా తీసివేయడానికి ఆపరేషన్ చేస్తే గాని కుదర్లేదు. అలా నాలుగు ఆపరేషన్లు జరిగాయి. ఆమె కోలుకోవడానికి మరో మూడో, నాలుగో ఆపరేషన్లు చెయ్యాలన్నారు డాక్టర్లు. ఆమె ఆర్థిక పరిస్థితి అందుకు సహకరించలేదు. శరీర బాధకన్నా ఆమెను అమితంగా బాధ పెట్టినదేమిటంటే... ఆమె ఆప్తుల ప్రవర్తన. తన వాళ్లనుకున్న వాళ్లెవరూ, చివరికి ఆమె స్నేహితులు కూడా ఆమెను చూడడానికి ఇష్టపడలేదు. ఏడు సంవత్సరాల పాటు ఇంట్లోనే ఉండిపోయింది. ఎక్కడకైనా వెళ్లాలంటే ముఖాన్ని గుడ్డతో కప్పుకుని వెళ్లేది. ఆమెపై దాడి చేసిన వ్యక్తి బెయిలుపై విడుదలై పెళ్లి చేసుకుని సుఖంగా ఉన్నాడు. కానీ, ఆమె బ్రతుకు మాత్రం బండలు పాలైంది. కనీసం స్నేహ హస్తాన్నందిచడానికి కూడా ఎవ్వరూ రాని స్థితిలో, ఆమెను పెళ్లి చేసుకోవడానికి ఎవరు ముందు కొస్తారు? తన వికృత రూపానికి ఆమేం చేయగలదు? ఇంకో కొత్త మొహం కొనుక్కోలేదుగా?

తండ్రికి సాయం చేయడానికి ఉద్యోగ ప్రయత్నాలు చేసింది. ఏ ఆఫీసు కెళ్లినా ఆమె వికృత రూపాన్ని చూసి అసహ్యించుకునే వాళ్లే తప్ప బ్రతుకు తెరువు చూపించే వారు కరువయ్యారు. ఎందుకు...? తప్పెవరిది...? దివ్యాంగులుగా జన్మించిన వారిని, పుట్టు కబోదులను కూడా సమాజం ఆదరిస్తోంది. మరి అందరూ ఆమెనెందుకు అసహ్యించుకుంటున్నారో చాలా కాలం ఆమెకు బోధపడలేదు. తన అందమైన రూపాన్ని కోల్పోయి, తన్నెవరూ గుర్తించలేని పరిస్థితుల్లో, మానభంగానికి గురైన స్త్రీ కంటే హీనంగా మారింది ఆమె బ్రతుకు. తండ్రి ఆరోగ్యం పాడై మంచం పట్టాడు. వారి కుటుంబ పరిస్థితి మరింత దిగ జారింది. ఆ సమయంలో ఆమెను ఆదుకున్నారు ఓ వృద్ధ దంపతులు. ఆమె వైద్య ఖర్చులు భరించి ఆపరేషన్లు చేయించారు. చదువు చెప్పించారు. వారి ఆసరాతో ఆమె కొత్త జీవితాన్ని ప్రారంభించింది. అప్పుడే ఆమెకు కొత్త స్నేహితులు దొరికారు. వాళ్లూ యాసిడ్ బాధితులే. యాసిడ్ దాడిలో ఆమెకు ఒక కన్ను మాత్రమే పోయింది. కానీ వాళ్లలో కొంతమందికి రెండు కళ్లు పోయి గ్రుడ్డి వాళ్లయ్యారు. కళ్లున్న వాళ్లు ఒక్కసారి కళ్లకు గంతలు కట్టుకుంటే తెలుస్తుంది వాళ్ల చీకటి బ్రతుకుల వ్యథ.

ఆమెపై దాడి చేసిన వాడికి శిక్ష విధించారు. ఆ శిక్ష ముగించుకుని హాయిగా జీవితాన్ని గడుపుతున్నాడు. మరి ఆమె జీవితం పగలూ, రాత్రిలా మారిపోయింది. గాయాలు జీవితాంతం ఆమెను వెంటాడుతాయి. ఎవరూ సహాయ పడకపోయినా ఆమె జీవితం సాగిపోతూనే ఉంటుంది. సుమారు ఆరు, ఏడూ ఆపరేషన్లు చేయించుకుంది. దానికెంత ఖర్చయ్యిందో ప్రభుత్వానికి, న్యాయస్థానానికి తెలీదు. తెల్సుకోవాలని కూడా ఆ రెండూ అనుకోలేదు. ఎందుకంటే నామమాత్రపు రుసుమును మాత్రమే దోషి చెల్లించాలని తీర్పు ఇచ్చింది న్యాయస్థానం. చిన్న దేశాలు కూడా స్త్రీల పట్ల జరుగుతున్నా అన్యాయాలను అరికట్టడానికి ఎన్నో కఠిన చట్టాలను అమలు పరిచాయి. దోషులను కఠినంగా శిక్షిస్తున్నాయి. మన దేశంలో కూడా ఆ మార్పు రావాలి' అంటూ, న్యాయ మూర్తి మెల్లగా తన కుర్చీలోంచి లేచి మౌనంగా నిలబడ్డారు. అక్కడెదో సంతాపసభ జరుగుతోందేమో నన్నట్టుగా బరువెక్కిన హృదయా లతో అందరూ లేచి నిలుచున్నారు. అందరి కళ్లలో బాధ. కొందరైతే బాహాటంగానే కన్నీళ్లు కారుస్తు న్నారు. మరికొందరు మౌనంగా రోదిస్తున్నారు.

"ఇప్పుడు ఆమెను మీకు పరిచయం చేయ బోతున్నాను." అంటూ న్యాయమూర్తి సున్నితంగా తన ముఖానికి చుట్టుకున్న వస్త్రాన్ని తొలగించారు. ఆ ముసుగు వెనకాల దాచుకున్న వికృత రూపం బహిరంగమైంది. అందరూ అవాక్కయ్యారు. కొందరు దాన్ని చూడలేక కళ్లు మూసుకున్నారు. కొందరు జాలిగా నిట్టూర్చారు మరికొందరు సానుభూతి కురిపించారు. ఎవరి భావాలు ఎలా ఉన్నా ఆమె చలించని హృదయంతో విగ్రహంలా ఉండిపోయింది. తిరిగి తలకు వస్త్రం చుట్టుకుని,

"వ్యక్తిగా పోరాడలేని నేను, చట్టాన్ని అమలుపరిచే శక్తిగా మారాలనుకున్నాను. అందుకనే న్యాయశాస్త్రం చదువుకున్నాను. అంచెలంచెలుగా నా గమ్యాన్ని చేరుకుంటున్నాను. నాకో కల ఉంది. దాన్ని సాకారం చెయ్యాలి. యాసిడ్ దాడికి గురైన స్త్రీలకు ఆర్థిక స్వావలంబన కోసం పోరాటం జరపాలి. నా ఊపిరున్నంత వరకు ఆ పోరాటం ఆగకూడదు. నా స్వానుభవం నాకు శక్తినిచ్చింది.

ప్రస్తుత కేసులో కాలేజీ విద్యార్థి మానవ్ తన తోటి విద్యార్థినిపై అమానవీయంగా ప్రవర్తించాడు. ఆమె శీలాన్ని హరించడానికి ప్రయత్నించాడు. ఆమెపై యాసిడ్ పోసి ఆమె రూపాన్ని వికృతంగా చేసాడు. ఆమె జీవితాన్ని సంక్షోభంలో పడేసాడు. దీనికి కారణం అతని తండ్రి హోదా, ధనాహంకారం. వాటి అండతో ఒక యువతి పట్ల హీనంగా, హేయంగా ప్రవర్తించాడని సాక్ష్యాధారాలతో రుజువైంది. ప్రాసిక్యూషన్ వారు ఉటంకించిన IPC 326A, సెక్షన్‌ను పరిగణలోకి తీసుకుని నిందితుడు మానవ్‌కు పదేళ్ల కఠిన కారాగార శిక్ష, బాధితురాలికి సంపూర్ణ ఆరోగ్యం చేకూరేవరకు అయ్యే వైద్య ఖర్చులన్నీ భరించాలని తీర్పునిస్తున్నాను. ఇవి వెంటనే అమలులోకి వస్తాయి.

నేటి యువతరం అహంకారంతో, విచ్చలవిడి తనంతో పెడదారులు పడ్తోంది. వారిని సరైన మార్గంలో పెట్టవలసిన బృహత్తర బాధ్యత తల్లి దండ్రులపై ఉంది. వేగంగా ఉరికే వరదకు అడ్డుకట్ట వేయాలి లేకపోతే అది ఊళ్లను, వాడలను ముంచు తుంది. మానవ్ దుష్ప్రవర్తన అతని తండ్రి దృష్టిలోకి వచ్చినా, ఆయన నివారించలేదు. తన పాలకవర్గంలో నడుస్తున్న కాలేజీలో ఒక విద్యార్థినిపై జరుగుతున్న అకృత్యాన్ని అడ్డుకోకపోవడమనేది అతని బాధ్యతా రాహిత్యం. గౌరవ శాసనసభ్యుడై ఉండి కూడా ఆ దుశ్చర్యను పరోక్షంగా ప్రోత్సహించి, చట్టాన్ని, న్యాయాన్ని అగౌరవ పర్చినట్టుగా న్యాయస్థానం భావిస్తోంది.

ఇటువంటి దుష్ప్రవర్తన శిక్షించదగినదే. గౌరవ శాసనసభ్యుడి ప్రవర్తన సభ్య సమాజానికి అవమానకరం. చట్టసభలలో వారు చేసిన చట్టాలకు వాళ్లు అతీతులు కారు. ఇది చర్చనీయాంశం. దేశ ప్రజలు, న్యాయకోవిదులు, మేధావులు విస్తృతంగా చర్చించవలసిన అంశం. చట్టసభల్లో చర్చించి, సభ్యులు తగిన రీతిలో రాజ్యాంగ సవరణలు చేపట్టవలసిన అవసరముందని ఈ న్యాయస్థానం భావిస్తోంది."

స్త్రీల ఆత్మగౌరవాన్ని ఇనుమడింప చేసేలా ఇచ్చిన తీర్పు కాగితాలపై ఆత్మవిశ్వాసంతో సంతకం చేసారు న్యాయమూర్తి కుమారి బీబీ నాంచారి. ★

నేటి యువతరం అహంకారంతో, విచ్చలవిడి తనంతో పెడదారులు పడ్తోంది. వారిని సరైన మార్గంలో పెట్టవలసిన బృహత్తర బాధ్యత తల్లి దండ్రులపై ఉంది. వేగంగా ఉరికే వరదకు అడ్డుకట్ట వేయాలి లేకపోతే అది ఊళ్లను, వాడలను ముంచు తుంది. మానవ్ దుష్ప్రవర్తన అతని తండ్రి దృష్టిలోకి వచ్చినా, ఆయన నివారించలేదు. తన పాలకవర్గంలో నడుస్తున్న కాలేజీలో ఒక విద్యార్థిని పై జరుగుతున్న అకృత్యాన్ని అడ్డుకోకపోవడమనేది అతని బాధ్యతా రాహిత్యం.

క్రికెట్టే ఊపిరిగా భావించే కోట్లాదిమంది అభిమానులున్న భారత్ వేదికగా నాలుగో సారి ఐసీసీ వన్డే ప్రపంచకప్‌నకు రంగం సిద్ధమయ్యింది. తొమ్మిది దశాబ్దాల భారత క్రికెట్ చరిత్రలో ఇద్దరు కెప్టెన్లు మాత్రమే మూడుసార్లు విశ్వవిజేతగా నిలుపగలిగారు. అంతర్జాతీయ క్రికెట్ మండలి నిర్వహిస్తున్న మూడు రకాల ఫార్మాట్ల ప్రపంచకప్ టోర్నీలలో భారత్ మూడుసార్లు విజేతగా, రెండుసార్లు రన్నరప్ గా నిలిచింది.

ఇద్దరు కెప్టెన్లు.. మూడు ప్రపంచ కప్‌లు!

ఆంగ్లపాలకులు అంటించి వెళ్లిన క్రికెట్, క్రీడాభిమానుల జీవితాల్లో ఓ ప్రధాన అంశంగా పాతుకుపోయింది. తెలుగుతేజం కర్నల్ కఠారి కనకయ్య నాయుడు నాయకత్వంలో 1930 దశకంలో అరంగేట్రం చేసిన భారతజట్టు ఆ తర్వాత నుంచి ఆటుపోట్లు ఎదుర్కొంటూ ఇంతితై అన్నట్లుగా ఎదుగుతూ వచ్చింది. 1932 నుంచి 2023 టెస్టు లీగ్ ఫైనల్స్ వరకూ భారత కొన్ని వందల టెస్టులు, వన్డేలు, టీ-20 మ్యాచ్‌లూ ఆడుతూ వచ్చింది. టెస్టు హోదా పొందిన వివిధ దేశాలతో ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడుతూనే ఐసీసీ నిర్వహిస్తున్న వన్డే, టీ-20, టెస్టు లీగ్ ప్రపంచ టోర్నీలలో పాల్గొంటూ వస్తోంది.

మద్రాస్ చిదంబరం స్టేడియం వేదికగా ఇంగ్లండ్‌పై తన మొట్టమొదటి టెస్టు విజయాన్ని నమోదు చేయగలిగింది. అదే ఏడాది పాకిస్తాన్ ప్రత్యర్థిగా తన తొలిటెస్టు సిరీస్ విజయాన్ని చవిచూడ గలిగింది. మన జట్టు విజయ ప్రస్థానం వెస్టిండీస్, ఇంగ్లండ్ జట్లపై విజయాలతోనే మొదలయ్యింది. 1970 దశకంలో దిగ్గజ జట్లుగా పేరున్న వెస్టిండీస్, ఇంగ్లండ్‌పై భారత్ సాధించిన టెస్టు విజయాలు భారత క్రికెట్ చరిత్రలో అపురూపమైన జ్ఞాపకాలు. వెస్టిండీస్‌తో 5 మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో అజిత్ వాడేకర్ సారథ్యంలో 1-0తో గెలిచి సంచలనం సృష్టించింది. ఆ తర్వాత ఇంగ్లండ్‌పై మూడు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌ను 1-0తో సొంతం చేసుకుంది. ఓవల్ మైదానంలో జరిగిన మూడో టెస్టులో భారత లెగ్ స్పిన్నర్ చంద్రశేఖర్ ధాటికి ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌లో 101 పరుగులకే కుప్పకూలింది. ఆ తర్వాత భారత జట్టు 170 పరగులు లక్ష్యాన్ని అలవోకగా ఛేదించింది. దాంతో, ఇంగ్లండ్ గడ్డపై తొలి టెస్టు విజయాన్ని నమోదు చేసింది

క్రీడా కృష్ణ, 84668 64969
సీనియర్ జర్నలిస్ట్

ప్రస్తుత ప్రపంచ క్రికెట్ మూడు ఫార్మాట్లలోనూ అగ్రశ్రేణిజట్లలో ఒకటిగా కొనసాగుతున్న భారత్ 1975 నుంచి గత 48 సంవత్సరాల కాలంలో మూడంటే మూడు మాత్రమే ప్రపంచ కప్ ట్రోఫీలు అందుకొందంటే ఆశ్చర్యం కలుగుతుంది. చివరి సారిగా ప్రపంచకప్ నెగ్గి దశాబ్దకాలం దాటి పోయింది.

1983లో కపిల్, 2007, 2011లో ధోనీ...

ఇంగ్లండ్ వేదికగా జరిగిన 1983 వన్డే ప్రపంచకప్‌లో కపిల్‌దేవ్ నాయకత్వంలో బరిలో నిలిచిన భారత్.. ఫైనల్లో వెస్టిండీస్‌ను కంగు తినిపించి విశ్వవిజేతగా అవతరించింది.

అప్పటికే రెండు (1975, 1979) ప్రపంచ టోర్నీలు నెగ్గిన కరీబియన్ టీమ్‌ను, ప్రపంచకప్ హ్యాట్రిక్ కొట్టాలని భావించిన వెస్టిండీస్‌ను క్రికెట్ మక్కా లార్డ్స్ వేదికగా కపిల్‌సేన మట్టికరిపించిన తీరు ఓ విజయగాథగా నిలిచిపోతుంది.

ఆ తర్వాత మరో ప్రపంచకప్ అందుకోడానికి భారత్ 24 ఏళ్లపాటు వేచిచూడాల్సి వచ్చింది. ఐసీసీ 2007లో తొలిసారిగా నిర్వహించిన టీ-20 ప్రపంచకప్‌లో కూల్ కెప్టెన్ ధోనీ నాయకత్వంలో పోటీకి దిగి ఫైనల్లో చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్‌పై సంచలన విజయం సాధించడం ద్వారా రెండోసారి విశ్వవిజేతగా నిలిచింది.

2011 వన్డే ప్రపంచకప్‌ను సైతం అందుకోగలి గింది. సొంతగడ్డపై జరిగిన మ్యాచ్‌లో నాయ కత్వంలో శ్రీలంకను చిత్తు చేయడం ద్వారా భారత్ మూడోసారి ప్రపంచ ఛాంపియన్ కాగలిగింది. ఆస్ట్రేలియా వేదికగా జరిగిన బెన్సన్ అండ్ హెడ్జెస్ ఛాంపియన్స్ ట్రోఫీలో సైతం సునీల్ గవాస్కర్ నాయకత్వంలో భారత్ విజేతగా నిలిచింది. 2013 మినీ ప్రపంచకప్‌ను కూడా ధోనీ నేతృత్వంలోనే గెలుచుకోగలిగింది. భారత్ సాధించిన చివరి ఐసీసీ ట్రోఫీ ఇదే కావడం విశేషం.

టెస్టులీగ్ ల్లో రన్నరప్ ట్రోఫీలతో సరి....

సాంప్రదాయ టెస్టు క్రికెట్లో ఐసీసీ నిర్వహిస్తున్న ప్రపంచ టెస్టు లీగ్ టోర్నీలలో భారత్ రెండుసార్లు (2021,2023) ఫైనల్స్‌కు చేరినా రన్నరప్‌లతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. 2009 డిసెంబరు 6న భారత జట్టు తొలిసారిగా టెస్టుల్లో ప్రపంచ నంబర్ వన్ ర్యాంక్ కైవసం చేసుకొంది. 2011 వరకు టాప్ ర్యాంక్ జట్టుగా కొనసాగి, 2016లో రెండోసారి నంబర్ వన్ టెస్టు జట్టుగా నిలిచింది. విరాట్ కోహ్లీ కెప్టెన్‌గా 2021 టెస్టులీగ్ ఫైనల్లో న్యూజిలాండ్ చేతిలో కంగు తిన్న భారత్‌కు, 2023 ఫైనల్లో రోహిత్ శర్మ నాయకత్వంలోనూ ఓటమి తప్పలేదు.

2023 వన్డే ప్రపంచకప్ పైనే ఆశలు....

భారత్‌లోని 10 నగరాలు వేదికలుగా అక్టోబర్ 5 నుంచి నవంబర్ 19 వరకూ జరుగనున్న ఐసీసీ వన్డే ప్రపంచకప్ లో విజేతగా నిలవడం ద్వారా పదేళ్ల తర్వాత తొలి ప్రపంచకప్ అందుకోవాలని భారత్ ఉబలాటపడుతోంది.

సొంతగడ్డపై జరుగనున్న ఈ టోర్నీలో భారత్ స్థానబలంతో స్థాయికి తగ్గట్టుగా ఆడి మరోసారి విశ్వవిజేతగా నిలవాలని కోరుకొందాం.! ★

భారతీయ సమాజంలో కుల జాడ్యం అంతరించాలి

- గరికపాటి నరసింహారావు

వేదాల్లో, ఉపనిషత్తుల్లో లేని కులం పేరిట ఇప్పుడు మనుషులు విడిపోవడం, విభేదాలు చోటు చేసుకోవడం ధర్మ విరుద్ధమని అవధాన సరస్వతి పద్మశ్రీ గరికిపాటి నరసింహారావు పేర్కొన్నారు. కులం గడప లోపల ఉండాలని గడప దాటిన తర్వాత అందరం హిందువులమేనని ఆయన స్పష్టం చేశారు.

శ్రీకాకుళం ఆనందమయి కన్వెన్షన్ హాల్లో జూన్ 25న సామాజిక సమరసతా వేదిక నిర్వహించిన ఉత్తరాంధ్ర జిల్లాల సమతా సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మూడు జిల్లాలకు చెందిన వేయిమందికి పైగా ప్రతినిధులు హాజరయ్యారు. స్వాగత సమితి కార్యదర్శి బార్ల వేణుగోపాలరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో స్వాగత సమితి అధ్యక్షులు రిటైర్డ్ వైస్ ఛాన్సలర్ హనుమంతు లజపతిరాయ్, మాజీ మంత్రి గౌతు శ్యామసుందర శివాజీ, ఉత్తరాంధ్ర సాధు పరిషత్ అధ్యక్షులు స్వామి శ్రీనివాసానంద, వేదిక జాతీయ నాయకులు కె.శ్యాంప్రసాద్, ఆర్ఎస్ఎస్ సహ ప్రాంత ప్రచారక్ జనార్దన్ తదితరులు పాల్గొన్నారు. సంఘ సంస్కర్తగా గురజాడ అప్పారావు, వితంతు వివాహం ప్రోత్సహించిన బంకుమల్లి మల్లయ్య శాస్త్రి, తాగునీటి పై అందరికీ సమాన హక్కులు ఉన్నాయని సర్దార్ గౌతులచ్చన్న, కులవివక్ష లేని సమాజం కోసం చట్టం తేవాలని కోరిన తెన్నేటి విశ్వనాథం ఈ ప్రాంతం నుంచే ఉద్యమించారని గరికపాటి అన్నారు. వీరందరి ఆకాంక్షలకు తగ్గట్టుగానే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కులవివక్ష లేని రాజ్యాంగాన్ని మన ముందు ఉంచారని ఆయన ఆశయ సాధనకు అందరం కృషి చేయాలని గరికపాటి పిలుపునిచ్చారు ఇచ్చారు.

వసుదైక కుటుంబం భావనను ప్రపంచానికి అందించిన ఉత్తమ దేశం మనదని, కులాల పేరిట వివక్షకు ఇక్కడ తావు లేదని స్వామి శ్రీనివాసానంద పేర్కొన్నారు. మాజీమంత్రి గౌతు శ్యామసుందర శివాజీ మాట్లాడుతూ కుల వివక్షకు వ్యతిరేకంగా తన తండ్రి సర్దార్ గౌతు లచ్చన్న ప్రాణాలకు తెగించి పోరాటం చేశారని చెప్పారు.

గ్రామాల్లో అందరికీ దేవాలయ ప్రవేశం, స్మశానాల్లో వివక్ష లేకుండడం, నీటి దగ్గర సమానత్వం ఉన్నప్పుడే కుల వ్యవస్థ నుంచి దూరమైనట్టు అని ఆర్ఎస్ఎస్ సహ ప్రాంత ప్రచారక్ జనార్దన్ అన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ఆచార్య జి. నాగేశ్వరావు మాట్లాడుతూ చెట్టు పుట్ట రాయి రప్పని పూజించే హైందవ ధర్మం మనుషులను సమానంగానే చూస్తుందని స్పష్టం చేశారు. హిందూ అనేది మతం కాదని జీవన విధానం అని అది ప్రపంచ శాంతిని కోరుతుందని పేర్కొన్నారు. మాజీ ఉప కులపతి లజపతిరాయ్ మాట్లాడుతూ, సామాజిక సమరసత నేటి అవసరమని, అందుకోసం కృషి చేయాలని పిలుపు నిచ్చారు. మహిళలకు సమాన అవకాశాలు, కుల వివక్ష అంతమైతే మనుషుల మధ్య విభేదాలు ఉండమని ప్రిన్సిపాల్ పాకా సుందరరాణి అన్నారు. సమాజం నుంచి కులం అనే క్యాన్సర్ తీసేయాలని వేదిక రాష్ట్ర కన్వీనర్ దూలం బూసిరాజు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ హనుమంతు లజపతిరాయ్ రచించిన 'నన్ను చెక్కిన శిల్పాలు' పుస్తకాన్ని, తెలుగు అధ్యాపకుడు రచయిత భమిడిపాటి గౌరీశంకర్ కలం నుంచి జాలువారిన 'ఉత్తరాంధ్ర సమరసతా సారథులు' పుస్తకాన్ని ప్రముఖులు ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర జిల్లాల్లో అంటరానితనానికి, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన వారి కుటుంబాల వారసులకు సన్మానం జరిగింది. ★

పారిశుధ్య కార్మికులకు సన్మానం

చందానగర్: హైదరాబాద్‌లోని మదినాగుడాలో సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులను జూన్ 23, 2023 సన్మానించారు. ఈ కార్యక్రమానికి సామాజిక సమరసతా వేదిక – తెలంగాణ ప్రాంత కో కన్వీనర్ వేణుగోపాల్, కూకట్‌పల్లి భాగ్ అధ్యక్షులు బొజ్జే శివప్రసాద్, ప్రధాన కార్యదర్శి సుమన్‌కుమార్, జనప్రియనగర్ ప్రముఖ్ జగన్నాథ్ రెడ్డి, తదితర కార్యకర్తలు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

సికింద్రాబాద్‌లో సేవాభారతి 'నైపుణ్యాభివృద్ధి' కేంద్రం

విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, గృహిణులు నుండి పెద్దవారి దాకా అందరికీ మారుతున్న సాంకేతికతకు అనుసంధానమయ్యే విధంగా నైపుణ్యం మెరుగుపరుచుకోవలసిన అవసరం ఉంటుంది. నైపుణ్యం మెరుగుపరిచే క్రమంలో ప్రభుత్వానికి ఎంత బాధ్యత ఉందో ప్రభుత్వేతర సంస్థలకు అంతే బాధ్యత ఉంటుంది. ఈ క్రమంలోనే సేవాభారతి తెలంగాణ, యశోద హాస్పిటల్స్ సౌజన్యంతో అత్యాధునిక సదుపాయాలతో కూడిన నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని జూన్ 17, 2023న మల్కాజ్‌గిరి (సికింద్రాబాద్)లో ఉన్న వాత్సల్యసింధు ఆవాసంలో ప్రారంభించారు. ఆర్.ఎస్.ఎస్.అఖిల భారతీయ సేవాప్రముఖ్ పరాగ్ అభ్యంకర్, యశోద ఫౌండేషన్ అధ్యక్షులు దేవేందర్ రావు, ఆర్.ఎస్.ఎస్. అఖిల భారతీయ సహ సేవా ప్రముఖ్ రాజ్ కుమార్ మఠాలే, రాష్ట్రీయ సేవా భారతి ఉపాధ్యక్షులు శ్రవణ్‌కుమార్, దక్షిణమధ్య క్షేత్ర కార్యవాహ తిప్పయ్యస్వామి, సేవాభారతి తెలంగాణ అధ్యక్షులు దుర్గారెడ్డి, దక్షిణ మధ్య క్షేత్ర సేవాప్రముఖ్ ఎక్కా చంద్రశేఖర్, రాష్ట్రీయ సేవాభారతి ప్రధాన కార్యదర్శి విజయ్ పురానిక్,ECIL Dy GM

'నైపుణ్యాభివృద్ధి' కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పరాగ్ అభ్యంకర్

మునికృష్ణన్, తెలంగాణా BC Study Circle డైరెక్టర్ అలోక్‌కుమార్ ఇతర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

దేవేందర్‌రావు మాట్లాడుతూ యశోద ఫౌండేషన్ చేపట్టిన నైపుణ్యాభివృద్ధి సేవాకార్యక్రమాల గురించి వివరించారు.

ఈ భవంతి ప్రారంభోత్సవంలో తెలంగాణ ప్రాంతానికి అనేక సేవలు అందించిన నాగరాజన్ శ్రీనివాస్, డాక్టర్ సురేందర్ రెడ్డి, డాక్టర్ గౌడ జనార్ధన్ లను సన్మానించారు. ★

ఆంధ్రప్రదేశ్‌లో ఆరోగ్యభారతి ఆవిర్భావ దినోత్సవాలు

కర్నూలు: అంతర్జాతీయ యోగ దినోత్సవం, ఆరోగ్య భారతి ఆవిర్భావ దినోత్సవాన్ని కలిపి ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యభారతి శాఖ జూన్ 21 వ తేదీన 14 జిల్లాలలో నిర్వహించింది. ఈ కార్యక్రమం 75 స్థలాల్లోని 40 పాఠశాలల్లో జరిగింది. ఇందులో 3000 మంది స్త్రీపురుషులు, 10 వేలమంది బాలబాలికలు పాల్గొన్నారు.

నెల్లూరులో జరిగిన కార్యక్రమంలో ముఖ్యవక్త అఖిలభారతీయ ఆరోగ్య మిత్ర ప్రముఖులు, డా॥మురళీకృష్ణ ప్రసంగిస్తూ ఇల్‌నెస్ టూ వెల్‌నెస్ గా ఉండాలంటే మన లక్ష్యం ఉండాలంటే యోగ ప్రధాన పాత్ర పోషిస్తుందని అన్నారు. వసుధైక కుటుంబకం అనే ఆర్యోక్తి యోగా ద్వారా నిజమవుతుంది అని అన్నారు.

వివేకానంద యోగ విజ్ఞాన కేంద్రం, భక్తవత్సల నగర్ విశాఖపట్నంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యవక్తగా పాల్గొన్న సహప్రాంత ప్రచారక్ జనార్ధన్ మాట్లాడుతూ ప్రపంచానికి మన దేశం అందించిన అద్భుత వరం. పతంజలి యోగ శాస్త్రం ఎనిమిది అంగాలను తెలియజేసింది. అవి యమ నియమ ప్రాణాయామ, ప్రత్యాహార, ఆసన, ధ్యాన , ధారణ, సమాధి అని అన్నారు.

గుంటూరు రంగాచార్య పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో MLC ఏసురత్నం పాల్గొన్నారు.★

తెలుసుకుందాం

దీర్ఘేశ్వరి మందిర్

అస్సాంలోని గౌహతిలో బ్రహ్మపుత్ర నదికి ఉత్తర ఒడ్డున ఉన్న దేవాలయం. దీనిని అహోం రాజు స్వర్గదేవ్ శివ సింహ నిర్మించాడు. ఇది ప్రసిద్ధ శక్తి పీఠాల్లో ఒకటిగా పేర్గాంచింది. వార్షిక దుర్గా పూజ వేడుకలు ఈ దేవాలయంలో ప్రధాన ఆకర్షణ. మార్కండేయ మహర్షి ఈ ప్రదేశాన్ని సందర్శించి దుర్గాదేవి కోసం తపస్సు చేశాడని చెబుతారు. ఆ విధంగా దీర్ఘేశ్వరి దుర్గాదేవి ముఖ్యమైన ఆరాధన ప్రదేశంగా మారింది.

కథ

రామలింగడి సమయస్ఫూర్తి!



ఒకరోజు తెనాలి రామలింగడు రాజ మందిరానికి వెళుతున్నాడు.

మందిరంలోని ఒక వ్యక్తి పెద్ద పళ్లెంలో తియ్యటి వాసన వస్తున్న పెద్ద పెద్ద మామిడి పండ్లనూ, ఒక ఉత్తరాన్ని తీసుకొని రాజమందిరం వైపు వెళ్తున్నాడు.

ఆ మామిడిపండ్లు చూసేందుకు చాలా బాగుండటంతో రామలింగడికి వాటిని తినాలనిపించింది.

అయినా తమాయించుకొని రాజమందిరానికి చేరాడు.

అతని వెనకాలే మామిడి పండ్ల పళ్లెంతో ఆ వ్యక్తి లోపలికి వచ్చాడు.

'రాజా.. వీటిని పక్క రాజ్యపు రాజు పంపించారు.' అని చెప్పి, వాటిని అక్కడ పెట్టి వెళ్లిపోయాడు.

అందులో ఉన్న ఉత్తరాన్ని తీసి రాజుగారు చదివారు. 'ఈ పండ్లు తిన్న వాళ్లకి దీర్ఘాయుష్షు ప్రాప్తిస్తుంది' అని అందులో రాసి ఉంది. ఎదురగా ఉన్న మామిడిపండ్లను చూసి రామలింగడికి బాగా నోరూరింది.

వెంటనే అందులో నుంచి ఒక పండును తీసి ఠక్కున కొరికాడు.

రాజుగారికి చాలా కోపం వచ్చింది.

'ఏమిటీ.. మహారాజు కోసం పంపిన మామిడి పండును నువ్వు తింటావా? పైగా నా

పద్యము

ఉత్తమ గుణములు నీచున
కెత్తెఱగున గలుగనేర్చు నెయ్యడలం దా
నెత్తిచ్చి కఱిగిపోసిన
నిత్తడి బంగార మగునె యిలలో సుమతీ!

భావం : ఓ సుమతీ! బంగారమునకు సమానమైన ఇత్తడిని తీసుకొని ఎన్నిసార్లు కరిగించి పోసినను బంగారము ఎట్లు కాదో, అదేవిధంగా లోకములో నీచునకు ఎక్కడను ఏ విధముగానూ మంచి గుణములు కలుగనేరవని భావం.

సూక్తిరత్నం

స్వహితం తు ప్రజాహితం
ప్రజాకార్యం తు తత్కార్యం
ప్రజాసౌఖ్యం తు తత్సుఖం
ప్రజాప్రియః ప్రియస్తస్య
స్వహితం తు ప్రజాహితం

భావం : ప్రజల పనే పాలకుల పని, వారి సుఖమే పాలకుల సుఖం, వారి ప్రియమే పాలకులకు ప్రియం.ప్రజాహితమే పాలకులకు హితం. అంటే.. పాలితులకు, పాలకుల మధ్య అవినాభావ సంబంధం అవసరమని భారతీయ రాజనీతిజ్ఞ గ్రంథాలు పేర్కొంటున్నాయి.

జతపరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

తనయుడు	ఉత్తరం
లేఖ	జగత్తు
అనుమానం	చిహ్నం
ప్రపంచం	కుమారుడు
ముద్ర	సందేహం

ఎ)ప్రపంచం-జగత్తు
బి)లేఖ-ఉత్తరం
సి)అనుమానం-సందేహం
డి)ముద్ర-చిహ్నం
ఇ)తనయుడు-కుమారుడు

నిర్వహణ : నయనశ్రీ

భారత స్వాతంత్ర్య సమరయోధులు

బుధు భగత్

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు. ఫిబ్రవరి 17, 1792న జార్ఖండ్‌లోని రాంచీలో జన్మించారు. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా గెరిల్లా యుద్ధానికి నాయకత్వం వహించారు. 1832 నాటి లార్కా తిరుగుబాటుకు కూడా ఈయనే నాయకుడు. గెరిల్లా యుద్ధంలో బ్రిటిష్‌వారితో పోరాడుతూ ఫిబ్రవరి 13, 1832న మరణించారు. ఈ యుద్ధంలో తన ఇద్దరు కుమారులను కూడా పోగొట్టుకున్నారు.

జనరల్ నాలెడ్జ్

1. ప్రపంచ పంచధార గిన్నె అని దేశాన్ని పిలుస్తారు?
2. కేరళ రాష్ట్ర రాజధాని ఏది?
3. యూసీసీని విస్తరించండి?

(తిరువనంతపురం 3. యూనిఫాం సివిల్ కోడ్ 2. 1. క్యూబా; : జవాబులు)

మెదడుకు మేత

నల్లబండ కింద
నలుగురు దొంగలు..
ఏమిటది?

(చీకటి : జవాబు)



అనుమతి కూడా తీసుకోకుండానే తింటావా? ఎంత ధైర్యం! నీకు మరణశిక్ష తప్పదు.' అంటూ భటుల్ని పిలిపించాడు.

భటులు వచ్చి రామలింగన్ని బంధించగానే 'అమ్మో.. పక్కరాజ్యపు రాజు ఎంత దుర్మార్గుడు? మంచి పండ్లని చెప్పి, అస్సలు రుచిగా లేని మామిడిపండ్లని మనకు పంపాడు. ఈ పండును కొరికినప్పటి నుంచి నాకు ఏదోలా అనిపిస్తోంది. ఈ పండును తిన్న నేను ఏమైపోతానో..' అంటూ అరవడం మొదలుపెట్టాడు.

రామలింగడి సమయస్ఫూర్తి చూసి రాజుగారికి ముచ్చటేసింది. అతన్ని మనసులోనే మెచ్చుకున్నాడు.

భటులకు చెప్పి అతన్ని వదలమన్నాడు.

ఆ మామిడిపండ్లను రామలింగడికే ఇచ్చేశాడు. ★

మంచిమాట

నైతిక ప్రవర్తనతో తప్ప,
కేవలం ఆయుధాలతో
ఒక దేశం సురక్షితంగా
ఉండలేదు!

- వినోభాభావే

వారఫలాలు

10-16 జూలై 2023

సింహంభట్ల సుబ్బారావు
6300674054

మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం

కొత్త కార్యక్రమాలు చేపట్టి సమయానికి పూర్తి చేస్తారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు దక్కే ఛాన్స్. ప్రముఖుల నుంచి కీలక సమాచారం అందుతుంది. స్థిరాస్తి వివాదాలు పరిష్కారమవుతాయి. ఆలోచనలు కార్యరూపంలో పెడతారు. చిన్ననాటి స్నేహితులను కలుసుకుని ఉత్సాహంగా గడుపుతారు. 10,11తేదీల్లో ఆకస్మిక ప్రయాణాలు. ఆప్తులతో కలహాలు. ఆంజనేయ దండకం పఠించండి.

వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు

సన్నిహితులతో ఉత్సాహవంతంగా గడుపుతారు. సమాజంలో ప్రత్యేక గౌరవం పొందుతారు. మీ అభిప్రాయాలను కుటుంబసభ్యులు గౌరవిస్తారు. నూతన ఉద్యోగాలు దక్కుతాయి. అదనపు ఆదాయం సమకూరే సమయం. వ్యాపారస్తులకు ఈతిబాధలు తొలగుతాయి. రాజకీయవేత్తలు, కళాకారులు, పరిశోధకులకు అంచనాలు నిజమవుతాయి. 13, 14 తేదీల్లో ఆస్తి వివాదాలు. ఆకస్మిక ప్రయాణాలు. పంచాక్షరి పఠించండి.

మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు

ఖర్చులు పెరిగినా ఇబ్బంది లేకుండా గడిచిపోతుంది. చేపట్టిన కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేస్తారు. స్నేహితులతో వివాదాలు సర్దుకుంటాయి.వ్యాపారస్తులకు లాభాలు ఊరటనిస్తాయి. ఉద్యోగులకు ఉన్నత పోస్టులు లభించే అవకాశం. పారిశ్రామికవేత్తలు, కళాకారులు, రచయితలకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. 14,15తేదీల్లో దుబారా ఖర్చులు. మానసిక ఆందోళన. నృసింహ స్తోత్రాలు పఠించండి.

కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష

అన్ని విధాలుగా అనుకూలమైన సమయం. రావలసిన సొమ్ము అందుతుంది. రుణభారాల నుంచి బయటపడతారు. ఆత్మీయులు మీకు మరింత సహకరిస్తారు. ఒక సంఘటన ఆకట్టుకుంటుంది. వ్యాపారస్తులు లాభాల దిశగా సాగుతారు. ఉద్యోగులకు విధుల్లో ప్రతి బంధకాలు తొలగుతాయి. కళాకారులు, పరిశోధకులకు అనుకోని ఆహ్వానాలు అందుతాయి. 11,12 తేదీలలో అనుకోని ప్రయాణాలు. ఆరోగ్య సమస్యలు. దత్తాత్రేయ స్తోత్రాలు పఠించండి.

సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం

ఆశ్చర్యకరమైన రీతిలో కార్యక్రమాలు చక్కదిద్దుతారు. ఆప్తులు, శ్రేయోభిలాషులు మీరంటే మీపై మరింత ప్రేమ కనబరుస్తారు. కొత్త ఉద్యోగాన్వేషణలో విజయం సాధిస్తారు. వ్యాపారులు రెట్టించిన ఉత్సాహంతో సాగుతారు. రాజకీయవేత్తలు, కళాకారులు, రచయితలు అనుకున్నది సాధిస్తారు. 10,11తేదీల్లో వృథాఖర్చులు. అనారోగ్యం. ఈశ్వరారాధన మంచిది.

కన్య: ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు

పరిచయాలు పెరుగుతాయి. సంఘంలో గౌరవ మర్యాదలు మరింత పెరుగుతాయి. ఒక సమాచారం మీకు ఎంతగానో ఉపకరిస్తుంది. కొత్త కాంట్రాక్టులు దక్కుతాయి. విద్యార్థులు కోరుకున్న అవకాశాలు సాధిస్తారు. ఉద్యోగులకు ప్రమోషన్లు లభిస్తాయి రాజకీయవేత్తలు, కళాకారులు, పరిశోధకులకు తీపి కబురు అందుతుంది. 13,14తేదీల్లో వృథా ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. గణేశస్తోత్రాలు పఠించండి.

తుల : చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు

మొదట్లో కొద్దిపాటి ఆటుపోట్లు, ఇబ్బందులు ఎదురైనా అధిగమిస్తారు. శ్రమకు ఫలితం దక్కించుకుంటారు. సన్నిహితులు, స్నేహితులతో వివాదాలు పరిష్కరించుకుంటారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. పారిశ్రామిక, రాజకీయవేత్తలు, వైద్యులకు మరింత ఉత్సాహవంతంగా ఉంటుంది. 14,15 తేదీల్లో అనారోగ్యం. కుటుంబంలో ఒత్తిడులు. గణేశాష్టకం పఠించండి.

వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ

ఎంతో కాలంగా వేధిస్తున్న సమస్యలు, చికాకులు తొలగే సమయం. అనుకున్నంత రాబడి సమకూరి అవసరాలు తీరతాయి. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. వ్యాపారులు మరింత లాభాలు అందుకుంటారు. రాజకీయవేత్తలు, పరిశోధకులు, క్రీడాకారులు సత్తా చాటుకుంటారు. 11,12తేదీల్లో వ్యయప్రయాసలు. ఆకస్మిక ప్రయాణాలు. సుబ్రహ్మణ్యాష్టకం పఠించండి.

ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం

ప్రారంభంలో కొన్ని సమస్యలు సవాలుగా మారవచ్చు. అయినా పట్టుదలతో అధిగమిస్తారు. రాబడి గతం కంటే మెరుగుపడుతుంది. వాహన సౌఖ్యం. ఉద్యోగులకు వ్యిధి నిర్వహణ ప్రశాంతంగా సాగిపోతుంది. రాజకీయ, పారిశ్రామికవేత్తలు, కళాకారులకు నత్కారాలు జరిగే వీలుంది. 13,14తేదీల్లో బంధువిరోధాలు. ధనవ్యయం. లక్ష్మీస్తోత్రాలు పఠించండి.

మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు

ఏ కార్యక్రమం చేపట్టినా విజయవంతంగా పూర్తి చేస్తారు. ఆత్మీయులతో వివాదాలు సర్దుబాటు చేసుకుంటారు. ఆదాయానికి ఇబ్బందులు లేకుండా గడిచిపోతుంది. వాహనాలు,భూములు కొనుగోలు చేస్తారు. ఉద్యోగస్తులకు సంతోషకరమైన సమాచారం అందుతుంది. రచయితలకు విశేష ఆదరణ లభిస్తుంది. 10,11 తేదీల్లో దూరప్రయాణాలు. ఖర్చులు పెరుగుతాయి. ఆదిత్య హృదయం పఠించండి.

కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు

ఆదాయానికి మించిన ఖర్చులు మీదపడతాయి. ఎంతగా కృషి చేసినా కార్యక్రమాలు ముందుకు సాగవు. కాంట్రాక్టులు చేజారవచ్చు. ఆ తీర్థయాత్రలు చేస్తారు. ఉద్యోగప్రయత్నాలు నిదానంగా సాగుతాయి. వ్యాపారస్తులకు లాభాలు అందుతాయి. పారిశ్రామిక వేత్తలు, కళాకారులు, రచయితలకు విదేశీపర్యటనలు వాయిదా పడతాయి. 12,13 తేదీల్లో శుభవార్తలు. వాహనయోగం. లక్ష్మీస్తుతి మంచిది.



మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి

కొత్త కార్యక్రమాలు చేపట్టి సమయానికి పూర్తి చేస్తారు. సన్నిహితులు, స్నేహితులతో ఉల్లాసంగా గడుపుతారు. ఒక ఆసక్తికర సమాచారం అందుతుంది. ఆస్తుల వ్యవహారాలు కొలిక్కి వచ్చి లబ్ధి చేకూరుతుంది. వాహనాలు, భూములు కొనుగోలు యత్నాలు సానుకూలమవుతాయి. ఉద్యోగులకు అనుకూల మార్పులు ఉండవచ్చు. 15,16తేదీల్లో దూరప్రయాణాలు. ఖర్చులు పెరుగుతాయి. శ్రీరామరక్షాస్తోత్రం పఠించండి.

పదరసం-423

ఆధారాలు

అడ్డం

1. రసరాజం (3)
3. ప్రభువు, రాజు (3)
5. పాలు, నీరు వేరు చేసే పక్షి (2)
4. కక్ష, ద్వేషం (2)
8. ఆయన/ఆమె చిరాయువట (2)
9. గురి తప్పింది (2)
11 కవిత్రయంలో రెండవ వారు (3)
14. నాలుక చెప్పేది (2)
15. ఇవి కావు...(2)
16. గణనాథుడి వాహనం (16)
17. నాలుగో వంతు (2)
19. అక్క భర్త (2)
20. పనిముట్టు, బీజాక్షర చక్రం (2)
21. మూడవ వేదం (2)
23. పిడుగుపాటే (5)
26. చివరి....(2)
27. పండితుడు (2)
28. పుష్పం (2)
29. ఈ రాతకు తిరుగేలేదట (2)
30. బేసి కాదు (2)
31. స్నేహం, సంబంధం (2)
32.పరుపు, పడక (2)

నిలువు

1.శారదాంబ కొలువైన అద్వైత పీఠాలలో ఒకటి (3)
2. అల్లూరి తిరుగుబాటు చేసిన మన్య ప్రాంతం (2)
4. రాయల వారి ఆస్థానం (6)
5. తుంగభద్ర తీరంలో చారిత్రక నగరం (2)
7. దారి, మార్గం(2)
8. మహబూబ్‌నగర్‌కు మరో పేరు (4)
10. ఆచార్యుడు (3)
12.అడ్డం పందొమ్మిది సతి తిరగబడింది (2)
13. కొంగ....(2)
18. పావని శీర్షాశనం వేశాడు (3)
19. అస్వతంత్రుడు, దాసి (3)
22. ఈ సంచికలో ధారావాహిక నవల (5)
23. త్రిమూర్తులను చిన్నారులను చేసిన పతివ్రత (4)
24. వీణ తీగ (3)
25. సముద్రం (3)
28. జగన్నాథ క్షేత్రం (2)
29. బీజం, వంగడం (2)



పదరసం - 423

పేరు : .....

చిరునామా:.....

.....

పిన్‌కోడ్ : ..... మొబైల్ : .....

మా చిరునామా : పదరసం, జాగృతి వారపత్రిక, 3-4-228/4/1, కాచిగూడ, హైదరాబాద్-27

సమాధానాలను పైగడులలో పూరించి, కత్తిరించి కవర్‌పై పదరసం నెం. వేసి 2023 జూలై 24 లోగా జాగృతికి పంపండి. సరైన సమాధానాలు రాసిన వారిని విజేతలుగా ప్రకటిస్తాం. ఒకరిని లాటరీ ద్వారా ఎంపికచేసి నగదు బహుమతి అందచేస్తాం. తుది నిర్ణయం జాగృతి యాజమాన్యందే.

పదరసం - 419 సమాధానాలు



విజేతలు: వై.హనుమంతరావు, మేడవరపు మహాలక్ష్మి, ఎ.శ్రీనివాస్‌రెడ్డి, పావనీప్రసాద్, ఎడ్ల సురేందర్‌రెడ్డి, రాయవరపు శేషు, బాచరాజు విజయలక్ష్మి, తమ్మవరపు వెంకట సాయి సుచిత్ర, కాశీభట్ల సూర్యప్రభ, వి.శివలాస్య, విష్ణుచేతన, ఎ.ప్రదీప్‌కుమార్, ఎ.వి.మురళీమోహన్, అక్షింతల శారద, టి.వెంకాయమ్మ, టి.రామలింగయ్య, తత్వాది రాజేంద్రప్రసాద్, వనమాలా రామలింగాచారి, డా.జి.వి.చలాపతి, కె.సత్యనారాయణ, కె.వి.ఎన్.ఎన్.గణేష్‌కుమార్, రుద్రభట్ల సుగుణరాజారాం, చింతపల్లి పార్వతి, ఆర్.అంజనీదేవి, పరిమి నటరాజ కుమార్,

ఈ వారం విజేత : డా.బి.ధన్వంతరి, మచిలీపట్నం

అరుణ

అంచనాలు అందుకోలేకపోయిన స్పై

యువ కథానాయకుడు నిఖిల్‌కు 'కార్తికేయ-2' చిత్రంతో జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. భిన్నమైన కథాంశాలను ఎంచుకోవడం దానికో కారణం. అయితే ఒక్కోసారి సినిమా విడుదలకు ముందు చిత్రబృందం చేసే భారీ ప్రచారం సినిమా ప్రతికూల ఫలితం పొందడానికి కారణం అవుతుంది. నిఖిల్ తాజా చిత్రం 'స్పై' విషయంలోనూ అదే జరిగింది.

'కార్తికేయ-2' చిత్ర కథాంశం శ్రీకృష్ణ భగవానుడి ద్వారక చుట్టూ తిరుగుతుంది. కథ మొదలయ్యేది ఇక్కడే అయినా... ఉత్తరాదిలోని పుణ్యక్షేత్రాలలో షూటింగ్ జరిపారు. అంతేకాదు... అనుపమ్ ఖేర్‌తో ప్రొఫెసర్ పాత్ర చేయించి, కృష్ణతత్త్వాన్ని చెప్పించారు. దాంతో సహజంగానే ఉత్తరాదివారు ఆ సినిమాతో కనెక్ట్ అయ్యారు. చక్కని విజయాన్ని అందించారు. ఆ స్థాయి విజయాన్ని తిరిగి జాతీయ స్థాయిలో పొందాలని భావించిన నిఖిల్ ఈసారి 'స్పై' చిత్రంలో సుభాష్ చంద్రబోస్ డెత్ మిస్టరీని కథాంశంగా తీసుకున్నారు. ఇది జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సినీ ప్రేక్షకులలో ఉత్సుకత కలిగిస్తుందని దర్శక నిర్మాతలు భావించారు. అంతవరకూ బాగానే ఉంది. అయితే... సినిమా రిలీజ్‌కు ముందు చేసిన ప్రచారానికి తగ్గట్టుగా సినిమా లేకపోవడంతో ప్రేక్షకులు పెదవి విరిచారు. కానీ విశేషం ఏమంటే... 'కార్తికేయ-2'తో వచ్చిన క్రేజ్ కారణంగా ఈ సినిమా మొదటి రెండు రోజులు చక్కని వసూళ్లనే అందుకుంది.

భారత వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న ఉగ్రవాది ఖాదిర్ ఖాన్ (నితిన్ మెహతా)ను విదేశాలలో అంతమొందించి, అదే ఆపరేషన్‌లో 'రా' ఏజెంట్ సుభాష్ వర్ధన్ (ఆర్యన్ రాజేష్) వీరమరణం పొందుతాడు. అయితే ఖాదర్ ఖాన్ బతికే ఉన్నాడనే విషయం కొన్నేళ్ల తర్వాత 'రా' చీఫ్‌కి తెలుస్తుంది. మరి సుభాష్ ఆ రోజున చంపింది ఎవరిని? అనేది మిస్టరీగా మారుతుంది. దీనిని ఛేదించే పని సుభాష్ తమ్ముడు, 'రా' ఏజెంట్ విజయ్ (నిఖిల్)కు అప్పగిస్తారు. ఇదే సమయంలో సుభాష్ చంద్రబోస్‌కు సంబంధించిన కొన్ని సీక్రెట్ ఫైల్స్ మిస్ అయ్యాయని, వాటిని పాకిస్తాన్ సైంటిస్ట్ అబ్దుల్ రహమాన్ (జిషు సేన్ గుప్తా) పొందాడనే సమాచారం వస్తుంది. రెహమాన్‌కు బోస్ ఫైల్స్‌తో అవసరం ఏమిటి? ఉగ్రవాది ఖాదిర్ ఖాన్‌కు, రెహమాన్‌కు ఉన్న అనుబంధం ఏమిటి? బోస్ ఫైల్స్‌ను తిరిగి సంపాదించడంతో పాటు తన అన్న డెత్ మిస్టరీని విజయ్ ఎలా పరిష్కరించాడనేది మిగతా కథ.

ఈ సినిమా రిలీజ్‌కు ముందు జరిగిన ప్రెస్ మీట్స్‌లో దర్శక నిర్మాతలు ఇది సుభాష్ చంద్రబోస్‌కు సంబంధించిన చిత్రమని చెప్పారు. దాంతో అందరూ బోస్ అంతర్ధానమైన తర్వాత ఏం జరిగిందనేది ఈ సినిమాలో చూపబోతున్నారని అనుకున్నారు. అలానే సుభాష్ చంద్రబోస్‌కు సంబంధించి తమకు తెలియని కొన్ని కీలక అంశాలనూ ఇందులో ప్రస్తావిస్తారని ఆశపడ్డారు. అయితే అలాంటిదేమీ జరగలేదు. ఇది బోస్ చంద్రబోస్ సీక్రెట్ ఫైల్స్‌ను వెదికే కథ. అంతే! దాంతో భారీ అంచనాలతో థియేటర్‌కు వెళ్లిన వారంతా నీరు కారిపోయారు. బోస్ ప్రస్థావన కంటే... పాకిస్తాన్‌లోని న్యూక్లియర్ సైంటిస్ట్ తనకు జరిగిన అవమానానికి భారత్ మీద ఎలా ప్రతీకారం తీర్చుకున్నాడనేదే ప్రధానాంశం అయిపోయింది. బహుశా కథను ఇలా ముగిస్తే బాగోదని అనుకున్నారేమో... క్లయిమాక్స్‌కు ముందు రానా పాత్రను తీసుకొచ్చి హీరోకు, అతని బృందానికి సుభాష్ చంద్రబోస్ గొప్పతనం గురించి, ఆజాద్ హింద్ ఫౌజ్ కార్యకలాపాల గురించి ఓ ఐదు నిమిషాలు చెప్పించారు. ఈ సీన్ చూస్తే... 'కార్తికేయ-2'లో అనుపమ్ ఖేర్ పోషించిన కళ్లు లేని ప్రొఫెసర్ పాత్ర గుర్తుకు రాకమానదు. చివరకు 'రా' ఏజెంట్ విజయ్... పాకిస్తాన్ సైంటిస్ట్‌ను అంతమొందించి, అతని నుండి బోస్‌కు సంబంధించిన ఫైల్స్‌ను తిరిగి పొందడంతో సినిమా ముగిసింది. కానీ... ఆ ఫైల్ ఆధారంగా హీరో ఏం చేయబోతున్నాడనేది సీక్వెల్‌లో చూపిస్తామనడం కొసమెరుపు.

నటీనటుల విషయానికి వస్తే... నిఖిల్ 'రా' ఏజెంట్‌గా బాగానే చేశాడు. యాక్షన్ సీన్స్‌లో కాస్తంత కష్టపడ్డాడు. ఇక ఈ సినిమాతో తెలుగు చిత్రసీమలోకి అడుగుపెట్టిన ఐశ్వర్య మీనన్‌కు తగిన ప్రాధాన్యం లేకపోయింది. హీరోకు, హీరోయిన్‌కు మధ్య ఆసక్తికరమైన సన్నివేశాలే లేవు. ఆమె కంటే మరో కీలకపాత్ర పోషించిన సాన్య ఠాకూర్ బెటర్. ఆమెకు యాక్షన్ స్టార్‌గా కాస్తంత పేరు వచ్చే ఆస్కారం ఉంది. హీరో తల్లిదండ్రులుగా నటించిన భరణి, మధుమణిని సరిగా ఉపయోగించుకోలేదు. వారి మధ్య సెంటిమెంట్ సీన్స్‌ను పండించడంలో దర్శకుడు గ్యారీ బి.హెచ్. విఫలమయ్యాడు.

ఆ సన్నివేశం అనే కాదు... సినిమా ప్రారంభం నుండి ముగింపు వరకూ ఏ ఒక్క సీన్ కొత్తగా అనిపించదు. ఆర్యన్ రాజేశ్ పాత్రకూ ఇందులో ఎలాంటి ప్రాధాన్యం లేదు. సీనియర్ నటుడు సురేశ్ ది అదే పరిస్థితి. కాస్తంత బెటర్ స్క్రీన్ ప్రెజెన్స్ అంటే మకరంద్ దేశ్‌పాండే, జిషుసేన్ గుప్తా, అభినవ్ గోమఠం, కృష్ణ తేజలదే! పోసాని, సచిన్ ఖేడేకర్, రవివర్మ తదితరులను సరిగా ఉపయోగించుకోలేదు. సాంకేతిక నిపుణుల పని తనం కూడా అంతంత మాత్రమే. మొత్తం మీద 'కార్తికేయ-2'తో జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న నిఖిల్... దానిని 'స్పై'తో నిలుపుకోలేక పోయాడు. మరి అతను చేయబోతున్న 'ది ఇండియా హౌస్', 'స్వయంభూ'తో తిరిగి విజయవథంలోకి అడుగుపెడతాడేమో చూడాలి.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్

సర్వ సమానత్వం 'ఉమ్మడి పౌరస్మృతి' లక్ష్యం

హైదరాబాద్: ఉమ్మడి పౌరస్మృతి (యూనిఫాం సివిల్ కోడ్-యూసీసీ) తీసుకురావాలనే విశేష ప్రయత్నం వెనుక అందరికీ సమన్యాయం అందాలనే ఉద్దేశమే తప్ప ఎలాంటి రాజకీయ అంశం లేదని వక్తలు స్పష్టం చేశారు. 'ఉమ్మడి పౌరస్మృతి'పై 'జాగృతి' వార పత్రిక వెలువరించిన ప్రత్యేక సంచికను జూన్ 30వ తేదీన హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయవాది, మాజీ ఎమ్మెల్సీ ఎన్. రామచంద్రరావు ఆవిష్కరించారు. హైకోర్టు సీనియర్ న్యాయవాది, అధివక్త పరిషత్ అఖిల భారతీయ అధ్యక్షులు కె.శ్రీనివాసమూర్తి, హైకోర్టు న్యాయవాది నీహారికా రెడ్డి... యూసీసీ ఆవశ్యకతను స్పష్టం చేశారు. యూసీసీ గురించి ఏడెనిమిది సంవత్సరాల క్రితం జరిగిన చర్చకు మించి తాజాగా మరింత చర్చకు వచ్చిన ఈ అంశంపై ప్రజలకు మరింత అవగాహన కలిగించేందుకు న్యాయనిపుణులు, ప్రముఖుల రచనలతో 'జాగృతి' ప్రత్యేక సంచిక వెలువడడం అభినందనీయమని అన్నారు.

'జాగృతి' వారపత్రిక సంపాదకుడు డాక్టర్ గోపరాజు నారాయణరావు సమావేశానికి స్వాగతం పలుకుతూ, ఉమ్మడి పౌరస్మృతి అంశం ఈనాటిది కాదని, ఈస్టిండియా కంపెనీ పాలనలోనే దీని ఆవశ్యకతను గుర్తించారని తెలిపారు. లెక్స్ లూస్ అనే అనే ఈస్టిండియా కంపెనీ ప్రతినిధి 1835 లోనే ఈ చట్టం అవసరంపై ప్రతిపాదన పంపారని చెప్పారు. భారత్‌లో ఐక్యతకు, ముఖ్యంగా మహిళల హక్కుల పరిరక్షణకు, మానవ మనుగడలో ప్రధానమైన వివాహ వ్యవస్థ పవిత్రతను కాపాడడంతో పాటు సమన్యాయానికి ఇది ఎంతో అవసర మన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఈ అంశంపై ప్రధానంగా దృష్టి సారించిందని చెప్పారు.

న్యాయవాది రామచంద్రరావు ప్రారంభోన్యాసం చేస్తు, అందరికి అన్ని రంగాలలో సమానత్వం కలిగేందుకు ఉమ్మడి పౌరస్మృతి అవసరం ఎంతో ఉందన్నారు. ఒకే విధమైన 'నేరశిక్షా స్మృతి'తో పాటు అదే తరహా ఉమ్మడి పౌరస్మృతి ఉండాలి అన్నారు. ఈ విషయంలో రాజకీయాలకు అతీతంగా మద్దతు ఇవ్వాలని సూచించారు. ఈ దీర్ఘకాల సమస్య పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని సూచించారు. విదేశాలలో ఎన్ని మతాలు, సంప్రదాయాలు ఉన్నప్పటికీ చట్టం మాత్రం ఒకటేనని, అదే విధానం మన దేశంలోనూ ఉండాలని అన్నారు. 'త్రిపుల్ తలాక్' విధానం రద్దయినప్పుడే యూసీసీ సాధనకు మార్గం సుగమమైనట్లు భావించాలన్నారు.

ఉమ్మడి పౌరస్మృతి సాధన అనేది మహిళల ఆత్మగౌరవానికి సంబంధించిన జీవన్మరణ సమస్య అని, దీనిపై విస్తృత స్థాయిలో చర్చ జరగాలని శ్రీనివాసమూర్తి అన్నారు. ప్రజాస్వామ్యబద్ధ సమాజంలో 'వీటో'కు అవకాశం ఉన్నందున దేనిని వ్యతిరేకించినా చెల్లిపోతుందని, దానిని నిలువరించాలంటే పటిష్ఠమైన చట్టం తేవలసిన అవసరం ఉందని అన్నారు. అందులోనూ ఆయా మతాచారాలు, సంప్రదాయాలకు అనుగుణంగా కొన్ని వెసులుబాట్లు కల్పించవచ్చని సూచించారు. పోర్చుగీసు ఏలుబడి నుంచి బయటపడిన గోవాలో ఇప్పటికే యూసీసీ ఉండగా, తాజాగా ఉత్తరాఖండ్ ప్రభుత్వం ముసాయిదా విడుదల చేసిందని చెప్పారు. విడిపోవాలనుకునే కేథలిక్ లకు (గోవా) విడాకులతో నిమిత్తం లేదని, అయినా గోవాలోని వారు ఉమ్మడి పౌరస్మృతిని పాటిస్తున్నారని తెలిపారు. సమాజంలో వ్యక్తిగత స్వార్థంకోసమే కొన్ని ఆచార సంప్రదాయాలు ప్రచారంలోకి తెచ్చారని, 'సతి', బాల్యవివాహాలు వంటివి అలాంటివేనని శ్రీనివాసమూర్తి అన్నారు.

చట్టంలోని వెసులుబాటును ఆసరాగా చేసుకుని కొందరు ప్రయోజనం పొందుతున్నారని, అందుకు బహుభార్యాత్వం ఒక ఉదాహరణ అని నీహారికా రెడ్డి అన్నారు. ఒకటికి మించి పెళ్లిళ్లు చేసుకోవాలనుకునేవారు మతం మారుతున్నారని చెప్పారు. ఉమ్మడి పౌరస్మృతిని వ్యతిరేకించే వారు స్వార్థ ప్రయోజనాలు చూసుకుంటున్నారు తప్ప మహిళ భద్రత గురించి ఆలోచించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. అలాంటి బాధిత పిల్లలు, మహిళలకు న్యాయం జరగాలంటే ఉమ్మడి పౌరస్మృతి అవసరమని అన్నారు. తలాక్‌తో విడాకులు తీసుకున్న మహిళలకు ఆర్థిక భద్రత ఉండదని, షాబానో ఉదంతమే అందుకు ఉదాహరణ అని అన్నారు. హిందూమతంలో కారణాంతరాల వల్ల విడాకులు అనివార్యమైనా ఆ మహిళలకు ఆర్థిక భరోసా ఉంటుందని, అదే భద్రత ముస్లిం మహిళలకు కల్పించాలని అందరి అభిప్రాయమని, అందుకు యూసీసీ అనివార్యమని అభిప్రాయపడ్డారు. అది రావడంలో ఆలస్యమైనా ప్రజా చైతన్యంతో సాధ్యమేనని అన్నారు. రాష్ట్రాలు ఆ దిశగా స్పందించాలని అంటూ ఇప్పటికే గోవాలో సివిల్ కోడ్ అమలులో ఉందని గుర్తు చేశారు.

– జాగృతి డెస్క్

From: JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2021-2023; RNI Regd. No. 3270/57.
Volume : 75 Issue : 38

జాతీయ భావాలను మేల్కొల్పే ఉత్తమ సాహిత్యం
మీరు తప్పక చదివి, పదిమందిచే చదివించదగిన పుస్తకాలు



వెల : ₹.220/-



వెల : ₹.200/-



వెల : ₹.390/-



వెల : ₹.250/-



వెల : ₹.250/-



వెల : ₹.100/-



వెల : ₹.100/-



వెల : ₹.200/-



వెల : ₹.100/-

వెల : ₹.150/-



వెల : ₹.799/-



వెల : ₹.499/-



వెల :₹.495/-



వెల : ₹.799/-



వెల : ₹.549/-

పై పుస్తకములకు మరియు క్రొత్త, పాత నవయుగ భారతి ప్రచురణలకై సంప్రదించండి

ఫోన్ ద్వారా మీకు కావలసిన పుస్తకాలు తెలియజేయండి! రిజిష్టరు పోస్టులో అందుకోండి!!

సాహిత్య నికేతన్ : 3-4-852, కేశవనిలయం, బర్కత్‌పురా, హైదరాబాద్ -27.
040-27563236, 9290127329

సాహిత్య నికేతన్ : ఏలూరు రోడ్, గవర్నరు పేట, విజయవాడ - 2, దూరవాణి : 8333812687